
27-06Pg1exHMNWJQEBPR:Layout 1 6/27/23 11:56 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
27-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 147, పేజీలు : 8+4 వెల : 6.50

హిమాచల్‌లో చిక్కుకు పోయిన పర్యాటకులు 9లో
ఆలయాలలో భక్తులకు డ్రెస్ కోడ్

# న్యాయవాదుల కోసం 'లా నేస్తం'



సోమవారం తాడేపల్లిలో లానేస్తం నిధుల మొత్తానికి సంబంధించిన భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## రాష్ట్ర వ్యాప్తంగా 2,677 మంది జూ..లాయర్లకు రూ.6.12కోట్లు విడుదల

## న్యాయవాదుల సంక్షేమానికి రూ.100కోట్ల ట్రస్టు: సిఎం జగన్

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలను సామాజికంగా, ఆర్థికంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్న పెత్తందారుల దుశ్చర్యలకు చట్టపరంగా, రాజ్యాంగపరంగా రక్షణ కల్పించేందుకు న్యాయవాదులు అండగా నిలవాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కోరారు. "లా నేస్తం" కార్యక్రమం కింద ఏపీ ప్రభుత్వం న్యాయవాదులకు అండగా నిలబడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2,677 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు లబ్ధిని కలిగించారు. వారి తన పాదయాత్ర సమయంలో వాగ్దానం చేసిన మేరకు జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5000 చొప్పున ఉపకారవేతనంగా ఇస్తున్నారు. ఫిబ్రవరి 2023 నుంచి జూన్ వరకు వారికి ఐదు నెలలకుగాను రూ.25వేలు చొప్పున ఆర్థిక సహాయం సోమవారం సీఎం జగన్ విడుదల చేసారు. తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఇందుకు సంబంధించిన మొత్తాలను జూనియర్ న్యాయవాదుల ఖాతాలకు జమచేసారు. మొత్తం రూ.6,12,65,000ల మొత్తాన్ని వర్చువల్‌గా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసారు. ఇందుకు సంబంధించిన నగదు మొత్తానికిగాను భారీ నకలు చెక్కును సీఎం జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ "లానేస్తం"అమలు చేస్తున్నా ≫2



సోమవారం వ్యవసాయ సలహామండళ్ల రాష్ట్రస్థాయి సమావేశంలో మంత్రులు కాకాణి,కారుమూరు,అంబటి

## రైతులకు మెరుగైన సేవలందిస్తున్న వ్యవసాయ మండళ్లు

### మంత్రులు కాకాణి, కారుమూరు, అంబటి

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు మెరుగైన సేవలు అందిజేయడంలో వ్యవసాయ సలహా మండళ్ళు కీలకపాత్రను పోషిస్తున్నాయని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేసారు. ముందుగా సాగునీరు విడుదల చేయడంవల్ల వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయని రాష్ట్ర జలవనరులశాఖమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. గత ప్రభుత్వంతో పోల్చితే తమ ప్రభుత్వం భారీస్థాయిలో రైతులనుండి ధాన్యం కొనుగోళ్ళు చేసిందని రా ష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి కారుమూరు నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర స్థాయి వ్యవసాయ సలహా మండలి మొదటిసమావేశంలో వారు ప్రసంగించారు. కాకాణి తన అధ్యక్షోపన్యాసంలో వ్యవసాయరంగా ≫2

## రియల్టర్ హత్య కేసులో ఆరుగురి అరెస్ట్

### హత్యకు ఉపయోగించిన ఆయుధాలు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఎస్పీ అన్బురాజన్

**కడప క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:** కడప నగరం వన్‌టౌన్ పరిధిలోని సంధ్యా సర్కిల్ వద్ద ఈనెల 23వ తేదీన జరిగిన చిన్ననాగిరెడ్డి శ్రీనివాసులరెడ్డి హత్య కేసులో ఆరు మంది నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన మారణాయుధాలు, 5 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ≫2

## వైద్య విద్యార్థి బలవన్మరణం?

### అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

### హాస్టల్ గదిలో ఉరి వేసుకున్నాడంటున్న కళాశాల యాజమాన్యం

**కర్నూలు, జూన్ 26, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో ఒక వైద్య విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తన గదిలో ఉరివేసుకున్నాడని కళాశాల యాజ ≫2

## అభివృద్ధి జరగాలంటే జనసేన రావాలి

### నరసాపురం సభలో పవన్ కల్యాణ్

**నరసాపురం - ప్రభాతవార్త :** రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే జనసేన రావాలని జగన్ పోవాలని ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా, నరసాపురంలో సోమ వారంరాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పలు విధాలుగా యోచిస్తున్నామని బటన్ నొక్కినంత మాత్రాన రాష్ట్రం అభివృద్ధి జరగదని మిగతా 60,70శాతం మంది ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ రోజులు మారాయని గుర్తించాలని ఇది తిరగబడే కాలమన్నారు. రాజకీయ అవినీతి పెచ్చుపెరుగుతోందని అధికారుల లంచగొండి తనాన్ని వెంటాడే ప్రభుత్వం పాలకుల అవినీతిని ఏమి పట్టించుకుంటుందని ప్రశ్నించారు. ఓటుకు రెండువేలు పడేసామని ఏదైనా చేస్తామనుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచిదికాదన్నారు. ముఖ్యమంత్రి ఆయన మంత్రులు రాష్ట్రాన్ని లూటి చేస్తున్నారన్నారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందంటే పొట్టి శ్రీరాములు త్యాగ ఫలమని జగన్ ఏత్యాగాలు చేయలేదని రాష్ట్రాన్ని మాత్రం దివాళా తీయిస్తున్నారన్నారు. ఎవరో ఒకరు మొదలుపెట్టాలి కాబట్టి ప్రశ్నించడం జన



సేన ద్వారా ప్రారంభించామన్నారు. వై.వి.సుబ్బారెడ్డి కూడా తెల్లగెడ్డంతోనే పుట్టరుకదాని వ్యగ్యబాణం విసిరారు. ఉభయ గోదావరి జిల్లాలను అభివృద్ధి చేసేందుకు ఓ మాస్ట ≫2



27-06Pg2exHMNWJQE:Layout 1 6/27/23 11:46 PM Page 1





గువాహతిలో సోమవారం తెరచిన కామాఖ్య ఆలయానికి అధికసంఖ్యలో చేరుకున్న భక్తులు

# వ్యవసాయ మండళ్లు

≫భివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఉత్పతులు పెంచడం. గిట్టుబాట ధరలు, మార్కెటింగ్ వ్యవస్ధను కల్పిస్తోందన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న రైతుభరోసా కేంద్ర వ్యవస్ధ ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఉన్న పుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ చాంఫియన్ అవార్డులు నామినేషన్‌కు ఎంపికైందన్నారు. వ్యవసాయరంగంలో మన రాష్ట్రం వినూత్న విధానాలను ఆవిష్కరిస్తుందన్నారు. రైతులకు అన్నివేళలా అండగా ఉంటుందన్నారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో సంస్ధాగత మార్పులు, విప్లవాత్మక సంస్కరణలను తీసుకునివచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. పంటలకు సకాలంలో సాగునీరు అందిస్తున్నామన్నారు. దీని వలన ఖరీఫ్, రబీ సీజన్‌లు ముందుగానే ఆరంభమవుతున్నాయన్నారు. నికరంగా మూడు పంటల సాగుసాధ్యమవుతుందన్నారు. మంత్రి కారుమూరి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం గత నాలుగేళ్ళలో 32.78లక్షల మంది రైతుల నుంచి 3కోట్ల 10లక్షల 72వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామన్నారు. రూ.58,773 కోట్లు చెల్లించామన్నారు. ఇటీవల కొనుగోలు చేసిన ధాన్యానికి మరో నాలుగురోజుల్లో డబ్బు చెల్లిస్తామన్నారు. వరితో పాటు రాష్ట్రంలో చిరుధాన్యాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఈ పంటల సాగుకు సహకారంగా నిలవడం జరుగుతుందన్నారు. దీంతో పాటు మార్కెటింగ్‌ను కల్పిస్తుందన్నారు. చిరుధాన్యాలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. వ్యవసాయ సలహామండళ్ళు ఈ అంశంలో క్షేత్ర స్ధాయి నుంచి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాయన్నారు.

# అభివృద్ధి జరగాలంటే జనసేన రావాలి

≫ర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని కేరళ తరహాగా నరసాపురంలో షిప్‌యార్డ్ ఎందుకు అభివృద్ధి జరగదని ప్రశ్నించారు. 28 క్షేత్రాలను గోదావరి జిల్లాల్లో అనుసంధానిస్తూ అన్నవరం అంతర్వేది మద్ధి ఆంజనేయస్వామి వంటి ఆలయాలను కలుపుతూ ఓ ఆధ్యాత్మిక కేంద్రాన్ని అభివృద్ధిచేయ తలపెట్టామన్నారు. ఏది చేయాలన్నా అధికారం ముఖ్యమని అది ప్రజల చేతుల్లోనేవుందన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడితే అది ఒక్కడి గొంతుమాత్రమే కాదని లక్షలాది మంది గొంతులన్నారు. ముఖ్యమంత్రి సిపిఎస్ విషయంలోనూ మత్స్యకారులకు, దళితులకు అనేక విధాలుగా అన్యాయం జరుగుతోందన్నారు. నేను నా కోసం ఏనాడు గొంతు ఎత్తనని నన్ను బూతులు తిట్టినా భరిస్తానన్నారు. కానీ ప్రజలకు అన్యాయం జరిగితే సహించేదిలేదన్నారు. పులివెందుల తరహా రౌడీయుజాన్ని సహించేది లేదన్నారు. నరసాపురం మున్సిపల్ చైర్మన్ అవినీతి వ్యవహారాన్ని ఎండగట్టారు. పట్టణంలోని చెత్తను గోదావరిలో వేస్తున్నారని సముద్రం నుండి ఏదో ఒకరోజు చెత్త ఎగదన్ని నరసాపురాన్ని ముంచెత్తుందని హెచ్చరించారు. తొలుత ఆయన నరసాపురంతో తన చిన్ననాటి అనుభవాలను జనంతో పంచుకున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఒక్కసీటు కూడా జనసేన వదులుకోదని ఇందుకు ప్రజలు అండగా నిలిచి 34 స్తానాలు జనసేనకు ఇచ్చేలా కృషిచేయాలన్నారు. స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కం అమ్మాణి బాబ్జి గృహంలో బసచేసారు. అక్కడే ఆయన జనసేన సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్‌లతో చర్చించారు. పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్, బొమ్మిడి నాయకర్, చాగంటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

# న్యాయవాదుల కోసం 'లా నేస్తం'

≫ మన్నారు. 2,677 మంది అడ్వకేట్‌లకు రూ.6.12కోట్లును వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. న్యాయవాద విద్య కోర్సు పూర్తి చేసిన, మొదటి మూడు సంవత్సరాల్లో ప్రాక్టీసు పరంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు, వారికి తోడుగా నిలుస్తూ ప్రతి నెలా రూ.5వేలు, ఏడాదిలో రూ.60వేలు ఇస్తున్నామన్నారు. మూడేళ్ళలో ఇలా ఒక్కొక్కరికి రూ.1.8 లక్షలు ఇస్తున్నామన్నారు. దీని వల్ల వృత్తిలో వాళ్ళు నిలదొక్కుకుంటారన్నారు. జీవితంలో ముందుకు వెళ్తారన్న నమ్మకం తమదన్నారు. ఇప్పటి వరకు 5,781 మందికి మేలు చేసామన్నారు, మొత్తంగా రూ.41.52 కోట్లు జూనియర్ లాయర్లకు ఇచ్చామన్నారు. ఇటువంటి పథకం, ఇలాంటి ఆలోచన దేశంలో ఏ రాష్ట్టంలో లేదన్నారు. కేవలం మన రాష్ట్రంలో మాత్రమే జరుగుతుందన్నారు. అడ్వకేట్లకు మంచి జరగాలనే ఉద్దేశంతో రూ.100కోట్లతో ఇప్పటికు న్యాయవాదుల సంక్షేమ ట్రస్టును పెట్టడం జరిగిందన్నారు, ఈ ఫండ్ నుంచి రూ.25 కోట్లు సాయం చేయడం జరిగిందని వివరించారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచిందన్నారు, మెడిక్లెయిం కానీ, ఇతరత్రా అవసరాలకు రుణాలు కావొచునన్నారు, ఈ ఫండ్ నుంచి రూ.25కోట్ల సహాయం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తరపు నుంచి న్యాయవాదులను కోరేదక్కటే, జూనియర్లుగా ఉన్న న్యాయవాదులకు దీని వల్ల మంచి జరిగితే, వీరు స్ధిరపడ్డాక ఇదే మమకారం వీళ్ళు పేదల పట్ల చూపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారన్నారు. ఒక అన్నగా, ఒక స్నేహితుడిగా వారి దగ్గరనుంచి ఆశిస్తున్నది ఇదేనన్నారు. దీన్ని ఎప్పుడు మరిచిపోవద్దని సీఎం జగన్మోహనరెడ్డి కోరారు. వ్యవస్ధలో అన్యాయానికి గురవుతున్న వారి పక్షాన నిలవాలన్నారు. పేదలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి, నివాసం మనం కల్పించాలన్నారు. ఈ లక్ష్యంతో చేసే పనులకు కొందరు ఇబ్బంది కలిగించాలని ప్రయత్నిస్తారు. వారు పెత్తందారులే బాగుపడలానే ఆశతో ఉంటారన్నారు. ఈ క్రమంలో న్యాయవాదులు వారికి అండగా నిలవాలన్నారు. ఉపాధి, ఉద్యోగ రంగాల్లో అనేక అవకాశాలను తాము అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. నైపుణ్యాభివృద్ది రంగంలో అందరికి తాము శిక్షణను అందిస్తున్నామన్నారు. ప్రతి యువకుడు తమ సృజనాత్మక శక్తి, స్వయం ప్రతిభలతో రాణించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రపంచస్ధాయి విద్యను పాఠశాల స్ధాయి నుంచే విద్యార్ధులకు అందిస్తున్నామన్నారు. న్యాయవాదులకు ప్రాక్టీస్‌లో రాణింపుకు అధ్యయనం, అవగాహన అవసరమన్నారు. ఇందుకు వీలుగా వారు నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం సహాయకారిగా నిలుస్తుందన్నారు. న్యాయవాదులు సామాజికంగా అణగారిన వర్గాలకు అండగా నిలవాలని సీఎం జగన్ పలు పర్యాయాలు విజ్ఞప్తి చేసారు. లా నేస్తం నిధులు జమ సందర్భంలో పలువురు న్యాయవాదులు ఆయనతో వర్చువల్ సమావేశంలో మాట్లాడారు. న్యాయవాది రత్నకుమారి (గుంటూరు) మాట్లాడుతూ తాను గుంటూరు బార్ అసోసియేషన్‌లో జూనియర్ అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నామన్నారు. తాను నిరుపేద కుటుంబంలో పుట్టానన్నారు. చిన్న తనంలో తల్లిదండ్రులకు కోల్పోయానన్నారు. తమ బాబాయి కూలీ పనులు చేస్తూ తన పిల్లలతో పాటు చదివించానన్నారు. తాను లా చదువుతాననగానే ఒప్పుకుని లా చదివించారు. చదువు పూర్తవగానే గుంటూరు వచ్చి ఇక్కడ ఎక్కడ ఉండాల్లో అర్ధం కాలేదన్నారు. స్పందనలో అప్లికేషన్ పెట్టగానే వర్కింగ్ ఉమెన్స్ హస్టల్‌లో అకామిడేషన్ ఇప్పించారన్నారు. తమ బాబాయి పిల్లలకు అమ్మఒడి వస్తుందన్నారు. మా తమ్ముడికి విద్యాదీవెన వస్తుందన్నారు. పిన్నికి చేయూత వస్తుందన్నారు. తానే కాదు కుటుంబ సభ్యులు అందరు మీ పధకాలు పొందుతున్నారన్నారు. నేను లా పూర్తి చేయడానికి మీరు చాలా సాయం చేసారన్నారు. మీకు రుణపడి ఉంటానన్నారు. ఇలాంటి మంచి పాలన ఉంటుందనుకోలేదన్నారు. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటునన్నారు. మీ స్ఫూర్తితో నేను పేదలకు న్యాయం విషయంలో సహాయం చేస్తానని మీకు మాట ఇస్తున్నానన్నారు.

విజయవాడకు చెందిన అడ్వకేట్ అరవింద్ మాట్లాడుతూ తాను న్యాయవాద వృత్తిని ప్రారంభించానన్నారు. చిన్నప్పటి నుంచి ఈ వృత్తి అంటే ప్రేమ, ఇష్టం, దీనికి మా కుటుంబసభ్యులు కాస్త ఆందోళన చేస్తారన్నారు. సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీని అను సరించి లానేస్తం ఇస్తున్నందుకు ధన్యవాదాలన్నారు. తమ న్యాయవాదుల సమాజం మద్దతు ఎప్పుడు తమకే ఉంటుందన్నారు.

# ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి సిఎం

## పేదలగురించి ఆలోచించే శక్తిలేని వ్యక్తి చంద్రబాబు: మంత్రి పెద్దిరెడ్డి

**కుప్పం(రామకుప్పం), జూన్ 26 ప్రభాతవార్త :** ప్రజలకు, భావితరాలకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబు చేయని మేలు చేస్తున్నారని రాష్ట్రఅటవీ, గనులు, విద్యుత్ శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామకుప్పం మండలంలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి సిఎం జగన్ అన్నారు. పేదల గురించి ఆలోచించే శక్తిలేని వ్యక్తి చంద్రబాబునాయుడు అని విమర్శించారు. నాలుగేళ్ల పాలనలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను 99.5 శాతం సిఎం జగన్ అమలు చేశారన్నారు. పిల్లల చదువులకు, విద్య, ఆరోగ్యంకు పెద్దపీట వేస్తున్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో రైతు, మహిళా రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి అంటూ చంద్రబాబు హామీలిచ్చి మరచిపోయారని విమర్శించారు. 2019నాటికి మహిళలు తీసుకున్న రుణాలు సుమారు 27వేల కోట్లను సిఎం జగన్ ఇప్పటికే మూడు విడతల్లో మహిళల ఖాతాల్లో జమ చేశారని ఎన్నికల లోగా మరోసారి జమ చేస్తారన్నారు. కోవిడ్ సమయంలో సైతం ఇచ్చిన తేదికి పథకాలను నేరుగా డిబిటి విధానంలో ప్రజలకు నేరుగా చేరవేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. చెప్పిందే సిఎం జగన్ చేస్తారన్నారు. గత తెదేపా పాలనలో అర్హులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేవి కావన్నారు. ఆరోగ్యశ్రీ పథకం అంటే దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, అమ్మ ఒడి అంటే జగన్ గుర్తుకు వస్తారని 14 ఏళ్ల సిఎంగా ఉన్న చంద్రబాబు ఏ పథకం పేరు చెబితే గుర్తుకు వస్తారని ప్రశ్నించారు. తెదేపా పాలనలో పనులు చేసి ఉంటే ప్రస్తుతం ప్రజలనుంచి అధిక సంఖ్యలో వినతులు తమకు వచ్చేవి కావన్నారు. 14 ఏళ్ల సిఎంగా ఉన్న సమయంలో కుప్పంలో చంద్రబాబు ఒక్క ప్రాజెక్టు కట్టారా అని ప్రశ్నించారు. కుప్పంను మున్సిపాలిటీ, రెవెన్యూ, పోలీసు డివిజన్‌లు చేయలేదన్నారు. ఆ సమయంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారని విమర్శించారు. హంద్రీ-నీవా కాలువ పనులను వచ్చే నెలాఖరు కల్లా పూర్తి చేసి ఈసీజన్‌లోనే నీళ్ల అందిస్తామని మంత్రి ప్రకటించారు. కుప్పం నుంచి ఎమ్మెల్యేగా భరత్‌ను, చిత్తూరు ఎంపిగా రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం, టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, పరిశీలకుడు రెడ్డెప్ప, పికెఎం ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:26/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 835326
2nd Prize Rs.7000/- 47449
3rd Prize Rs.3500/-
23047 24420 35106 43202 60384
64585 65659 66359 88448 89578
4th Prize Rs.200/-
0055 0629 2217 2404 3350 3874 4828
5514 6427 9202
5th Prize Rs.100/-
1700 3903 4608 5976 6352 6754 7697
7916 8702 9410
6th Prize Rs.50/-
0362 1364 2279 4144 5589 7360 8496
0387 1591 2284 4313 5599 7382 8564
0437 1610 2534 4478 5716 7383 8940
0781 1627 2623 4527 5783 7569 9107
0786 1632 2929 4551 5893 7596 9136
0901 1736 3147 4668 5956 7636 9200
0912 1795 3450 4669 6086 7689 9434
0938 1822 3606 4683 6164 7859 9520
1030 1889 3766 4830 6294 7893 9785
1042 1934 3864 4867 6444 7971 9788
1086 1998 3975 4868 6534 8047
1165 2115 3985 5033 6866 8180
1274 2147 4019 5251 7019 8311
1339 2169 4087 5341 7207 8420
1356 2230 4137 5358 7303 8437

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 272195
2nd Prize Rs.7000/- 94844
3rd Prize Rs.3500/-
01414 06595 07256 24119 38497
39823 43864 57646 57906 65316
4th Prize Rs.200/-
0573 2959 3763 3765 5281 7718 8435
8812 9332 9837
5th Prize Rs.100/-
1966 5744 6233 6530 7598 7615 7920
8827 9722 9838
6th Prize Rs.50/-
0064 1246 3478 5649 6466 7802 9270
0224 1316 3513 5661 6485 8023 9633
0241 1844 3659 5695 6658 8110 9652
0376 1919 3787 5722 6742 8167 9798
0457 2145 3850 5776 6756 8243 9890
0516 2298 3908 5897 6811 8279 9895
0526 2331 4454 5983 7124 8501 9911
0544 2391 4473 6073 7196 8547 9928
0675 2794 4685 6098 7565 8629 9950
0938 3072 4970 6138 7592 8694 9979
0967 3187 5308 6214 7643 8838
1009 3262 5408 6239 7684 8906
1057 3265 5412 6296 7711 9068
1078 3317 5462 6327 7759 9105
1126 3411 5473 6384 7797 9173

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:26/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 723951
2nd Prize Rs.7000/- 31038
3rd Prize Rs.3500/-
01909 10417 18349 28302 35272
59537 84284 87108 88506 90817
4th Prize Rs.200/-
0138 0323 2177 2943 3176 5344 6670
6744 9442 9534
5th Prize Rs.100/-
0343 4917 5512 6558 7507 8074 9186
9191 9774 9802
6th Prize Rs.50/-
0082 1351 3185 4345 5828 7171 9076
0083 1535 3199 4476 5835 7226 9181
0239 1611 3201 4660 5940 7231 9242
0334 1734 3299 4818 6035 7358 9392
0337 1768 3363 4909 6058 7450 9490
0646 1850 3564 5105 6211 7550 9507
0681 1867 3604 5136 6259 7647 9658
0861 1895 3729 5209 6346 7890 9684
0908 1976 3819 5238 6373 7967 9700
0961 1991 3829 5257 6398 8205 9725
1009 2112 3851 5274 6482 8225
1033 2167 3994 5324 6512 8431
1062 2393 4243 5523 6658 8562
1248 2440 4275 5626 6845 8601
1336 2624 4306 5718 6973 8714

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 382687
2nd Prize Rs.7000/- 81687
3rd Prize Rs.3500/-
09811 13085 24043 43091 46918
53294 53700 56137 56713 94039
4th Prize Rs.200/-
1169 1433 1879 2112 3523 4525 6221
6841 6913 9382
5th Prize Rs.100/-
0226 1042 1437 4629 4860 4906 5125
7651 7715 8408
6th Prize Rs.50/-
0024 1405 2806 3570 4886 6529 8683
0088 1415 2850 3596 4987 7086 8742
0209 1452 2903 3649 5089 7329 9132
0237 1681 2940 3685 5182 7428 9441
0533 1811 3084 3741 5253 7608 9656
0657 1959 3120 3785 5280 7747 9762
0683 2130 3136 3826 5853 7855 9866
0864 2346 3160 3924 5973 7898 9892
0914 2370 3169 3949 6010 8187 9913
1010 2440 3217 4036 6036 8297 9955
1013 2471 3282 4438 6037 8300
1191 2537 3329 4632 6043 8435
1247 2583 3342 4695 6345 8495
1363 2586 3404 4801 6363 8520
1395 2595 3423 4820 6397 8601

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:26/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 567403
2nd Prize Rs.7000/- 97844
3rd Prize Rs.3500/-
09126 13185 40828 49132 49792
76145 87585 89244 91049 97317
4th Prize Rs.200/-
2417 2581 3139 3358 3699 5197 6615
6734 8771 9598
5th Prize Rs.100/-
1038 4045 5555 6036 6085 6142 6657
6725 7235 8062
6th Prize Rs.50/-
0680 1631 2540 4779 5783 7675 9398
0766 1655 2580 4868 5936 7715 9420
0807 1659 2685 4914 6005 7726 9452
0850 1733 2850 4934 6070 7899 9464
0908 1962 2951 5243 6106 7931 9592
0967 1963 3067 5254 6164 8028 9617
1022 1966 3168 5315 6330 8169 9643
1143 1969 3203 5319 6447 8175 9785
1318 2082 3408 5342 6603 8393 9908
1376 2270 3478 5572 6994 8406 9971
1379 2419 3504 5612 7055 8464
1506 2426 3713 5620 7340 8579
1519 2459 3923 5636 7414 9070
1524 2481 4498 5713 7609 9340
1548 2533 4742 5745 7658 9361

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 256754
2nd Prize Rs.7000/- 02774
3rd Prize Rs.3500/-
16848 27828 48812 49964 64642
72298 72998 79022 82117 94161
4th Prize Rs.200/-
2296 2442 2460 3936 4269 4807 4908
5831 7390 8379
5th Prize Rs.100/-
0038 1745 2631 3135 3273 6634 7968
8268 8391 8723
6th Prize Rs.50/-
0021 1490 2991 4489 6777 7755 9386
0025 1631 2993 4796 6978 7869 9417
0190 1637 3213 4888 7017 8360 9458
0322 1687 3240 5029 7025 8502 9482
0365 1840 3327 5185 7070 8503 9504
0396 1865 3438 5241 7082 8635 9576
0504 1872 3485 5311 7101 8688 9650
0637 1947 3511 5356 7168 8714 9700
0728 2402 3670 5386 7264 8741 9708
0788 2411 3844 5770 7369 8820 9861
1093 2430 3907 6076 7403 8843
1196 2466 3968 6285 7436 9006
1232 2753 4212 6546 7620 9285
1243 2841 4279 6563 7639 9325
1245 2862 4450 6723 7754 9329

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:26/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 372950
2nd Prize Rs.7000/- 94481
3rd Prize Rs.3500/-
03868 07042 31338 31983 56622
59502 71066 77643 87792 98257
4th Prize Rs.200/-
0813 2034 2284 2576 3331 5103 5681
6971 7069 8374
5th Prize Rs.100/-
1516 1620 1771 2216 2828 3757 5211
7260 7708 7851
6th Prize Rs.50/-
0022 1511 3067 5017 6652 7859 9390
0080 1712 3080 5168 6910 7877 9401
0168 1843 3277 5373 7114 7937 9421
0360 1971 3376 5432 7115 8079 9509
0367 1999 3457 5509 7212 8101 9652
0595 2107 3740 5813 7226 8329 9679
0601 2114 3790 6130 7301 8518 9730
0673 2406 3848 6170 7378 8558 9744
0925 2528 4226 6278 7472 8582 9904
0952 2584 4267 6291 7523 8662 9989
1172 2732 4288 6305 7557 9058
1185 2911 4351 6394 7578 9101
1231 2966 4418 6497 7595 9193
1253 2980 4671 6498 7645 9224
1301 3022 4929 6616 7734 9287

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 198457
2nd Prize Rs.7000/- 69295
3rd Prize Rs.3500/-
09865 26937 42594 66647 72593
76196 76924 81486 88896 94336
4th Prize Rs.200/-
0900 0987 1021 2250 3978 6591 8164
8953 9536 9807
5th Prize Rs.100/-
0552 0917 3109 3471 3668 6396 7585
7846 7885 9767
6th Prize Rs.50/-
0295 1823 2744 4850 6059 7332 8920
0441 1883 2798 4946 6070 7351 8964
0546 1914 2840 5076 6112 7413 9045
0699 1940 2937 5321 6134 7527 9293
0863 1943 2999 5327 6263 7639 9663
0893 1991 3103 5497 6273 7744 9835
1121 2049 3464 5784 6277 7754 9929
1122 2106 3504 5797 6312 7796 9940
1161 2110 3548 5826 6405 7811 9989
1310 2153 3618 5847 6503 7853 9999
1394 2290 4161 5891 6557 8030
1473 2476 4227 5900 6565 8568
1483 2548 4290 5952 6595 8589
1545 2599 4291 5958 6697 8768
1678 2738 4717 5995 7159 8822

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:26/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 445537
2nd Prize Rs.7000/- 26799
3rd Prize Rs.3500/-
06729 25187 27657 35817 53300
58545 60395 62760 85460 89226
4th Prize Rs.200/-
1252 1554 1830 2270 3187 4069 5566
6111 6580 6976
5th Prize Rs.100/-
0898 2320 2388 4263 5882 6969 7443
8072 8958 9263
6th Prize Rs.50/-
0044 1411 3124 4800 6005 8306 9371
0055 1662 3335 4834 6010 8502 9529
0097 1831 3518 4839 6143 8505 9541
0109 1877 3535 5034 6204 8685 9547
0208 1948 3737 5037 6329 8738 9595
0232 2062 3871 5040 7079 8786 9805
0447 2124 3928 5345 7112 8849 9891
0477 2153 3930 5552 7189 8984 9897
0638 2393 3998 5606 7256 8992 9954
0770 2545 4002 5683 7309 9024 9990
0860 2567 4109 5686 7587 9057
0936 2569 4426 5725 7641 9093
1114 2657 4462 5741 7667 9129
1329 2728 4750 5807 7967 9281
1341 2795 4792 5820 8079 9290

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 932686
2nd Prize Rs.7000/- 32288
3rd Prize Rs.3500/-
07303 24692 31067 40582 42258
66340 76488 87828 91757 92357
4th Prize Rs.200/-
0290 0414 2014 2029 4137 5006 5250
5326 5669 6871
5th Prize Rs.100/-
0524 0646 1614 4099 4187 5600 7139
7529 8455 9598
6th Prize Rs.50/-
0120 1428 2365 3693 5403 6825 8461
0216 1482 2450 3740 5422 6934 8821
0333 1616 2510 3798 5685 7215 8877
0502 1683 2670 3826 5745 7448 8930
0621 1687 2736 3924 5749 7584 8981
0743 1728 3113 3994 6104 7961 8993
0800 1758 3188 4076 6198 7980 9383
0807 1837 3196 4294 6311 7997 9389
0863 1930 3233 4503 6375 8012 9628
0893 2139 3323 4583 6464 8086 9976
0914 2166 3421 4686 6530 8145
1155 2230 3473 4882 6549 8194
1222 2251 3584 4960 6574 8270
1386 2332 3614 5263 6575 8312
1409 2346 3662 5321 6704 8336

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:26/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 742323
2nd Prize Rs.7000/- 65103
3rd Prize Rs.3500/-
19308 21425 32180 32946 43204
54559 65800 76642 87793 98907
4th Prize Rs.200/-
0804 1150 2121 2168 3773 4820 5604
7861 8373 9213
5th Prize Rs.100/-
0820 1006 1118 1317 2071 2308 5643
5857 7186 8995
6th Prize Rs.50/-
0086 1272 3475 4440 6302 7523 8758
0119 1718 3517 4476 6432 7570 8767
0178 1775 3525 4674 6476 7617 8821
0187 1827 3533 4686 6508 7622 9078
0228 1867 3538 4691 6660 7727 9243
0238 2081 3867 4873 6798 7919 9433
0396 2214 3899 4962 6895 7937 9458
0412 2513 3928 5207 6907 8043 9534
0516 2597 4036 5296 6956 8214 9813
0595 2795 4163 5740 6960 8248 9911
0796 2807 4176 5844 6983 8262
1020 3222 4295 5904 6995 8343
1036 3288 4381 6005 7025 8552
1168 3334 4382 6016 7095 8717
1172 3461 4412 6041 7335 8741

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 742323
2nd Prize Rs.7000/- 75424
3rd Prize Rs.3500/-
18384 18738 29845 31353 42872
53168 64328 64751 86157 97157
4th Prize Rs.200/-
1681 1811 1815 2336 2485 2677 4643
5589 8810 9542
5th Prize Rs.100/-
0726 0845 1685 2134 2959 4373 4702
6673 7616 9342
6th Prize Rs.50/-
0000 2182 3636 5043 6347 7597 8711
0091 2230 3883 5414 6383 7829 8823
0136 2538 3914 5430 6527 7851 9108
0174 2577 4117 5517 6568 7861 9551
0342 2619 4150 5549 6712 7864 9675
0408 2646 4172 5601 6830 7965 9691
0880 2756 4408 5774 6833 8188 9802
0978 2767 4412 5866 6941 8215 9842
1156 2772 4488 5961 6978 8227 9853
1201 2831 4660 5988 7045 8270 9970
1272 2944 4769 5998 7064 8274
1375 3205 4786 6031 7166 8309
1414 3417 4842 6246 7174 8516
1630 3494 4864 6247 7177 8649
1881 3525 5007 6288 7584 8684

# రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేకసాయం రూ.56,415కోట్లు

## 16 రాష్ట్రాలకు ఆర్థికశాఖ కేటాయింపులు

**న్యూఢిల్లీ, జూన్ 26:** దేశంలోనిపదహారు రాష్ట్రాలకు కేంద్రం మూలదన పెట్టుబడులకింద 56,415 కోట్లరూపాయలనిధుల విడుదలచేనున్నది. కేంద్ర ఆర్థిక శాఖ ఇందుకు ఆమోదం తెలిపింది. బడ్జెట్‌లోప్రతిపాదించిన ప్రత్యేక సాయం పథకం కింద ఈనిధులను కేటాయించింది. వీటిలోభాగంగా తెలంగాణకు 2102 కోట్లరూపాయలు కేటాయించగా మరో తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు ఈ జాబితాలో చోటు లభించలేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను మూలధనపెట్టుబడులకింద రాష్ట్రాలకు ప్రత్యేకసాయం పథకం కేంద్రం ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రతిపాదించి అమలుచేస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు 1.3 లక్షలకోట్లు ఇవ్వాలనినిర్ణయించింది. అలాగే యాభై ఏళ్లకుగాను వడ్డీలేని రుణంగా ఈమొత్తం రాష్ట్రాలకు అందుతుంది. ఇందులోభాగంగా 56415 కోట్లరూపాయలు విడుదలచేసేందుకు ఆర్థికశాఖ సమ్మతించింది. ఈ నిధులు విద్య, వైద్యం, నీటిపాదరుల, మంచినీటిసరఫరా, విద్యుత్, రోడ్లనిర్మాణంకోసం వినియోగిస్తారు. ఈ పథకం కింద ప్రస్తుతానికి నిధులున్న రాష్ట్రాల్లో తెలంగాణతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలుకూడా ఉన్నాయి. ఇక నిధుల కేటాయింపు అంశంపరంగాచూస్తే బీహార్‌కు అత్యధికంగా 9640 కోట్లు కేంద్రం మంజూరుచేసింది.



భారీ వర్షాలకు అసోంలోని నల్బరీ ప్రాంతంలో పొంగిపొర్లుతున్న నదులు

# వైద్య విద్యార్థి బలవన్మరణం?

≫ మాన్యం చెబుతోంది. అయితే ఆత్మహత్య చేసుకోదగ్గ కారణాలు లేవని పోలీసులు చెబుతున్నారు. ఆ మేరకు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కర్నూలు జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న గూడూరుమండలం పెంచికలపాడు గ్రామంలో విశ్వభారతి మెడికల్ కళాశాల ఉంది. ఆ కళాశాలలో లోకేష్ అనే విద్యార్థి ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం తెల్లవారుజామున అతని గదిలో ఫ్యానుకు ఉరి వేసుకున్నారని తోటి విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి సమాచారం అందించింది. కళాశాల నిర్వాహకులు అక్కడికి చేరుకొని పరిస్థితి పర్యవేక్షించారు. తర్వాత సంబంధిత నాగలాపురం పోలీసులు కళాశాలకు చేరుకున్నారు. ఎస్సై నాయక్ ఆధ్వర్యంలో మృతుడి గదిలో ఆధారాల కోసం వెతికారు. ఎలాంటి ఆధారాలు దొరకలేదు. ఇక మృతుడి గురించి తోటి విద్యార్థులను అడగగా అతను తన చదువు తను చదువుకుంటూ చాలా మితభాషిగా ఉండేవాడని ఎవరితోఎలాంటి వివాదాలు లేవని తేల్చి చెప్పారు. ఏటువంటి చెడు వ్యసనలు లేవు, కాలేజీలో ర్యాగింగ్ జరగలేదు, ప్రేమ వ్యవహారంలేదు, కాలేజీలో ఘర్షణలు లేవు అని తోటి స్నేహితులు చెబుతున్నారు. అలాగేఏటువంటి సూసైడ్ నోట్ కూడా గుర్తించబడలేదు. కళాశాలలో కూడా సదరు విద్యార్థికి సంబంధించి ఎలాంటి సమస్యలులేవని పోలీసులకు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే ప్రేమ వ్యవహారం కారణం అయిఉండవచ్చని అనుమానాలున్నాయి. కాగా అతని ప్రేమ కూడా కళాశాల పరిధిలో కాదని స్వంతఊర్లో అయిఉండవచ్చన్న ఊహాగానాలు ఉన్నాయి. మృతుడు నెల్లూరుజిల్లా కావలికి చెందిన వ్యక్తి. దీంతో కావలిలోఉన్న లోకేష్ తండ్రి బ్రహ్మానందరావుకు పోలీసులకు సమాచారం అందించారు. అయితే సోమవారంరాత్రి వరకు వారు కర్నూలు చేరుకోలేదు. ఇదిలా ఉండగా లోకేష్ మృతికి కళాశాలలో ఎలాంటి కారణం లేవనడంపై పలు అనుమానాలు వస్తున్నాయి, ఏ కారణం లేకుండా ఎవరూ ఆత్మహత్య చేసుకోరు. కావున ఇందులో ఏదో మర్మం ఉందని స్థానికులు అనుమానిస్తున్నారు. అదే క్రమంలో పోలీసులు కూడా అనుమానాస్పద మృతి కింది కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కర్నూలు మెడికల్ కాలేజికి తరలించారు. అతని తల్లిదండ్రులు రాకపోవడంతో సోమవారం శవపరీక్ష జరగలేదు. మంగళవారం లోకేష్ తల్లిదండ్రుల స్టేట్‌మెంట్ రికార్డు చేశాక పోస్టుమార్టం చేయిస్తామని పోలీసులు తెలిపారు. ఏది ఏమైనా ఈ కేసులో కీలకమైన విషయం బయటకు రాకుండా చేశారన్న అభియోగం ఉంది. అది కళాశాల యాజమాన్యం చేసిందా లేక తోటి విద్యార్థులు చేశారా.. అదీకాక మరెవరైనా చేశారా అన్న కోణంలో అనుమానాలున్నాయి.

# రియల్టర్ హత్య కేసులో ఆరుగురి అరెస్ట్

≫ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో జరిగిన లావాదేవీల కారణంగానే వీరి మధ్య మనస్పర్థలు పెరిగి ఈ హత్యకు దారితీసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పోలీసు పెన్నార్ కాన్ఫరెన్సు హాలులో సోమవారం విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డిపల్లెకు చెందిన శ్రీనివాసులురెడ్డి కడప నగరంలోని మారుతీనగర్‌లో నివాసం ఉండేవాడు. ఇతనికి ఎపెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామానికి చెందిన ప్రస్తుతం మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న మోపూరి ప్రతాప్‌రెడ్డి, కడప సాయిపేటకు చెందిన ల్యాబ్‌టెక్నీషియన్ శ్రీనివాసులుతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవారు. అయితే ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి ఇరువురు బంధువులు. మృతుడు శ్రీనివాసులురెడ్డి ప్రతాప్‌రెడ్డి హత్య చేయడానికి 2 ప్రధాన కారణాలు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రతాప్‌ను బినామీగా ఏర్పాటు చేసుకొని శ్రీనివాసులురెడ్డి 3 ప్రాపర్టీలను అతని పేర రాసిచ్చాడు. అంతే కాకుండా శ్రీనివాసులురెడ్డి ఏ-1 ప్రతాప్‌రెడ్డి రూ.80లక్షలు, ఏ2- శ్రీనివాసులురెడ్డి రూ.60లక్షలు బాకీ ఉన్నాడు. ఈ లావాదేవీల కారణంగానే శ్రీనివాసులురెడ్డిని హత్య చేయాలని వారు హత్యకు పథకం రూపొందించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందని ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 23వ తేదీ ఉదయం 8 గంటల ప్రాంతంలో శ్రీనివాసులురెడ్డి హత్యకు ప్లాన్ చేశారన్నారు. ప్రతాప్‌రెడ్డి, 3వ నిందితుడు సురేష్ అలియాస్ ప్రాన్సీస్ ముందుగా హత్యా స్థలానికి స్కూటీలో వచ్చి మృతుడు శ్రీనివాసులురెడ్డి వెళ్లే జిమ్ ముందు నిలబడడం జరిగిందన్నారు. కోనేరు వెంకట సుబ్బయ్య అనే వ్యక్తు మృతుడు శ్రీనివాసులురెడ్డి కింది దిగి రాయల్ ఎన్‌పీల్డ్‌కు స్కూటీ అడ్డు పెట్టగా ప్రతాప్, ప్రాన్సీస్‌లు కత్తులతో దాడి చేసి పొడవడం జరిగిందన్నారు. ఈ దాడిలో ఛాతికి, గుండెకు బలమైన గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడని తెలిపారు. అక్కడి నుంచి ఏ-2 శ్రీనివాసులు హత్య జరిగిన స్థలంలోనే ఉండి ఏ-4 హరిబాబుతో స్కూటీలో ప్రతప్, ప్రాన్సీస్ పారిపోయారని ఆయుధాలు వారు ధరించిన మురకాలు అక్కడే పడేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ఒక మహిళ కూడా ఉందని కల్లూరు సురేష్ అలియాస్ ప్రాన్సీస్‌ను ఓ మహిళ హత్యకు ప్రేరించి ప్రతాప్‌తోఒ హత్య చేయించిందని దీంతో ఆమెను కూడా అరెస్టు చేశామన్నారు. వన్‌టౌన్ సీఐ ఎన్‌వీ నాగరాజు, ఎస్సై మదుసూదన్‌రెడ్డి, సైబర్ క్రైం ఎస్సై మధుమల్లేశ్వర్‌రెడ్డి, ఏఎస్సై పుల్లయ్య, వారి సిబ్బంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో పెండ్లిమర్రి మండలం మారుతీనగర్‌కు చెందిన ప్రతాప్, సాయిపేటకు చెందిన శ్రీనివాసులు, పాతకడపకు చెందిన ప్రాన్సీస్, బరకం హరిబాబు, శంకరాపురం చెందిన కోనేరు వెంకట సుబ్బయ్య, పాతకడపకు చెందిన భాగ్యలను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. మరికొంత సమాచారాన్ని సేకరిస్తున్నామని ఇంకా ఎవరి పాత్ర ఉంటే అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. ముద్దాయిలను అరెస్టు చేయడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించడం జరిగింది. అలాగే హత్య జరిగిన ప్రదేశంలో కత్తిని పక్కన వేసిన మహిళను అభినందిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

## వారం - వర్జ్యం

**27-6-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
నవమి రా.10-22; హస్త ఉ.11-04
వర్జ్యం రా.07-29 ల 09-10
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. బంధు, మిత్రులతో మనస్పర్థలు.

**వృషభం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** రుణాలు తీరుస్తారు. వ్యాపారులకు లాభదాయకం.

**కన్య:** రుణాలు చేస్తారు. ఎదురు చూస్తున్న ముఖ్య విషయం తెలుస్తుంది.

**తుల:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. రుణాలు మంజూరవుతాయి.

**వృశ్చికం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది. వ్యాపారులకు బాగుంటుంది.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**కుంభం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ఓర్పుతో వ్యవహరించండి.

**మీనం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

27-06Pg3exHMNWJQEPR:Layout 1 6/27/23 11:47 PM Page 1





# సిఎం జగన్‌ను కలుసుకున్న ఎపి క్యాడర్ అసిస్టెంట్(ట్రైనీ) కలెక్టర్లు

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో అండర్ ట్రైనింగ్-2022 బ్యాచ్ కు చెందిన 10మంది ఏపీ క్యాడర్ అసిస్టెంట్ కలెక్టర్లు సోమవారం కలుసుకున్నారు. బి.సహ్దీప్‌కుమార్(అనకాపల్లి ఆటావ్‌మెంట్), బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్(విజయనగరం), సి.యశ్వంత్ కుమార్ రెడ్డి(తూర్పుగోదావరి) కల్పన కెర్ (పల్నాడు), కుషల్ జైన్(అనంతపురం), మంత్రి మౌర్యభరద్వాజ్ వైఎస్సార్ కడప జిల్లా), రాఘువేంద్ర మీనా (శ్రీకాకుళం), సౌర్యమన్ పటేల్(ప్రకాశం), తిరుమణి శ్రీపూజ(ఏలూరు),వి.సంజనాసింహ( నెల్లూరు)లు సీఎం జగన్‌న్ కలుసుకున్నారు.వారికి సీఎం జగన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేలా పనిచేస్తూ,సామాన్యుడికి సైతం అందుబాటులో ఉంటూ ముందుకు సాగాలని మార్గనిర్దేశం చేసి ఆల్ ద బెస్ట్ చెప్పారు , ప్రజల హృదయాల్లో మంచి అధికారులు చిరస్థాయిగా ఉంటారన్నారు.ఎట్టి పరిస్థితుల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాజకీయనాయకులతో పాటు అందుబాటులో ఉండే అధికారులు ప్రజలకు సేవచేసేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా జనంతో మమేకం కావాల్సిన అవసరం ఉందన్నారు.

సీఎం జగన్ మార్గదర్శనం పట్ల ట్రైనీ కలెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు.ఆయన సూచనలకు అనుగుణంగా ముందడుగు వేస్తామన్నారు.సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఏపీ హెచ్‌ఆర్‌డీఐ డీజీ ఆర్పీ సిసోడియా, ఏపీ హెచ్‌ఆర్‌డీ జెడీజీ సీఎస్ ప్రద్యుమ్న ఉన్నారు.

# బాధ్యతలు చేపట్టిన రైల్వే నూతన సీనియర్ డిసిఎం

**గుంతకల్లు రైల్వే, జూన్ 26 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా నియమితులైన ఎన్.మనోజ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దక్షిణ మధ్య రైల్వే జోనల్ ఉన్నతాధికారులు, రైళ్ల ట్రాన్స్ పోరేషన్, వాణిజ్య విభాగాలలో పని చేస్తున్న సంబంధిత ఉన్నతాధికారులకు స్థానచలనం కల్పిస్తూ ఈ నెల 12న ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గుంతకల్లులో సీనియర్ డిసిఎంగా పనిచే స్తున్న ప్రశాంత్‌కుమార్‌ను జోనల్ రైళ్ల నిర్వహణ విభాగం ఉన్నతాధికారిగా న ఇయమించి, ఆయన స్థానంలో సికింద్రా బాద్ డివిజన్‌లో సీనియర్ డిఓఎంగా పని చేస్తున్న 2012వ బ్యాచ్‌కి చెందిన డైరెక్టర్ ఐఆర్‌టిఎస్ మనోజ్‌ను బదిలీ చేశారు. దీంతో సోమవారం ఆయన గుంతకల్లు సీనియర్ డిసిఎంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం డిఆర్‌ఎం కె.వెంకటరమణా రెడ్డి,అదనపు డిఆర్‌ఎంలు సూర్యనారాయణ, సుధాకర్‌లతోపాటు డివిజన్ పరిధిలోని అన్ని విభాగాల సంబంధిత ఉన్నతాధికారులను ప్రశాంత్‌కుమార్ పరిచయం చేశారు.



బదిలీపై వెళ్తున్న రైల్వే సీనియర్ డిసిఎం ప్రశాంత్‌కుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించిన నూతన సీనియర్ డిసిఎం మనోజ్

ఈ సందర్భంగా ఆయన డిసిఎం సోమశేఖర్‌నాయుడు, ఏసిఎం ఎస్ ఎస్‌పి రెడ్డిలతో కలిసి సీనియర్ డిసిఎం కార్యక్రమంలో త్రపి సెక్షన్‌లో పని చేసే ప్రతి ఉద్యోగి సీటు వద్దకు వెళ్లి స్వయంగా పరిచయం చేసుకున్నారు.

# ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ!

## రోడ్డు మధ్యలో బారికేడ్లుతో వేగనియంత్రణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలకొండకు వెళ్ళేందుకు రెండోఘాట్‌రోడ్డుతోపాటు తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో పూర్తిగా ప్రమాదాలు జరగకుండా నియంత్రించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ,తిరుమల ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా కార్యాచరణ రూపొందించారు. ఘాట్‌లో అనుభవం లేని వాహనడ్రైవర్లు వాహనాలను నడపడం...అవగాహన లేక వేగ నియంత్రణ పాటించకపోవడం వంటివి కారణాలుగా గుర్తించారు. సాధారణరోడ్లపై వాహనాలు నడిపిన తీరుగానే తిరుమల ఘాట్‌లోనూ వాహనాలు నడుపుతుండటంతో ప్రమాదకర మలుపుల వద్ద తరచూ వాహనాల వేగనియంత్రణ చేయలేక కొండలను ఢీ కొనడమో లేక పిట్టగోడలను ఢీ కొని, లోయల్లోకి ఒరగడం,ఏకంగా లోయల్లోకి దూసుకెళ్ళడం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏడుకొండలవాని ఆశీస్సులతో ఈ ప్రమాదాల్లో యాత్రికులైన భక్తులకు ప్రాణాపాయం జరగకపోయినా క్షతగాత్రులవుతున్నారు. ఇలా నెలరోజుల్లోనే 20కిపైగా వాహ




నాలు ప్రమాదాలకు గురై పదిమందివరకు యాత్రికులు క్షతగాత్రులయ్యారు. ఈ వాహనాలు బయటిప్రాంతాలకు చెందిన యాత్రికులే కావడం విశేషం. తిరుమల ఘాట్‌లో ప్రమాదాలను పూర్తిగా నియంత్రించాలనే లక్ష్యంతో 20కిలోమీటర్ల వేగంతో వాహనాలు నడపాలని, వేగనియంత్రణకు ప్రమాదకర మలుపుల వద్ద బారికేడ్లు ఏర్పాటు వంటి చర్యలు చేపట్టారు.

**రెండు ఘాట్‌రోడ్లుపై ఇనుప బారీకేడ్లు:** తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌రోడ్డు, తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌రోడ్డు దాదాపు 18కిలోమీటర్లు దూరం. ఈ మధ్యలో ఘాట్‌లో సుడులు తిరిగే మలుపులు....ఒళ్ళు జలదరించేలా వాహనాల్లో ప్రయాణం.....ప్రతి మలుపు ప్రమాదకరమని తెలిసినా నియంత్రణ లేని వేగంతో వాహనాలు నడుపుతున్నారు. వేగనియంత్రణ చేయడానికి ఇటీవల తిరుమలనుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న మలుపుల వద్ద, మలుపులకు ముందు ఇనుపబారీకేడ్లను ఏర్పాటుచేశారు. వేగంగా వాహనాలు వచ్చినా బారీకేడ్లు వద్ద వాహనాలు వేగం తగ్గించి ఆ తరువాత క్రాస్ చేయాల్సి వుంది.దీంతో వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండదు. గత వారం రోజుల్లో ఈ ప్రాంతాల్లో దాదాపు జీరో ప్రమాదాలు నమోదయ్యాయి. తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా నిర్ణయించారు. గత మేనెలలో 27రోజులకు 15ప్రమాదాలు మొదటిఘాట్‌లోనే జరగడం వాహనాల డ్రైవర్లఅనుభవం ,అవగాహన లేకపోవడంతోనేనని పోలీసులు పేర్కొన్నారు. జూన్‌లో 20రోజులకు 14ప్రమాదాలు జరిగాయి. తిరుపతికి దిగే వాహనాలు20-40 కిలోమీటర్లు వేగంమించి వాహనాలను నడుపలేకుండా బారీకేడ్లు ఏర్పాటు కొంతవరకు ఉపయోగకరంగా మారింది.



# గోవిందరాజస్వామికి పుష్పయాగం

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం అత్యంత వేడుకగా జరిపించారు. ఆలయంలో గతనెలలో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత బ్రహ్మోత్సవాల్లోగానీ, నిత్యకైంకర్యాల్లోగానీ అర్చకుల పరిచారకుల వల్ల,అధికారులు, భక్తుల వల్ల తెలిసీతెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో గోవిందరాజస్వామి,శ్రీదేవిభూదేవి సమేతులకు ఉత్సవమూర్తులకు కొలువుదీర్చి మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి,రోజా, కలువల వంటి 12 రకాల సాంప్రదాయ పుష్పాలు,తులసి, మరువం,దవనం ,బిల్వం, పన్నీరాకు పత్రాలు మొత్తం కలిపి 3టన్నులతో స్వామిఅమ్మవార్ల పాదాలు స్పృశిస్తూ గోవిందా...గోవిందా అందరినీ చల్లగా చూడవయ్యా అంటూఅర్చకులు వేడుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి దాతలు పుష్పాలను విరాళంగా అందించారు.అంతకుముందు ఉదయం ఉత్సవమూర్తులకు విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఏపి శ్రీనివాసదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఓ శాంత, ఉద్యానవనం విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఏఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ మోహన్‌రావు, అర్చకులు పాల్గొన్నారు.

# శ్రీవాణిట్రస్ట్‌పై అవగాహన లేక ఆరోపణలు

## శ్రీవాణి విరాళాలపై ప్రతినెలా వివరాలు వెల్లడించాలి

## బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనం శ్రీవాణిట్రస్ట్‌పై రాజకీయంగా అవగాహనలేకనే ఆరోపణలు చేస్తున్నారని బిజెపి రాష్ట్రఅధికారప్రతినిధి, టిటిడి బోర్డు మాజీసభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్‌లో ఎలాంటి అవకతవకలు జరగడం లేదన్నారు. గతంలోనూ అనేక ఆరోపణలు చేశారని, పింక్‌డైమండ్, నేలమాళిగలు అంటూ అనవసరరాద్ధాంతం చేశారన్నారు. ఇవన్నీ తప్పుడు ఆరోపణలేనని ఖండించారు. అయితే భక్తుల్లో నెలకొన్న అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత



టిటిడి అధికారులపై ఉందని, శ్రీవాణి ట్రస్టుకు ఎన్ని వివరాలు వస్తున్నాయో ప్రతినెలా 1వతేదీన టిటిడి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. దూపదీప నైవేద్యాలు లేని ఆలయాలకు నిధులు ట్రస్టు ద్వారా కేటాయించి ఆలయాల్లో నిత్యకైంకర్యాలు జరిపించడంమంచిదన్నారు. అలాగే మత్స్యకార ప్రాంతాల్లోని 574 ఆలయాలకు శ్రీవాణి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమపథకాలతో ప్రజలుసంతోషం: ఎమ్మెల్యే గణబాబు

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమపథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని విశాఖ ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. ప్రజలు మళ్ళీ అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కడతారన్నారు. సోమవారం ఉద యం తిరుమలకు వచ్చిన ఎమ్మెల్యే గణబాబు విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు.టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# నాగార్జున స్నాతకోత్సవానికి గవర్నర్ ఆమోదం

## ఆగస్ట్‌లో నిర్వహణకు సన్నాహాలు

## ఇంజనీరింగ్‌లో డ్యుయల్ డిగ్రీ కోర్సులకు సెనేట్ ఆమోదం

## తక్షశిల ఐఏఎస్ అకాడమీతో యూజి సివిల్స్ కోర్సుకు అంగీకారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్26, ప్రభాతవార్త:** ఏఎన్‌యు 40వ స్నాతకోత్సవానికి ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ జస్టీస్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆమోదం లభించిందని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన 87వ అకడమిక్ సెనేట్‌లో పలు విద్యా విషయక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ




సోమవారం సెనేట్ సమావేశంలో మాట్లాడుతున్న విసి ప్రొఫెసర్ రాజశేఖర్, పక్కన రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ

సమావేశంలో వీసి మాట్లాడుతూ గడిచిన కొన్నేళ్ళ నుంచి వర్సిటీ దినదినప్రవర్థమానం చెందుతుందన్నారు. నూతన కోర్సుల ఏర్పాటు అందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో వర్సిటీ వేగంగా ముందుకుసాగుతుందన్నారు. విద్యా విషయక, పరిశోధన రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ ర్యాంకుల సాధన, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు వంటివి వర్సిటీకి దక్కాయన్నారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీ నిరంతర అభివృద్ధి సాధించిన గ్లోబల్ యూనివర్సిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. వర్సిటీ 40వ స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ సుముఖత వ్యక్తం చేశారన్నారు. బహుశా ఆగస్ట్ చివరి వారంలో స్నాతకోత్సవం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇంజనీరింగ్‌లో డ్యూయల్ డిగ్రీ, (బి.టెక్ ప్లస్ ఎం.టెక్)కు సెనేట్ ఆమోదం తెలిపింది. సెల్ఫ్ సపోర్టింగ్ విధానంలో ఈ కోర్సులు నిర్వహిస్తున్నట్లు వీసి పేర్కొన్నారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీతో వర్సిటీ చేసుకున్న ఎంఓయులో భాగంగా వర్సిటీతో కలిసి సంయుక్తంగా యూజి ప్లస్ సివిల్స్ ప్లస్ పిజి కోర్సులను నిర్వహించేందుకు సెనేట్ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం పూర్వ వీసి ఆచార్య బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ వర్సిటీలో తాను వీసిగా విధులు నిర్వహించిన సమయంలో ప్రతీ ఏటా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించేవారమని, కొన్నేళ్ళ గడిచాక అనివార్య కారణాలతో వ్యవస్థాపక దినోత్సవం జరుగటం లేదన్నారు. ఇక నుంచైనా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించాలని సూచించారు. దీనికి వీసి రాజశేఖర్ సాను కూలంగా స్పందించారు. ఈ సమావేశంలో మరొక పూర్వ వీసి వియన్నరావు, రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్‌బి.కరుణ, డీన్‌లు, ప్రిన్సిపాల్స్, సెనేట్ సభ్యులు, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

# తిరుమలలో తెలంగాణ సిరిసిల్ల వాసి అదృశ్యం



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శ నార్థమ్ కుటుంబంతో కలసి వచ్చిన తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల ప్రాంతానికి చెందిన ఓ భక్తుడు మంచినీళ్ళకోసం క్యూలైన్ నుంచి బయటకు వచ్చి ఆ తరువాత కనిపించకుండా పోయాడు. కుటుంబసభ్యులు తిరుమల,తిరుపతిలో ,సొంత ఊర్లో వెదికినా అతని ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులుతిరుమలకు చేరుకున్నారు. సిరిసిల్లకు చెందిన కసార్లదేవయ్య(54)కుటుంబంతోకలసి ఈనెల 20న తిరుమలకు వచ్చారు.కుటుంబంతో కలసి వెంకన్న దర్శనానికి సర్వదర్శనంలో క్యూలైన్లోకి వెళ్ళాడు. మధ్యలో మంచినీటి కోసం బయటకు వచ్చాడు. ఆ తరువాత అతను ఎంతకూ వీరిచెంతకు చేరుకోలేదు. గత వారం రోజులుగా తిరుమల,తిరుపతితోబాటు సిరిసిల్లలో వెదికినా ఆచూకీ లభ్యంకా లేదు. సోమవారం తిరుమలకుచేరుకుని కుమారుడు రాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఆచూకీతెలిస్తే 9030107059నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.




# డ్రగ్స్‌తో పట్టుబడితే క్రిమినల్ కేసులు

## పిడియాక్టు నమోదు

## మాదకద్రవ్యాల వ్యతిరేకదినోత్సవ ర్యాలీలో అధికారులు

**తిరుపతి,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నవయస్సులోనే మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగానికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ముఖ్యంగా కళాశాలల విద్యార్థులు, యువత బంగారు భవిష్యత్తుకు మాదకద్రవ్యాలు నిర్వీర్యంగా మారాయని తిరుపతి జిల్లా అధికారులు కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి అన్నారు. మాదకద్రవ్యాలు, డ్రగ్స్‌కలిగివున్నా, విక్రయించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, పిడియాక్టు నమోదుకు వెనుకడుగు వేయబోమని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి హెచ్చరించారు. యువత దేశానికి దిక్సూచి అని, జాగ్రత్త పడకపోతే మూల్యం చెల్లించకతప్పదన్నారు. యువత మేల్కొని లక్ష్మణరేఖను దాటవద్దని, జీవితాన్ని అంధకారంలోకి నెట్టొద్దని సూచించారు. చదువకునే వయస్సులో చదువుపైనే ధ్యాస పెట్టాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం తిరుపతినగరంలో కళాశాల విద్యార్థులు, పోలీసులు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం పిల్లలపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. ఎక్కడైనా మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# మృత్యుంజయునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.సోమవారం ఆలయంలో ప్రవేశించిన వెంటనే కుడివైపు మృత్యుంజయస్వామి నిలువెత్తు విగ్రహం ఉంది. ఇక్కడ ఎవరికైనా ఆరోగ్య సమస్య ఉంటే ఇక్కడ మృత్యుంజయ స్వామికి అభిషేకాలు నిర్వహించే వారు.అంతేకాక కరువు కాటకాల సమయంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని,పాడి పంటలు పండాలని మొక్కుకోవటం ఆనవాయితిగా ఉంది.ఈ నేపథ్యంలో సోమవారం ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు.



**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపు ష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శిం చుకున్నారు.ఆలయ అర్చకులునిరంజన స్వామి సారధ్యంలో షోడషాభిషేకాలు నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.కాగా ఏర్పాట్లను డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓ సతీష్‌మాలిక్ పర్యవేక్షించారు.

# పర్యావరణాన్ని, భూమిని రక్షించుకోవాలి

## ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 26, ప్రభాతవార్త :** సకల జీవరాశికి అవసరమైన పర్యావరణాన్ని భూమిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదని, అలాగే అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగించుకోవటం అవసరమేది గుర్తించి ప్రభుత్వం ఈమేరకు తగిన ప్రణాళికతో ప్రగతిపథంలో కొనసాగుతుందని రాష్ట్రప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో 30వ వార్డులో మూడు లక్షల నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను సోమవారం ఆయన కౌన్సిలర్ రోశయ్యతో కలిసి పరిశీలించారు. పట్టణ పరిధిలో దాదాపు రూ.16 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. కాగా 250 పండ్ల మొక్కలను జామియా మసీదు పెద్దలకు అందజేసి వాటిని నాటే కార కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ రూ.50 వేల వితరణతో కడియం నుండి 250 మామిడి, జామ మొక్కలను ఏర్పాటుచేశారు. బలుసుపాడు రోడ్‌లోని ఈద్‌గా ఆవరణలో ఈమొక్కలు నాటుతూ వీటి సంరక్షణ బాధ్యతను కూడా ముస్లిం పెద్దలు స్వీకరించాలని, ట్రీ గార్డులను ఏర్పాటు చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మొయిద్దీన్, జామియా మసీదు ప్రెసిడెంట్ షేక్ లీల్, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్, కమిటీసభ్యులు సయ్యద్‌అలీ, అల్లాభక్షు, రహంతుల్లా పాల్గొన్నారు.

**అడవి సత్తెమ్మతల్లికి ప్రత్యేక పూజలు, మొక్కుబడుల చెల్లింపు:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలోని కృష్ణానది ఆవలి ఒడ్డు ప్రాంతంలో పల్నాడు జిల్లా మాదిపాడు గ్రామ శివార్లలో వేంచేసివున్న అడవి సత్తెమ్మతల్లికి సామినేని విమలాభాను ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు విమలాభాను ప్రత్యేక పూజలుచేసి, మొక్కుబడుల చెల్లించారు. ఆషాడ మాసం తొలి ఆదివారం వారాహి మాత నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని పొంగళ్ళు సమర్పించి పూజాది అర్చనలతో ఆరాధించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, వైఎస్‌ఆర్‌సిపి మహిళా విభాగం ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.



డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంఎల్‌సీ సామినేని ఉదయభాను

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పోలవరం పూర్తి కావాలి: రామకృష్ణ

**పోలవరం, జూన్ 26 ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధిచెందాలంటే పోలవరం త్వరితగతి పూర్తి కావల్సి ఉందని సీపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు.సోమవారం పోలవరంలోని బాపుజీ కాలనీ వద్ద ప్రాజెక్టు నిర్వాసితులతో భారీగా ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడాతూ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఉపయోగపడే ప్రాజెక్టు అన్నారు.ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి సాగునీరు, తాగునీరు,విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలవరంను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వాసితులకు నిధులు కేటాయించే పరిస్థితి కానరావడం లేదన్నారు.ముఖ్యమంత్రి తన కేసులు,తమ్ముడు పై ఉన్న కేసులు మాత్రమే ఢిల్లీ వెళ్లి మోదీ ని ప్రాధేయపడుతున్నారని చెప్పారు.ఈ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని ఎద్దేవ చేశారు.ఆంధ్ర ప్రదేశ్ రాజదని అమరావత,లేదా విశాఖ చెప్పలేని పరిస్థితుల్లో ఇక్కడ ప్రజలు ఉన్నారని,అటు వంటి పరిస్థితి తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రిది అన్నారు.పోలవరం ప్రాజెక్టును 150 అడుగులు పెంచాలని,కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 130 అడుగులు మాత్రమే పరిమితం చేయ్యడానికి చూస్తున్నారన్నారు.అది అప్పుడు జాతీయ ప్రాజెక్టు అవ్వదని లిఫ్ట్ ఇరిగేషన్‌గా మారుతుం దన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిచూపు ఓటుకు నోటు ఎంత పంచాలి, వాలం టరీలను,గృహసారధులను,సచివాలయ సిబ్బందిని ఎలా ఉపయోగించుకోవాలన్నది మాత్రమే చూస్తున్నారు. నిర్వా సితుల గ్రామాలు ఖాళీచేసిననాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకుల అందరికి ప్యాకేజీ ఇవ్వలన్నారు.ఏ.పి కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సాగునీటికి ప్రాధన్యతను ఇచ్చామని తెలియజేశారు.2004 నుండి 2014 వరుకు జలయజ్ఞం లాంటివి పార్టీలకు అతీతంగా ఎన్నో నిధులు కేటాయించామన్నారు. రాష్ట్రంలో ప్రాజె క్టులు 20శాతం నుండి 80 శాతం వరుకు పూర్తి చేయడం జరిగిందన్నారు.పోలవరం ప్రాజెక్టుకు 30 వేల కోట్లు కేంద్రంకేటాయిస్తే నిర్వాసితుల సమస్యలు కూడా పూర్తి అవుతాయని చెప్పారు.పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్, ఎగువ కాపర్ డ్యాం,సీపిజీ,ఇసుక పనులు ,గైట్ బండ్ పాడైన పనులు మాత్రమే జరు గుతున్నాయని,అసలైన పనలు మాత్రం ఇంకా మొదలు పెట్టలేదన్నారు.వీటికే వేల కోట్లు కర్చు అయినట్లు ప్రభుత్వం చూపిస్తుందన్నారు.రాష్ట్ర మేధావుల ఫొరం కన్వీనర్ శాలసాని శ్రీనివాస్,చందా లిం గయ్య,ముప్పాళ్ళ నాగేశ్వర రావు, జి.వి సత్యన్నారయణ ముర్తి,ప్రభాకర్,బండి వెంకటేశ్వరరావు, మధు తదితరులు ఉన్నారు.




పోలవరం నిర్వాశితుల సమావేశంలో పాల్గొన్న నేతలు

# నిబంధనల ఉచ్చు: ధర్మకర్తల మండలి వర్గ పోరు

**శ్రీకాళహస్తి,జూన్ 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో' దర్శనాల వివాదాలు తారాస్థాయికి' చేరుకున్నాయి.ఓ వైపు నిబంధనల ఉచ్చు,మరో వైపు ధర్మకర్తల మండలిలో చోటు చేసుకున్న వర్గ పోరు ఇంకోక వైపు అధికారుల వత్తిడి, ఇంకోవైపు దళారుల ఇష్టారాజ్యం ఇలా రకరకాల వత్తిడితో గేట్లు వద్ద ఉన్న చిరుద్యోగులు సతమతమౌతున్నారు. ఏ సమయంలో ఎవరిని ఆపితే ఏమిటో? తమ ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో అనే సందిగ్దంలో సక్రమంగా పని చేయలేక పోతున్నారు.ఈ ఆగమ్యగోచరానికి కారణం ఆలయంలో' దళారుల దందా' పెరగటం. పిఆర్ఓ కార్యాలయం వద్ద లెక్కకు మించి ఎపిఆర్ఓలంటూ చలామణి అవటంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రతి ఒక్కరు టిక్కెట్టు కొనుగోలు చేయాలనే నిబంధన సోమవారం ఆలయంలో' వివాదాలు సృష్టించాయి'.

**ఎవరిని ఆపినా ఉద్యోగికి సంకటమే:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనాలు 'పలుకుబడికి' దాసోహం అన్నాయి. ఇక్కడ రాజకీయ పలుకుబడి కల్గిన దళారులు పిఆర్ఓ కార్యాలయం వద్ద తిష్టవేస్తున్నారు. వచ్చిన భక్తుల్ని విఐపిలుగా మార్చేస్తున్నారు.దేవాదాయశాఖ ఏమో ఎవరైనా టిక్కెట్లు కొనుగోలు చేయాలని ఆదేశిస్తున్నారు.అయితే ఈ నిబంధన ఇక్కడ అమలు జరగటం లేదు. ఇక్కడ ఒక్కొక్క ధర్మకర్తల మండలి సభ్యునికి పిఏ,పిఎస్‌లు, వారిచే దర్శనాలకు ఏర్పాటు చేసిన సభ్యులుంటున్నారు. వారు ఎవరినైనా తీసుకొస్తే ఆలీబాబా నలభై దొంగల సినిమాలా' గేట్లు తెరచుకోవాలి.లేకుంటే ఆ గేటు వద్ద ఉన్న ఉద్యోగి పని అయిపోయిందనిపిస్తుంది.ఇక ఇటీవల డ్రెస్ కోడ్‌ను ప్రవేశ పెట్టారు. ఇది మంచి కార్యక్రమం అని జనం ప్రసంశించారు. ఇక అంతరాలయ దర్శనానికి సంబంధించి నిబంధనలున్నాయి.కానీ ఏవీ అమలు జరగవు. ఎవరైనా ఉద్యోగి అమలు చేయటానికి ప్రయత్నిస్తే ఇక ఆతని ఉద్యోగం ఎక్కడ ఉంటుందో అంతుపట్టని స్థితి. ముఖ్యంగా ధర్మకర్తల మండలి సభ్యుల అనుచరులు తీసుకొచ్చే వారిని అడ్డుకుంటే ఆ ఉద్యోగి మానసిక వేదనకు గురికాక తప్పదు.ఇక చైర్మెన్ అనుచరులు కూడా మేము ఏమి తక్కువా? అని వ్యవహారిస్తున్నారు. వీరే కాకుండా ఇఓ పంపిన వారిని కూడా ఆపటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**ఎవరికి వారు విఐపిలే :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో టిక్కెట్లు కొనుగోలు చేసే భక్తులు మినహా 4వ గేటు నుంచి వచ్చే ప్రతి ఒక్కరు విఐపిలుగానే మారుతున్నారు. ఈ ఆలయంలో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ఓ వైపు బతుకుజీవనం కోసం రాజకీయ నాయకుల సిఫార్సులతో తిష్ట వేసిన దళారులు,మరో వైపు చైర్మెన్ చాంబర్, ఇంకొక వైపు ఇఓ ఛాంబర్, మరో వైపు ధర్మకర్తల మండలి అనుచరులు విఐపిలుగా మారుతున్నారు. దాంతో వ్యవస్థ అభాసుపాలౌతుంది. వచ్చిన భక్తులు నిలుదోపిడికి గురౌతున్నారు.మరి ఈ వ్యవస్థను ఎలా చక్కదిద్దుతారో ముక్కంటీశునికే ఎరుక.

27-6Pg4 :Layout 1 6/27/23 11:48 PM Page 1



వార్త

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్నిమించిన పేదరికం లేదు.

- హెచ్.డబ్ల్యు. ఆర్నాల్డ్

# బలపడిన దౌత్యబంధం!

ప్రధాని మోడీ ఈ యేడాదిలో వ్యూహాత్మకంగా నిర్వహించిన రెండుదేశాల పర్యటనల్లో అనుకున్న లక్ష్యాలు సాధించారు. భారత్‌కు అవసరమైన పెట్టుబడులు, వాణిజ్య ఒప్పందాలు, రక్షణరంగ సహకారం ఇటువంటి వాటితో పాటు ప్రవాసభారతీయులను అత్యధికంగా వేధిస్తున్న వీసా సమస్యలకు కూడా పరిష్కారం దొరికింది. అదే విధంగా తొలిసారి ఈజిప్టు పర్యటించిన ప్రధాని మోడీకి అత్యున్నత పురస్కారం కూడా వరించింది. ఇక్కడ కూడా రక్షణ, వాణిజ్యరంగాలతోపాటు వ్యవసాయం, విద్య, సాంస్కృతిక రంగాల్లో పరస్పర సహకారానికి బీజం వేసే విధంగా ఒప్పందాలు జరిగాయి. ప్రత్యేకించి దావూదీ బోహ్రాలు పునరుద్ధరిస్తున్న 11వ శతాబ్దంనాటి అల్‌హాకీమ్ మసీదును సందర్శించి మతపెద్దలను కలుసుకోవడం కూడా మోడీకి అటు దౌత్యపరంగాను, రాజకీయంగాను ఎంతో లబ్ధిచేకూరింది. భారత్‌లో మైనార్టీలు అణిచివేతకు గురవుతున్నారన్న విమర్శలకు ఈపర్యటనతో చెక్‌పెట్టినట్లయింది. విదేశీ పర్యటనలో ఏ దేశానికి వెళ్లినా ముందు ద్వైపాక్షిక భేటీ, వాణిజ్యం, రక్షణరంగం, విద్యా రంగాల్లో ఒప్పందాలు జరగడం సహజ పరిణామం. ఈసారి అటు భారత్‌తోపాటు జి7 దేశాలకు వెళ్లిన సందర్భంగా 14 ద్వీపకల్పదేశాలతో జరిగిన సదస్సుకు మోడీ హాజరు కావడం రాక్‌స్టార్‌గా ఆదేశాలు అభివర్ణించడం వంటివి చూస్తే స్వదేశం కంటే విదేశాల్లో ఇపుడు మోడీ ప్రతిష్ట అత్యున్నత శిఖరాలకు చేరినట్లయింది. ఇక అమెరికా పర్యటన పరంగాచూస్తే ప్రధాని మోడీ బిలియన్లకొద్దీ డాలర్ల ఒప్పందాలు చేసుకోగలిగారు. మోడీ కోరిందే తడవుగా పారిశ్రామికవేత్తలు కూడా భారత్‌లో పెట్టుబడులు పెడతామని, పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు ముందుకువచ్చారు. విదేశీకరెన్సీ ఖజానా పెరిగేందుకు పెట్టుబడులు అవసరమే. దేశ ఆర్థికవృద్ధికి పారిశ్రామిక ఉత్పత్తిరంగం కూడా కీలకమే. స్థూల జాతీయోత్పత్తిలో గణనీయంగా వృద్ధిని సాధించాలంటే పెట్టుబడులు, ఉత్పత్తి, సేవలరంగం మరింత వృద్ధిలోకి రావాలి. వీటితోపాటు అగ్రరాజ్యం అమెరికాతో సంబంధాలు పెంచుకోవడం అంటే మాటలు కాదు. ఇప్పటి వరకూ వ్యూహాత్మక మైత్రీబంధమే అంటూ వచ్చిన రెండుదేశాలు ఇపుడు దౌత్యబంధాన్ని మరింత పటిష్టం చేసుకున్నాయి. మోడీ పర్యటనతో బైడెన్‌కు కూడా రాజకీయంగా లబ్ధిచేకూరింది. 33.68 కోట్ల అమెరికా జనాభాలో సుమారు నాలుగుకోట్లమందికిపైగా ఉన్నారు. వివిధ సంఘాలతో వీరంతా పటిష్టంగా ఉన్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో వీరి ఓటుబ్యాంకు కూడా అక్కడి అధ్యక్ష అభ్యర్థులకు కీలకం అవుతుంది. గతంలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ హయాంలో హూస్టన్‌లో నిర్వహించిన హౌడీమోడీ రాజకీయంగా ఎంతో ప్రభావితం చేసింది. ఇపుడు భారత ప్రధాని పర్యటనతో ఇటు బైడెన్ అటు డెమొక్రాట్లకు సైతం ఎంతోమేలు చేస్తుందని రాజకీయ పండితుల అంచనాలు. దీనికితోడు మోడీ తన పర్యటనలో స్వామికార్యం కూడా నెరవేర్చుకోగలిగారు. రక్షణరంగంలోను, ఇతర వాణిజ్యరంగాల్లోను కీలకమైన పెట్టుబడులను రప్పించుకోగలిగారు. భారత్‌లోను అటు అమెరికాలోను దౌత్యకార్యాలయాల సంఖ్యను పెంచేవిధంగా బైడెన్‌ను ఒప్పించారు. ఇరువురి ద్వైపాక్షిక చర్చల్లో రక్షణ,వాణిజ్య రంగాల్లో పరస్పర సహకార అంశాలే ఎక్కువ కనిపించాయి. హెచ్‌వన్‌బి వీసాకోసం అభ్యర్థుల ఎదురుచూపులకు ఇక తెరపడుతోంది. ఈ కేటగిరి వీసాల జారీలో సడలింపులు తెచ్చేందుకు బైడెన్‌సర్కారు ఆమోద ముద్రవేయడంతో మోడీ పర్యటన ప్రధాన అజెండా పూర్తిగా ఫలవంతం అయిందనేచెప్పాలి. మోడీ పర్యటనలో ఉక్రెయిన్ యుద్ధప్రస్తావన ఎక్కడా రాలేదుకానీ పరోక్ష ప్రస్తావన వచ్చింది. శాంతియుతంగాను, చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలనే ధోరణి కనిపించింది. ఉభయ సభలనుద్దేశించి ప్రధానిచేసిన ప్రసంగం ప్రపంచ దేశాలను ఆకట్టుకుంది. ప్రజాస్వామ్య పునాదులపై ఏర్పడిన రెండు పెద్దదేశాలు ఇపుడు భావితరానికి దిక్సూచిగా మారుతున్నాయని ఆయన ప్రసంగంలో స్పష్టం చేసారు. భారతీయులు ప్రపంచంలో ఎక్కడఉన్నా మెరికల్లాంటి వారని, ఎక్కడఉన్నా రాణిస్తారని పేర్కొన్నారు. అన్నింటి కంటే ఆసక్తికరమైన అంశం ఏమిటంటే మోడీ సంతకం చేసిన ప్రసంగ పాఠం కోసం స్పీకర్ కెవిన్‌మెక్కార్తితోసహా సభ్యులు పోటీపడ్డారంటే ప్రధానికి ఉన్న ఆకర్షణ ఆదరణను అద్దంపడుతున్నదనే చెప్పాలి. అలాగే శ్వేతసౌధంలో మీడియా అడిగిన ప్రశ్నలకు వ్యూహాత్మకంగా సమాధానాలిచ్చారు. అమెరికా సెనేటర్లు మోడీపై కొన్ని ప్రశ్నలు సంధించాలని అధ్యక్షుడు బైడెన్‌పై ఒత్తిడిని కూడా తెచ్చారు. మైనార్టీ స్వేచ్ఛపైనే ఏకైక ప్రశ్నవస్తే ఒకే ఒక్క వాక్యంలో అంటే సబ్‌కాసాత్, సబ్‌కావికాస్, సబ్‌కా విశ్వాస్ అనిచెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక భారత ప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకుని జరిపిన అమెరికా పర్యటన ఫలప్రదం కావడంతోపాటు మోడీప్రతిష్టకూడా దశదిశలా ఇనుమడింప చేసింది. రానున్న అధ్యక్ష ఎన్నికల కోసం అయినా, మరే ఇతర వాణిజ్య ప్రయోజనాల కోసం అయినా కానీ భారత ప్రధానులకు గతంలో ఎన్నడూ లభించనంత ప్రాధాన్యత ఈసారి అమెరికాపాలకులు భారత ప్రధానిపై చూపిం చారు. ఆసియా పసిఫిక్‌ప్రాంత భద్రత ఒకటి కాగా చైనా దూకుడును కట్టడిచేసేందుకు క్వాడ్‌కూటమిలో కీలకంగా భారత్ పనిచేయడం మరోటి. వీటన్నింటికంటే వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికలు కూడా మోడీ పర్యటనతో డెమొక్రాట్లకు మేలుచేస్తాయన్న భావనతోనే మోడీ అమెరికాపర్యటనకు విపరీతప్రాచుర్యం లభించిందని భావించడంలో ఎలాంటి సందేహంలేదు.

మతం మానవుని కోసమే కాని, మానవుడు మతం కోసం కాదు.



అంబేద్కర్

ప్రతి మతం చెబుతుంది తన మీద తనకు నమ్మకం లేనివాడే నాస్తికుడు అని.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ప్రజాస్వామ్యం అపహాస్యం!

గుంటూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో వైకాపా నియమించుకున్న కిరాయి బృందం ఐపాక్‌లో పాల్గొనడం దుర్మార్గం. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. అలాగే పలు పురపాలక సంఘాల సర్వసభ్య సమావేశాల్లో సభ్యుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పోలీసుల జులుం ప్రదర్శిస్తున్నారు.నందిగామ పురపాలక సంఘంసమావేశంలో అసలు ఛైర్‌పర్సన్‌కే ఏమాత్రం గౌరవం ఇవ్వకుండా కమిషనర్ నిరంకుశంగా సమావేశం నిర్వహించిన తీరు అసమంజసం, అభ్యంతరకరం.ఈపోకడలు రాష్ట్రంలోఅరాచకపాలనకు అద్దంపడుతున్నాయి.ప్రతిపక్షాలుఈ తప్పుడువిధానాలపై రాజకీయ న్యాయ పోరాటం చేయాలి.రాష్ట్ర గవర్నర్ తగుచర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

### అభివృద్ధి అంటే ధరలు పెంచడమేనా?

రైతులు పండించిన పంటలు వడగళ్ల వానతో నష్టం జరిగితే మేమున్నామని ముందుకు వచ్చి గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనప్పుడు పప్పు దినుసులు వేరుశనగనూనె మొదలైన నిత్యావసర వస్తువుల ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తి తగ్గి దిగుబడి లేకుండాపోయినప్పుడే వాటికి ధరలు పెరుగుతాయి. అటువంటి సమయంలో అవసరమైన నిత్యావసర పంటలను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదు. పాలకులకు ఆర్థికశాస్త్రం తెలియదా! అభివృద్ధి పేర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే తెలుసు. ప్రజలు పన్నులు కడుతున్నప్పుడు అడిగే హక్కు ఉంటుంది. కావున ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాలి అని సామాన్య మానవుడు కోరుకుంటున్నాడు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### పార్టీలు మారే వారిని ప్రోత్సహించవద్దు!

రానున్న ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి 30స్థానాల్లో గెలిచినా చక్రం తిప్పవచ్చన్న సలహాలు జనసేన అధినేతకు కొంతమంది ఇస్తున్నారు.అయితే ఆ గెలిచిన 30మంది ప్రలోభాలకు లొంగరన్న గ్యారంటీ కూడా లేదు. అలాగే సభలకు వచ్చే వారంతా ఓటు వేయరన్న విషయం జనసేన అధినేత గుర్తించారు. పార్టీ బలోపేతంకావాలన్నా, ప్రజావిశ్వాసం చూరగొనాలన్నా ఫిరాయింపుదారులనుప్రోత్సహించకూడదు.ఇతరపార్టీల్లో అవకాశం లేక అదృష్టాన్ని పరీక్షించుకోవడం వచ్చేవారిని చేరదీస్తే మొదలుకే మోసం వస్తుంది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా బలంలేని వాస్తవ పరిస్థితుల్లో సర్దుబాట్లు తప్పనిసరి. దీర్ఘకాల ప్రయోజనాల కోసం ఇప్పుడు త్యాగం చేయక తప్పదు.

-ఉప్పలపాటిరాజా, ఏలూరుజిల్లా

### రైతుకు దళారీ పోటు

రైతు పొలంలో విత్తు వేసినప్పటినుంచి పంట చేతికి వచ్చేవరకు ఆరుగాలం కష్టపడి తీరా పంట చేతికి వచ్చే సరికి దళారుల బెడద ఎక్కువ అవుతోంది. రైతు పంటను అమ్మడానికి వెళ్తే దళారులు అంతా కుమ్మకై పంటకు ధర లేకుండా చేస్తున్నారు. దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతు కుటుంబంలో ఉన్న అందరూ పంట మీద ఆధారపడి కష్టపడి పనిచేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. కానీ దళారీలు మాత్రం రైతు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దళారీ వ్యవస్థను రద్దు చేసి రైతులు పండించిన పంటకు ప్రభుత్వమే మద్దతు ధరను కల్పించి కొనుగోలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలి.

-జాకీర్ మురవని, కర్నూల్

### కోర్టు ఆదేశాలకు విలువ లేదు!

రాష్ట్ర హైకోర్టు తమ వద్దకు విచారణకు వచ్చిన పిటిషన్‌లపై సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు రోజూ ఆదేశాలు జారీ చేయడం చూస్తున్నాం. అయితే ఆ ఆదేశాలను అధికారులు అమలు చేయడం లేదు సరికదా. కోర్టులో తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ఉదాహరణకు ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు తొలగింపు, అసలు తొలగించకుండా తొలగించినట్లు తప్పుడు సమాచారం ఇవ్వడమే కాకుండా ఇప్పటికీ ఆ రంగులు వేసేకార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతున్నది. అలాగే కోర్టుకు హాజరు కావడంలో కూడామోసపూరితంగా వ్యవహరిస్తున్నారు. విచారణకు రాకుండా ఆరోగ్యం సరిగాలేదని చెప్పి ఇతర కార్యక్రమాలకు హాజరైన వైనం జడ్జిగారే పట్టుకున్న వైనం చూశాం. కోర్టుకు చెవులే కానీ కళ్లు ఉండవన్న నానుడిని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మరోసారి తమ చర్యల ద్వారా ధృవపరిచారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్యాకింగ్‌లపై ధరలు సక్రమంగా ముద్రించాలి

నేడు కొందరు ఉత్పత్తిదారులు తమ సరుకును మార్కెట్‌లోకి విడుదల చేసేముందు వాటి ప్యాకింగులపై ధరలు, గడువు తేదీలను సక్రమంగా ముద్రించడంలేదు. ముఖ్యమైన ఈ సమాచారాన్ని కొందరు కావాలనే చీమ తలకాయ అంత సూక్ష్మరూపంలో కళ్లకు కనిపించని విధంగా ముద్రిస్తూ తెలియని విషయాలను మాత్రం తాటికాయ సైజులో ముద్రిస్తారు. దీని వలన ఒక్కోసారి కొనుగోలు దారులు సరిగా చూసుకోకుండా, స్థానిక విక్రేతల నుండి పాత స్టాకును తీసుకోవటమో, వాటికి అధిక ధరలు చెల్లించటమో జరుగుతుంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఉమ్మడి పౌరస్మృతి- భారతీయత భావం

**ఉమ్మడి పౌరస్మృతివల్ల కలిగేప్రయోజనాల్లో ప్రధానంగా కులం,మతం, వర్గం, స్త్రీ,పురుష లింగ భేదాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ సమానహోదా లభిస్తుంది. చట్టప్రకారం ఆడ,మగ ఇద్దరూ సమానమేననే లింగసమానత్వం సాధించొచ్చు. క్రిమినల్,సివిల్ చట్టాలన్నీ అందరికీ సమానమవుతాయి. ప్రస్తుతం ఉన్న పర్సనల్ చట్టాలను సంస్కరించాల్సిన పనిలేదు.బహుభార్యత్వం నేరమవుతుంది. అన్నిమతాల్లో చిన్న కుటుంబం తప్పనిసరి చేసే అవకాశం కలుగుతుంది. దేశసమగ్రతని సాధించేందుకు వీలువుతుంది.జాతీయతపట్ల భ్రమలు తొలగిపోయి భారతీయత భావం పెంపొందుతుంది.**



ప్రొఫెసర్ (డాక్టర్) ఎన్.వెంకటేశ్వర్లు

యూనిఫామ్ సివిల్ కోడ్ (ఉమ్మడి పౌర స్మృతి) ఇప్పుడు దీనిపై వాడివేడి చర్చ జరుగుతోంది. వివాహం,విడాకులు, దత్తత, వారసత్వం వంటి వ్యక్తిగత విషయాలలో దేశ పౌరులందరికీ వర్తించే ఒకే చట్టాన్ని యూనిఫామ్ సివిల్ కోడ్ సూచిస్తుంది. ప్రస్తుతం మత ప్రాతిపదికన వివిధ కమ్యూనిటీలకు వేర్వేరు పర్సనల్ లా(వ్యక్తిగత చట్టాలు)అమల్లో ఉన్నాయి. మతం, లింగం, కులం మొదలైన వాటితో సంబంధం లేకుండా పౌరులందరికీ వర్తించే చట్టాలను ప్రవేశపెట్టాలనేది యూనిఫామ్ సివిల్ కోడ్ లక్ష్యం. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై అభిప్రాయాలను కోరుతూ 22వ లా కమిషన్ ఆఫ్ ఇండియా జూన్ 14న నోటీసు జారీ చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై ప్రజలు, గుర్తింపు పొందిన మత సంస్థల అభిప్రాయాలను కమిషన్ ఆహ్వానించింది. 'యూనిఫామ్ సివిల్ కోడ్‌పై సంప్రదింపులు జరపాలని 2018 ఆగస్టులో 21వ లా కమిషన్ చేసిన సూచనల మేరకు ఇప్పుడు ఆ ప్రక్రియను ప్రారంభించాం' అని జస్టిస్ రితురాజ్ అవస్తీ అధ్యక్షత వహిస్తున్న 22వ లా కమిషన్ తెలిపింది. జూన్ 30లోపు ప్రజలు యూనిఫామ్ సివిల్ కోడ్‌కు సంబంధించి తమ అభిప్రాయాలను సమర్పించాలి. లాకమిషన్ వెబ్‌సైట్‌కు లేదా మెంబర్ సెక్రటరీకి ఈమెయిల్ ద్వారా అభిప్రాయాలను సమర్పించవచ్చు. దేశంలోని పౌరులందరినీ సంరక్షించడానికి ఒకే విధమైన సివిల్ కోడ్ ద్వారా దేశం ప్రయత్నిస్తుంది అని భారత రాజ్యాంగం అధ్యాయం-4లోని ఆర్టికల్ 44 చెబుతోంది. దేశంలో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేస్తామని బిజెపి 1998,2019 ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లును నారాయణ్ లాల్ పంచారియా 2019 నవంబర్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్షాల వ్యతిరేకతతో దానిని విరమించుకున్నారు. కిరోడిలాల్ మీనా ఈ బిల్లును 2020 మార్చిలో మళ్లీ తీసుకొచ్చారు.కానీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టలేదు. దేశంలోని వివిధకుటుంబ చట్టాల్లోని కొన్ని పద్ధతులు మహిళల పట్ల వివక్ష చూపేలా ఉన్నాయని, వాటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని 2018 నాటి లా కమిషన్ చర్చల్లో అభిప్రాయం వ్యక్తమైంది. వివాహం, విడాకులు, దత్తత, వారసత్వానికి సంబంధించిన చట్టాల్లో సమానత్వం కోరుతూ సుప్రీంకోర్టు వద్ద చాలా పిటిషన్లు పెండింగ్‌లోఉన్నాయి. 1985లో షాబానో కేసులో ముస్లిం మహిళల విడాకుల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు 'చట్టం ముందు అందరూ సమానమే. యూనిఫామ్ సివిల్ కోడ్ రూపురేఖలను పార్లమెంట్ వివరించాలి' అని పేర్కొంది. 2015లో ఏబీసీ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఢిల్లీ కేసులో హిందూ అవివాహిత స్త్రీలు తమ బిడ్డకు 'సహజ సంరక్షకులు' అని, క్రైస్తవ చట్టాల ప్రకారం క్రైస్తవ స్త్రీలు తమ సొంత పిల్లలకు 'సహజ సంరక్షకులుగా' గుర్తించబడ్డారని సుప్రీంకోర్టు తెలిపింది. దీంతో యూనిఫామ్ సివిల్ కోడ్ అర్థం లేని రాజ్యాంగ నిరీక్షణగా మిగిలిపోయింది' అని సుప్రీంకోర్టు పేర్కొంది. లింగ సమానత్వాన్ని నిర్ధారించడానికి 2020లో హిందూ వారసత్వ చట్టం వచ్చింది. ఇందులో స్త్రీలకు ఆస్తిని వారసత్వంగా పొందే హక్కు,పూర్వీకుల ఆస్తిలో సమాన హక్కులు ఉన్నాయి. దేశంలో ఏకరీతి కుటుంబ చట్టాలను అమల్లోకి తేవాలని అలహాబాద్ హైకోర్టు 2021లో పార్లమెంట్‌ను కోరింది. దేశ పౌరులకు వేర్వేరు వివాహ చట్టాలు అడ్డంకులు సృష్టించకుండా, మతమార్పిడి, మతాంతర వివాహం ద్వారా చట్టాల నుంచి తప్పించుకోకుండా యూనిఫామ్ సివిల్ కోడ్ ఉండాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఇస్లామిక్ చట్టాలు అనుమతిస్తున్న తక్షణ విడాకులు (తలాక్-ఎ-బైన్), కాంట్రాక్ట్ వివాహం (ముటా), విడాకుల విషయంలో మరో వ్యక్తితో స్వల్పకాలిక వివాహం(నికాహ్ హలాలా) వంటి వివక్ష పూరిత విధానాలకు వ్యతిరేకంగా ముస్లిం మహిళలు ఎన్నో




పిటిషన్లు దాఖలు చేశారు.సిక్కుల వివాహ చట్టాలు1909 ఆనంద్ వివాహ చట్టం కింద కవర్ అయ్యాయి. అయితే విడాకుల కోసం వారికి నిబంధనలు లేకపోవడంతో సిక్కుల విడాకులకు హిందూ వివాహ చట్టాలనే అమలు చేస్తున్నారు. ప్రస్తుతం వివాహానికి సమానంగా కోర్టులు గుర్తిస్తున్న సహజీవనం కేసులు పెరగడంతో చట్ట విరుద్ధమైన పిల్లల వారసత్వ హక్కులను కూడా గుర్తించాలని 2008లో లా కమిషన్ సిపారసు చేసింది. హిందువుల్లో వారసత్వ చట్టాల సంస్కరణలు చేయాలని సూచించింది. మహిళల స్వీయ ఆర్జిత ఆస్తి సమస్యను కూడా ప్రస్తావించింది. పార్సీలతో సహా వివిధ మతాలమధ్య వారసత్వ చట్టాలను క్రమబద్ధీకరించాలని చెప్పింది. అయితే మార్పుల ప్రతిపాదనలపై అప్పట్లో మత సంఘాల నుంచి వ్యతిరేకత రావడంతో చట్టానికి సవరణలు సాధ్యం కాలేదు.దత్తత చటాలు ఒక్కోమతంలో ఒక్కోలా ఉంటాయి.పార్సీలను తీసుకుంటే... వారు కుమార్తెల దత్తతను గుర్తించరు. దత్తపుత్రుడికి అంత్యక్రియలు చేసే హక్కు మాత్రమే కల్పిస్తారు. జోరాస్ట్రియన్ల పద్ధతి ప్రకారం వారసత్వం,నిర్వహణ ఇతర హక్కులు లేవు. దత్తత చట్టాన్ని మార్చాలన్న ప్రతిపాదనలకు ఆ సంఘం నుంచి వ్యతిరేకత ఎదురైంది. మైనర్ల సంరక్షకుల విషయంలోనూ వివిధ కమ్యూనిటీల్లో తేడాలు ఉన్నాయి. మరణించిన పురుషులు, మరణించిన మహిళల వారసుల మధ్య వివక్షను తొలగించడానికి హిందూ వారసత్వ చట్టాన్ని మార్చాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.మహిళలకు ఆస్తి హక్కు విషయంలో వివిధ మతాల్లోని వివిధ కమ్యూనిటీల్లోనూ భారీ వ్యత్యాసాలను లా కమిషన్ గుర్తించింది. షెడ్యూల్ తెగల సంస్కృతికి పద్ధతులకు ప్రత్యేక రక్షణ కల్పించారు. ఉదాహరణకు మేఘాలయాలోని కొన్ని తెగలు మాతృసామ్యాన్ని అనుసరిస్తారు. అంటే వారు స్త్రీల వంశాన్ని అనుసరిస్తారు. చిన్న కుమార్తె ద్వారా ఆస్తి సంక్రమిస్తుంది. గారో తెగల్లో అల్లుడు తన భార్య తల్లిదండ్రులతో నివసించడానికి ఇల్లరికం వస్తాడు. నాగాల్లోని కొన్ని తెగల్లో మహిళలకు ఆస్తిని వారసత్వంగా పొందే హక్కు లేదు. తెగ బయటి వారిని పెళ్లి చేసుకునేందుకు అనుమతించరు. యూనిఫామ్ సివిల్ కోడ్‌ను రూపొందించేటప్పుడు సాంస్కృతిక పద్ధతుల్లోని ఈ వ్యత్యాసాలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. మతంతో సంబంధం లేని పౌరసత్వ చట్టంగా పేర్కొనే యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేయాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) స్పందించాలని 2022మార్చిలో సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి తెలిపింది. కాగా, గోవా మాదిరిగా ఇతర రాష్ట్రాల్లో కూడా యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయవచ్చునని, గోవా సివిల్ కోడ్‌ను ఇతర రాష్ట్రాలు అనుసరించగల నమూనాగా గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ పేర్కొన్నారు. 1867లో పోర్చుగల్ పోర్చుగీస్ సివిల్ కోడ్‌ను అమలుల్లోకి తెచ్చింది. 1869లో పోర్చుగల్‌లోని విదేశీ ప్రావిన్సులకు(గోవాతో సహా) విస్తరించింది. సివిల్ అథారిటీ ముందు వివాహాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని చట్టం చెబుతుంది. భార్య సమాన వారసురాలు అని, విడాకుల విషయంలో ఆమె భర్తద్వారా సంక్రమించిన వాటితో సహ సాధారణ ఆస్తులలో సగానికి హక్కు ఉంటుందని పేర్కొంటుంది. గోవాలోని పోర్చుగీసు సివిల్ కోడ్ గోవా,డామన్ అండ్‌దయ్యూ అడ్మినిస్ట్రేషన్ యాక్ట్,1962లోని సెక్షన్ 5(1) ప్రకారం భారతదేశంలో కొనసాగింది. గోవా డిసెంబర్ 19,1961న విముక్తి పొందింది. గోవా,డామన్ అండ్ దయ్యూ లేదా దానిలోని ఏదైనా భాగం సమర్థ శాసనసభ లేదా ఇతర సమర్థ అధికారం ద్వారా సవరించే వరకు లేదా రద్దు చేసే వరకు అక్కడ అమలులో ఉంటుంది.దేశంలో ప్రజాచట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూవివాహ, వారసత్వ చట్టాలు,షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. ఉమ్మడి పౌర సంస్కృతి(యుసిసి)లో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దీంతో చాలాకాలంగా దేశంలో మెజారిటీ అయిన హిందువులు,మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫాం సివిల్ కోడ్‌ను వ్యతిరేకిస్తూ వచ్చారు.ఇప్పుడుమళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలవడంతో ముస్లింల షరి యా చట్టాలకు కౌంటర్‌గానే యూనిఫాం సివిల్ కోడ్ తెస్తున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ వచ్చేదాకా దేశంలోని లింగ సమానత్వం సాధ్యంకాదనే వాదనలున్నాయి. ఉమ్మడి పౌరస్మృతివల్ల కలిగే ప్రయోజనాల్లో ప్రధానంగా కులం,మతం, వర్గం, స్త్రీ, పురుష లింగ భేదాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ సమానహోదా లభిస్తుంది. చట్టప్రకారం ఆడ,మగ ఇద్దరూ సమానమేననే లింగసమానత్వం సాధించొచ్చు. క్రిమినల్,సివిల్ చట్టాలన్నీ అందరికీ సమానమవుతాయి. ప్రస్తుతం ఉన్న పర్సనల్ చట్టాలను సంస్కరించాల్సిన పనిలేదు.బహుభార్యత్వం నేరమవుతుంది. అన్నిమతాల్లో చిన్న కుటుంబం తప్పనిసరి చేసే అవకాశం కలుగుతుంది. దేశసమగ్రతని సాధించేందుకు వీలువుతుంది. జాతీయత పట్ల భ్రమలు తొలగిపోయి భారతీయత భావం పెంపొందుతుంది. ●

**(రచయిత: న్యాయ కళాశాల అధిపతి, ఓయు)**

# తిరోగమనంలో భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ!

డా.కోలాహలం రామ్ కిశోర్

బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రభుత్వ పాలసీల రూపకల్పనలోనూ, వాటి నిర్వహణ సామర్థ్యాల్లోనూ అనేక లోపాలు ప్రతి సంవత్సరం ఏదో రూపంలో తలెత్తుతూనే ఉన్నాయి. అయినా కేంద్రప్రభుత్వం ప్రతిసారీ తన నిర్లక్ష్యవైఖరినే ప్రదర్శిస్తుంది. ముఖ్యంగా గత కొద్ది నెలలుగా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా పాలసీలో అనుసరిస్తున్న ద్రవ్య విధానం ఆర్థిక వ్యవస్థకు చేటు తెచ్చేలా ఉంది. అనేక వ్యవస్థాపరమైన లోపాలను విచక్షణారహితంగా అమలు చేస్తుంది. ఇదే అభిప్రాయాన్ని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీసభ్యుడు జయంత్ శర్మ తన ఆందోళనను వ్యక్తపరుస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నెల ఆరంభంలో జరిగిన ఎంపిసి సమావేశం మినిట్స్‌లో వడ్డీరేట్ల పెంపుపై సభ్యుల మధ్య విభేదాలు పొడచూపినట్లుగా తెలుస్తుంది. యేడాదికాలంగా జరిగిన పెంపు ప్రక్రియలో 'రేపోరేటు' నాలుగు శాతం నుండి 6.5 శాతానికి చేరింది. ద్రవ్యవిధానం వాస్తవానికి దూరం జరిగిపోతున్నదంటూ జయంత్‌వర్మ తాజా సమావేశంలో విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆర్థిక అభివృద్ధి అంచనాలకంటే తక్కువగా ఉంటుందన్నారు. ఐఐయం అహ్మదాబాద్‌లో ప్రొఫెసర్ అయిన జయంత్ వర్మ కేంద్ర ఎంపిసిలో నియమించిన ముగ్గురు నామినీ సభ్యుల్లో ఒకరు. అలాగే గడిచిన ఈ తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం 15 లక్షల కోట్ల రూపాయలను 'రైట్ అఫ్' చేసి ఎగవేతదారులకు మేలు చేసింది.అంతేకాక ఉద్దేశపూర్వకంగా రుణాలనూ, వడ్డీలను కూడా ఎగొట్టిన వారికి మళ్లీరుణాలు ఇచ్చేందుకు కూడా రిజర్వుబ్యాంకు సిద్ధపడింది. రాజీ పరిష్కారం పేరిట ఈ ప్రక్రియకు తలుపుల్ని బార్లా తెరిచింది. ఈ అనాలోచిత చర్యపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈక్రమంలో ఉద్దేశపూర్వకంగా ఎగవేతకు పాల్పడిన వారు ఎంతమంది ఉన్నారు అన్న చర్చ పెద్దఎత్తున జరుగుతోంది. 2022 డిసెంబరు నాటికి దేశ




వ్యాప్తంగా ఉద్దేశపూర్వకంగా ఎగవేతదారుల సంఖ్య 16,044గా ఉన్నట్లు బ్యాంకు నివేదికనుబట్టి తెలుస్తుంది. రూ. 3,46,479 కోట్లరుణాలను ఎగగొట్టినట్లు సమాచారం. 85 శాతం రుణాలను (రూ.2.92 లక్షల కోట్లు) ప్రభుత్వ బ్యాంకుల నుంచి తీసుకున్నట్లుగా తెలుస్తుంది. ఇంకా ఎగవేతదారుల వివరాలలోకి పోతే ఎస్‌బిఐలో ఎగవేతదారులు 1,881, ఎగవేసిన సొమ్ము (రూ. 79,227 కోట్లు) పీయన్బి2,143 (రూ.38,333కోట్లు) యూనియన్ బ్యాంకు 1,747 (రూ. 35,561 కోట్లు) బ్యాంక్ ఆఫ్ బరోడా 2,203 (రూ.23,879 కోట్లు), ఐడిబిఐ 335 (రూ. 23,601కోట్లు) అలాగే ప్రైవేట్ బ్యాంకులను కూడా పరిశీలిస్తే ఐసిఐసిఐ 59 (రూ.2,136 కోట్లు) యాక్సిస్ బ్యాంకు 607 (రూ.2,005 కోట్లు) హెచ్.డిఎఫ్‌సి 49 (రూ.505 కోట్లు) అలాగే ఆరు ప్రభుత్వరంగ బ్యాంకులకు ఛైర్మన్ల నియామకాల్లో కూడా నిర్లక్ష్యమే. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు చెందిన లక్షల కోట్ల రూపాయల రుణాలను వడ్డీలనూ కూడా రైటాఫ్ చేస్తూ బ్యాంకింగ్ వ్యవస్థను కుప్పకూలిచే దుస్థితికి తీసుకొచ్చిన కేంద్రంలోని ప్రభుత్వం అత్యున్నత పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వరంగ బ్యాంకులను నీరుగార్చేందుకు కుట్రకు ఒడిగట్టింది. దేశంలో మొత్తం 11 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఆరు బ్యాంకులకు, గత కొన్నేళ్లుగా ఛైర్‌పర్సన్లు లేనేలేరు. ఈ జాబితాలో యూకో బ్యాంకు (8 ఏళ్లుగా ఖాళీగా ఉంది) అలాగే బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (7 ఏళ్లు),బ్యాంక్ ఆఫ్ ఇండియా (3ఏళ్లు) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (3ఏళ్లు) ఇండియన్ బ్యాంకు (3ఏళ్లు) అలాగే సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (2ఏళ్లు) మొదలైనవి ఉన్నాయి. ఇలా ఇన్నిసంవత్సరాలుగా బ్యాంకులో ఛైర్మన్లు పోస్టులను ఖాళీగా ఉన్నా ప్రభుత్వం నింపడం లేదు. ఇప్పటికే నోట్లరద్దు ప్రక్రియతో మన ఆర్థికవ్యవస్థ సతమతమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మన ఆర్థికవ్యవస్థకు గుండెకాయలాంటి బ్యాంకింగ్‌వ్యవస్థ ఇన్ని అంతర్గత వ్యవస్థాపరమైన లోపాలు, నిర్వహణలోపాలు వుంటే దేశ ద్రవ్యవ్యవస్థ భవిష్యత్తులో ఏమికానుందో ఇటీవల విదేశీ బ్యాంకులు వ్యవస్థాపర లోపాలతో దివాలా తీసిన అనుభవాల నుండి కూడా మనం గుణపాఠం నేర్చుకోకుంటే ఎలా?●

# అమెరికా నాటోని ప్రోత్సహిస్తుందా?

డాక్టర్ కె. ఆసయ్య,ఐఐఎస్

నేటి అంతర్జాతీయ వ్యవహారాల నియంత్రణ అంతా ఏకైక అగ్రరాజ్యం చుట్టు తిరుగుతున్నాయి. ప్రపంచ వ్యవహారాలను చక్కబెట్టడంలో ఐక్యరాజ్యసమితి నిర్వీర్యమైంది. ఎందుకంటే ఏ విషయాన్ని అయినా పరిష్కరించాలంటే భద్రతా మండలి ముందుకు వెళ్లవలసి వస్తుంది. సెక్యూరిటీ కౌన్సెల్‌లక్ష అమెరికాకు వ్యతిరేకంగా చైనా నిలచింది. అంటే సోవియెట్ రష్యా స్థానంలో చైనా వ్యవహరించుతూ అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగానే వెళుతుంది. అందులన అమెరికా సమస్య పరిష్కారమైన బహుళత్వాన్ని అడ్డుగా పెట్టుకొని అమెరికా వ్యవహరిస్తుంది. కొవిడ్-19 చైనా ఆయా దేశాల మీదకు వదలి మానవాళి నష్టానికి, ప్రపంచమే అపడమిక్‌కు దాసోహం అయింది. అయినా అమెరికా ఏకైక అగ్రరాజ్యం అయిన చైనాను శిక్షించలేకపోయింది. కొవిడ్-19 వలన అమెరికాయే ఎక్కువగా నష్టపోయింది. కోట్ల మంది ప్రాణాలు నష్టపోయాయి. తనవద్దనున్న సాంకేతికి పరిజ్ఞానం ప్రాణనష్టాన్ని ఆపలేకపోయింది. అదే సమయంలో ప్రపంచ వ్యవస్థ అయిన ఐక్యరాజ్యసమితి కూడా కొవిడ్-19ను అదుపు చేయలేదు. ఆరోగ్య సంస్థకు సరైన నిధులు లేక పూర్తిస్థాయిలో పనిచేయలేకపోయింది. కేవలం డబ్ల్యుహెచ్ఒ ఆయా దేశాలను హెచ్చరికల ద్వారా నష్టాన్ని నియంత్రించగలిగిందేమో.కానీ పూర్తిగా మానవ ప్రాణనష్టాన్ని నివారించలేకపోయింది. చైనా,రష్యాలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతుంటే ఐక్యరాజ్యసమితి అంగాలు పూర్తిస్థాయిలో పనిచేయలేదు. ఎందుకంటే ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో ప్రతిపాదనలు ఏకగ్రీవంగా తీసుకోవాలి. కానీ ఏకగ్రీవ నిర్ణయాలకు చైనా,రష్యాలు అడ్డుపడుతూ ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా నిస్తేజంగా ఉండాల్సివస్తుంది. దానితో ఐక్యరాజ్యసమితి మూడో ప్రపంచ యుద్ధం రాకుండా 1945 నుండి 2021 వరకు ఆపగలిగింది. ఆయా దేశాలలో ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రపంచ వ్యవస్థ ఐక్యరాజ్యసమితి నిర్వీర్యమైనది. కనుక ఐక్యరాజ్యసమితి స్థానంలో ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ (నాటో) విస్తరణకు అమెరికా కృషి చేస్తుంది. అందుకే నాటో దేశాలను బలపరచవలెనని అమెరికా పిలుపునిచ్చింది. రష్యా కూటమి దేశాలకు కూడా నాటో సభ్యత్వాన్ని ఆఫర్ చేసింది. నాటోను ఆసియా దేశాలు కూడా చేరాలని ఇండియాకు ఇతర అరబ్ దేశాలకు బహిరంగ ఆహ్వానాన్ని,



పిలుపును ఇచ్చింది. ఇది గమనించిన కమ్యూనిస్టు కాన్ఫడరేషన్ దేశాలైన సిఎఫ్‌సిని కూడా అమెరికా లాగేసుకొని రష్యాను తగ్గించాలని గ్రహించి ఎదురుచూస్తుంది. కమ్యూనిస్టు కాన్ఫడరేషన్‌లో 18 దేశాలున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ నాయకత్వాన్ని, పెద్దన్న పాత్రను వ్యతిరేకించుతూ ఫిన్‌లాండ్, స్లావోకియా, ఉక్రెయిన్‌లు నాటో సభ్యత్వానికి దరఖాస్తు చేసుకొన్నాయి. దాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ సహించలేక ఉక్రెయిన్‌ను అదుపు చేయాలని కమ్యూనిస్టు కాన్ఫడరేషన్ దేశాలు 18లో స్లావోకియా, క్రిమియాపై యుద్ధం చేసి అదుపు చేసింది రష్యా. అదే రీతిలో ఉక్రెయిన్ కూడా నాటో దేశాల ప్రభావం కిందకుపోతే సిఎఫ్‌సి విచ్ఛిన్నమైనట్లేనని భావించి ఉక్రెయిన్‌ను వారం రోజుల్లో అదుపు చేయవచ్చునని ఫిబ్రవరి 22, 2022లో ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని రష్యా ప్రకటించింది. దానితో ఉక్రెయిన్ ఆశ్చర్యపడి రష్యా నుండి ఉక్రెయిన్‌ను రక్షించుకోవలెనని నాటోదేశాల సహాయం ఆర్జించింది. అప్పటికి నాటో దేశాలకు ఉక్రెయిన్ గోధుమలు, గ్యాస్, అణు ఇంధన విద్యుత్‌ను అధికంగా సప్లయిచేస్తూ లాభాలను ఆర్జించుతుంది. తద్వారా రష్యా ఆధిపత్యానికి తలవొగ్గక నాటో దేశాల మిలిటరీ సహాయాన్ని ముఖ్యంగా అమెరికాను ఆయుధాలను సహాయం చేయమని కోరింది. ఇదే తరుణంలో కొవిడ్-19వలన అమెరికా, నాటో దేశాలు బాగా ప్రాణనష్టాన్ని ఎదుర్కొన్నాయి. ఇదే అవకాశంగా తీసుకొని రష్యా అధ్యక్షుడు పుతిన్ నాటో దేశాలను, ఉక్రెయిన్‌ను శిక్షించాలని రష్యా ఐరోపా దేశాలకు, నాటో దేశాలకు చమురు, ఆయిల్, గోధుమలు, అణువిద్యుత్‌ను నిలిపివేసింది. రష్యాను అనుసరిస్తున్న చైనా కూడా ఐరోపా దేశాలకు వ్యాపార సరఫరాను నిలిపివేసింది. చైనా, రష్యా,ఉక్రెయిన్ నుండి నాటో సంపన్న దేశాలుచాలా ఇబ్బందులకు గురయ్యాయి.ఫ్రాన్సు, జర్మనీ, స్పెయిన్, పోలెండ్, టర్కీ తదితర దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుండగా అమెరికా నాటో దేశాలకు సరఫరాను రెండింతలు పెంచింది. దానితో అమెరికా సహాయంతో ఐరోపా దేశాలు సమస్యలను అధిగమించినాయి.అదే సమయంలో అమెరికా ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి నిశ్చయించి విస్తరణను చేపట్టింది. నాటోలో అప్పటికే సంపన్న దేశాలైన 35 దేశాలు 1945 సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. ఈ నాటో వ్యవస్థను అమెరికా పూర్తి నియంత్రణలో కొనసాగుతుంది. కనుక నాటోను ఐక్యరాజ్యసమితి 192 దేశాల వ్యవస్థకు ప్రత్యామ్నాయంగాను సమర్థవంతమైన పశ్చిమ దేశాల వ్యవస్థను ఆసియా, ఆఫ్రికా దేశాలకు విస్తరించి, సంఖ్యను పెంచుట ద్వారా ఆధునిక వాణిజ్యం, వ్యాపార, పెట్టుబడులను పెట్టి సమర్థవంతంగా నాటో వ్యవస్థను పనిచేయించుట ద్వారా అమెరికా ఏకైక అగ్రరాజ్య హోదాను కాపాడుకొనవచ్చును. ●






# మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

## ఏపిఈపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఏపిఈపిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి యుతకు పిలుపునిచ్చారు. సోమవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూమపానం మద్యపానం మాదకద్రవ్యాల వల్ల తలెత్తే నష్టాలపై యుతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలై సామాజిక తిరస్కరణకు గురవుతున్న పిల్లలతో ఎలా వ్యవమటించాలి మాదక ద్రవ్యాల దుర్వినియోగం నుంచి వారిని దూరంగా ఉంచాలనే దానిపై వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ వద్దు చదువే ముద్దు మత్తు పదార్ధాలు మాదకద్రవ్యాలు మోగిస్తాయి. మరణ మృందంగాలు మత్తులో జగత్తు జీవితం చిత్తు ... డ్రగ్స్ భూతాన్ని తరిమికొడదాం...డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ను సాకారం చేద్దాం సే నో టూ డ్రగ్స్ యువతా మేలుకో డ్రగ్స్‌ను వదులుకో మిగతా 7లో

# ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి ఒక సిద్ధాంతం అంటూ ఏమి లేదు

## రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త

ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి ఒక సిద్ధాంతం అంటూ ఏమిలేదని మాట పట్టింపు అంతకన్నా లేదని, దోచుకుతినాలన్న దురాశ ఏమాత్రమూ తగ్గలేదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ వారు ప్రతి ఒక్కరిని ఒక స్పెషల్ పర్పస్ 'వెహికల్' లా వాడుకుంటారని, మిగతా 7లో

# అజ్ఞాని అయిన పవన్ కళ్యాణ్

## టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డిని ఉద్దేశించి చేసిన చౌకబారు విమర్శలకు మా ప్రతి సమాధానం

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త



సినిమా కాల్ షీట్ విరామ సమయాలలో చంద్రబాబు దగ్గర ప్యాకేజీ తీసుకుని ఆయన సలహాలు సూచనలను మేరకు ఎక్కడ సభలు నిర్వహించాలి ఏం మాట్లాడాలనేది కూడా ఒక సొంత నిర్ణయం తీసుకునే సత్తా లేని వ్యక్తి పవన్ కళ్యాణ్ అది కూడా చంద్రబాబు లేదా ఆయన కొడుకు జిల్లాల మీద తిరుగుతుంటే వారికి మద్దతుగా ఈయన ఆంధ్ర రాష్ట్రంలోకి అడుగు పెట్టాడు వారి విరామ సమయాలలో మాత్రమే ఈయన ఆంధ్ర రాష్ట్రంలోకి అడుగుపెట్టి ఆయన రాసిన స్క్రిఫ్ట ప్రకారం మాట్లాడేసి కనుమరుగైపోతూ ఉంటాడు, ఒక సొంత నిర్ణయమే తీసుకోలేని రాజకీయ అజ్ఞాని అయిన పవన్ కళ్యాణ్ శ్రీవాణి ట్రస్ట గురించి మరియు ఆంధ్ర రాష్ట్రంలో పురోహితుల గురించి మాట్లాడటం హాస్యాస్పదం శ్రీవాణి ట్రస్ట్ అనేది ఎప్పుడు స్థాపించారన్న విషయం కూడా ఆయనకు తెలియదు ఇతను ప్యాకేజీ తీసుకుంటున్న పార్టీ ఏదైతే ఉందో ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఏర్పడిన టిటిడి బోర్డు నిర్ణయం ప్రకారం 2018 ఆగస్టు 28న తీర్మానించిన సంగతి పవన్ కళ్యాణ్‌కి తెలియదా? అప్పుడు తీర్మానించిన శ్రీవాణి ట్రస్ట నియమ నిబంధనలు ఇప్పుడు కూడా అదే కొనసాగుతున్నాయి తప్ప కొత్తగా ఏమి సవరించినవి కావు అంటే చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఇదే శ్రీవాణి ట్రస్ట ప్రారంభించినప్పుడు నువ్వు మాట్లాడవు అప్పుడు ఈ ట్రస్ట్‌కు వస్తున్న విరాళాల గురించి నువ్వు మాట్లాడవు ఇప్పుడు ఏదో చంద్రబాబునాయుడు ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మాత్రం జగన్మోహన్‌రెడ్డి సర్కార్ మీద బురద జల్లాలని ప్రయత్నం చేస్తున్నావు తప్ప నీలో చిత్తశుద్ధి ఉందా? అసలు శ్రీవారికి మహా భక్తుడైన వైవి సుబ్బారెడ్డి గురించి నువ్వు విమర్శించడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉంది. టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆయన తెచ్చిన విప్లవాత్మక మార్పులు చూస్తేనే ఆయనెంటో అర్థం అవుతుంది. ప్లాస్టిక్ రహిత తిరుమలకు పునాది వేసింది సుబ్బారెడ్డి, శ్రీవారికి సంబంధించిన ఆస్తుల వివరాలు శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను శ్వేతపత్రం ద్వారా ప్రపంచానికి తెలియజేసింది కూడా సుబ్బారెడ్డి అంతేకాకుండా హిందువులు ఆరాధ్యంగా కొలిచే గోమాతకు దేశంలోనే గుర్తింపు తెచ్చేవిధంగా గుడికో గోమాత లాంటి ఎన్నో కార్యక్రమాలు టీటీడీ ద్వారా ప్రారంభించింది కూడా చేయించే విధంగా చర్యలు చేపట్టారు. దివాలా తీసిన ఎస్ బ్యాంక్ ఖాతాలో టీటీడీ వేసిన డిపాజిట్లను ముందుగానే గ్రహించి రీకాల్ చేసి కాపాడింది కూడా సుబ్బారెడ్డి వంశపారంపరంగా తిరుమల శ్రీవారి ఆలయంలో పనిచేస్తున్న అర్చకులకు ఉద్యోగ భద్రత వారి హక్కులను కూడా జీవో రూపంలో తెప్పించింది. కూడా సుబ్బారెడ్డి సర్వదర్శనం చేసుకునే శ్రీవారి భక్తులకు ఉచిత లడ్డు, బ్లాక్‌లో లడ్డులు యంత్రంలో భాగంగా భక్తులు కొరినన్ని లడ్లు కౌంటర్‌లో ఇచ్చేలా చర్యలు కూడా చేపట్టారు. ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి తిరుమల శ్రీవారి భక్తుల మనోభావాలను గెలుచుకున్న వ్యక్తి వైవి సుబ్బారెడ్డి అలాంటి వ్యక్తిని నువ్వు మాట్లాడటం చూస్తేనే అర్థమవుతుంది నీ రాజకీయ విలువలు ఎంత అనేది. అదేవిధంగా పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్రంలో నివసిస్తున్న అర్చకులు పురోహితులకు మిగతా 7లో

# పాఠశాల స్థాయి నుంచి ఆంగ్ల విద్యకు ప్రాధాన్యత

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్


7లో




# 28న ఇన్ఫోసిస్ ప్రారంభం



- విశాఖలో కార్యకలాపాలు ప్రారంభిస్తున్న ఐటీ దిగ్గజ సంస్థ
- రుషికొండ ఐటీ హిల్స్‌లో డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణం పూర్తి
- 650 మంది సామర్థ్యంతో సేవలు

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

విశాఖ ఐటీ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ కార్యకలాపాల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. రుషికొండ ఐటీ పార్క్ హిల్ సం.2లో భారీ భవన నిర్మాణం పూర్తయింది. దీంతో ఈనెల 28 నుంచి కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఇన్ఫోసిస్ సన్నద్ధమవుతోంది. గతంలో శాటిలైట్ మిగతా 7లో

# సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం

## భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


7లో

# రూ. 246 కోట్లతో గిరిజన మల్టీ స్పెషాలిటీ కేంద్రాలు

## సికిల్‌సెల్ అనీమియా పరీక్షలు చేయించుకోండి - జీవిత కాలాన్ని పెంచుకోండి

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి విడదల రజని




8లో

# పరిశ్రమల స్థాపనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

## ఏపి ఎంఎస్ఎంఇడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్





జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అధికారులతో పాటు డైరెక్టర్లు అంతా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవప్మెంట్ కార్పొరేషన్ (ఏపి ఎంఎస్ఎంఇడిసి) చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. ఏపి ఎంఎస్ఎంఇడిసి సమీక్ష సమావేశం సోమవారం ముత్యాలంపాడులోని కార్యాలయంలో జరిగింది. దీనికి సిఇఒ ప్రవీణ్‌కుమార్ ఆన్లైన్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు మిగతా 7లో

# బస్సు షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్న రౌతులపాలెం ప్రజలు

పద్మనాభం, జూన్ 26, ప్రభాతవార్త



పద్మనాభం మండలం, రేవిడి పంచాయతీ, రౌతులపాలెం గ్రామానికి సంబంధించిన రోడ్డు దగ్గర బస్‌స్టాప్ లేక నానా ఇబ్బందులు పడుతున్నామని రౌతులపాలెం ప్రజలు వాపోయారు. కాలేజీకి వెళ్లే పిల్లలు, స్కూల్ పిల్లలు, మహిళలు, ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులుపడుతున్నారు. ఎండకు ఎండుతూ, వానకి తడుస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఎండల్లో వడగాల్పులకు సొమ్మసిల్లి పడిపోయిన వారు కూడా చాలామంది ఉన్నారు. దీనిగురించి ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి విద్యార్థినీ విద్యార్థుల కోసం బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని రౌతులపాలెం యూత్, ప్రజలు కోరుతున్నారు.

# విశాఖ పోర్టులో క్రూజ్ టెర్మినల్ నిర్మాణ పనులను పరిశీలించిన బిజెపీ ఎంపీ జీవీఎల్



## టూరిజంకు తలమానికం కానున్న క్రూజ్ టెర్మినల్

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

నిన్న బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర ప్రభుత్వ నిధులతో విశాఖ పోర్టు ట్రస్ట్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న క్రూజ్ టెర్మినల్ ప్రాంతాన్ని జీవీఎల్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను పోర్టు అధికారులతో కలిసి పరిశీలించారు విశాఖపట్నంకి తలమానికం కానున్న విశాఖ టూరిజం అభివృద్ధిలో భవిష్యత్తులో అత్యంత కీలకపాత్ర పోషించ నున్న క్రూస్ టెర్మినల్‌ను పోర్ట్ అధికారులతో కలిసి నిర్మాణ పనులు పూర్తిగా జీవీఎల్ సమీక్షించారు. దాదాపుగా పూర్తిగా వచ్చిన టెర్మినల్ నిర్మాణ పనులు అతి త్వరలో పూర్తిగా ముగించి వీలైనంత త్వరగా టెర్మినల్‌ను సందర్శకులకు అందుబాటులోకి తీసుకువస్తామని విశాఖలోని వారికి విశాఖను సందర్శించే ఇతర ప్రాంతాల ప్రజలకు క్రూజ్ ప్రయాణం ద్వారా మరిచిపోలేని అనుభూతిని కలిగించే విధంగా ఇది రూపొందనున్నదని జీవీఎల్ వ్యాఖ్యానిం చారు. కేంద్ర టూరిజం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్రూఝ్ టూరిజం అభివృద్ధికి దేశవ్యాప్తంగా ప్రణాళికలు రూపొందించి అందులో భాగంగా విశాఖ క్రూజ్ టెర్మినల్ నిర్మించబడుతుంది అని జీవీఎల్ తెలియజేశారు. జూలైలో నిర్మాణం పూర్తయిన వెంటనే విశాఖపట్నంలో దేశీయ క్రూయిజ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఎంపీ తెలియజేశారు. అదేవిధంగా క్రూయిజ్ కార్యకలాపాలు కూడా ప్రారంభమవుతాయని ఇప్పటికే అంతర్జాతీయ క్రూయిజ్ సేవలను నిర్వహించడానికి కొన్ని క్రూయిజ్‌లైనర్లు ఆసక్తి కనబరిచారని ఎంపీ తెలియజేశారు.

# గిరి ప్రదక్షిణలో ప్లాస్టిక్ నిర్మూలనకు సహకరించండి

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త



శ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి గిరి ప్రదక్షిణలో నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలనకు సహకరించాలని జివిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ పలు స్వచ్ఛంద సంస్థలను కోరారు. సోమవారం జివిఎంసీ ప్రధాన కారా ్యలయంలోని ఆయన చాంబర్లో పలు స్వచ్ఛంద సంస్థలు ఆర్ డబ్ల్యుఎస్ ఎన్ జి ఓఎస్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ నిషేదం ఉన్నందున గిరిప్రదక్షిణకు వచ్చే భక్తులకు అందించే ప్రసాదాలు తీర్థపానీయాలలు ప్లాస్టిక్ కలిగిన వస్తువుల్లో అందించరాదని అందుకు మీ సహకారం అవసరమని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా 500 మంది వాలంటీర్లను అలాగే స్వచ్ఛంద సంస్థలు వీలైనంతవరకు ఎక్కువ మంది వాలంటీర్లను ఏర్పాటు చేసి గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు అందించే అన్న ప్రసాద వితరణ తాగునీరు ప్లాస్టిక్ రహిత వస్తువులతో అందించాలన్నారు. ప్రతి ప్రసాదం కౌంటర్ వద్ద డస్ట బిన్లో ఆయా స్వచ్ఛంద సంస్థలే ఏర్పాటు చేసుకోవడంతోపాటు వ్యర్థాలను డస్ట్ బిన్‌లో వేసే విధంగా వాలంటీర్ల సహకారంతో అవగాన కల్పించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఏఏ ప్రాంతాలలో తమ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే యు ఎన్ డి పి కన్సల్టెంట్ రాజామణికి తెలియజేయాలన్నారు. 14 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలకు గిరిప్రదక్షిణలో తప్పిపోకుండా జివిఎంసి టాగ్‌లను ఏర్పాటు చేస్తుందని ట్యాగ్‌పై తల్లిదండ్రుల పేర్లతో పాటు ఫోన్ నెంబర్ రాయడం జరుగుతుందన్నారు. గిరి ప్రదక్షణ 32కిలోమీటర్ల పోడుగునా అక్కడక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అలాగే సింహాచలం కొండ మెట్లు మార్గాన మూడు చోట్ల వైద్య శిబిరం ఏర్పాటు అయ్యేలా చూడాలని ఆదేశించామన్నారు. తొలి పావంచి, కొబ్బరికాయలు కొట్టే ప్రాంతంలో వాలంటర్లను ఏర్పాటుచేసి భక్తులకు తాగునీరు అందించి ఆ ప్రాంతం పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావును ఆదేశించారు. గిరి ప్రదక్షిణలో ఎటువంటి తోపులాట్లు లేకుండా రద్దీ నియంత్రణకు వాలంటీర్లను ఎక్కువగా ఉపయోగించుకోవాలన్నారు.

## ఓటర్ సవరణపై బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం



యలమంచిలి, జూన్ 26 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ సవరణ మీద బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈఆర్ఓ, ఎస్డిసి, ఎన్ఏఓబి, కె.జ్ఞానవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓలకు ఓటర్ సవరణ కార్యక్రమం గురించి పూర్తి వివరాలు తెలియజేశారు. జూలై 21వ తారీకు నుండి ఆగస్టు 21వ తారీకు వరకు ప్రతి ఇంటికి తిరిగి ఓటర్ పూర్తి వివరాలు సేకరించాలని ఏమైనా తప్పులు ఉంటే సవరణ చేయాలని చనిపోయిన వారు ఉంటే వారి పూర్తి వివరాలు సేకరించాలని కొత్తగా నమోదు కావలసిన వాటర్లను గుర్తించి నమోదు, ఇంటి నెంబర్ తప్పు పడిన వాటిని సరి చేయాలని చేసే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణి అమ్మాజీ, డిప్యూటీ తహశీల్దార్, మున్సిపాలిటీ మేనేజర్ ప్రభాకర్ రావు బిఎల్వోలు పాల్గొన్నారు.

## శ్రీ రామావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథుడు

మాడుగుల జూన్ 26, ప్రభాతవార్త

మాడుగుల జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా ఏడవ రోజేనా సోమవారం స్వామివారు శ్రీరామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పండా చిన్నారావు, నూకరాజు జరుగుబిల్లి శాస్త్రి తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు అభి షేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు. ఈనెల 29వ తేదీతో ఉత్సవాలు ముగిస్తాయి. ఆరోజున పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## జిల్లాస్థాయి యోగ పోటీల్లో చోడవరం విద్యార్థుల పథకాల పంట

చోడవరం, జూన్ 26, ప్రభాతవార్త



ఈనెల జూన్ 26 న అనకాపల్లి శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ఆధ్వర్యంలో కోలపర్తి భవన్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన అనకాపల్లి జిల్లాస్థాయి యోగా పోటీల్లో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం విద్యార్థులు పథకాల పంట పండించారు. యోగ గురువు పుల్లేటి సతీష్ వద్దా యోగ విద్యను అభ్యసిస్తున్న 8 నుండి 10 సంవత్సరాలు విభాగంలో జి.హేమంత్ శ్రీను మొదటి స్థానం, బాలికల విభాగంలో ఓ.వర్షిని యాదవ్ నాలుగో స్థానం చేసుకున్నారు. 11 నుండి 12 సంవత్సరాల బాలురు విభాగంలో వి.హరి దుర్గ ప్రథమ స్థానం, ఎం.ధనుష్ తృతీయ స్థానం, ఓఎస్ పి.యాదవ్ నాలుగో స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే 13 నుండి 14 సంవత్సరాల బాలురు విభాగంలో పి.క్రాంతి సాగర్ ప్రథమ స్థానం, వి.పూర్ణచంద్రరావు ద్వితీయ స్థానం, పి.హరీష్ తృతీయ స్థానం పొందారు. బాలికల విభాగంలో పి.వెన్నెలశ్రీ ప్రథమస్థానం పొందగా, 15 నుండి 20సం.ల బాలురు విభాగంలో పి.పవన్ కుమార్ ప్రథమ స్థానం పొందారు. బాలికల విభాగంలో ఎం.శ్రీహిత మొదటి స్థానం సాధించారు. ఈ పోటీలలో 11 మంది విద్యార్థులు విజయం సాధించినట్లు పతంజలి యోగా శిక్షణ కేంద్రం చైర్మన్ పసుమర్తి అశోక్ సోమవారం తెలిపారు. ఈ విజేతలను డాక్టర్ బంగారు కృష్ణ, వుప్పల నానాజీ, యోగా టీచర్స్ బోగవిల్లి గణేష్, కొట్టాపు హరి కిరణ్ యోగ కేంద్ర సభ్యులు చోడవరం ప్రముఖులు ప్రజలు అభినందించారు.

## నేడు బాకూరుపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూన్ 26, ప్రభాతవార్త

ఈ నెల 27న 33/11కెవి గిడిజాల లైన్ మెయింటెనెన్స్ కొరకు, ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ఈ కారణంగా గిడిజాల బాకూరుపాలెం, గుమ్మడివానిపాలెం, రెగానిగూడెం, మిందివనిపాలెం చిన్నయ్యపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## చంద్రంపాలెం తదితర ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూన్ 26, ప్రభాతవార్త

28న బుధవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మధురవాడ సబ్‌స్టేషన్ నందు గల 11కెవి వుడా కాలనీ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం ఎన్జిఓ కాలనీ, చంద్రంపాలెం, సుద్ద గెడ్డ ఏరియా, వాంబే కాలనీ, పోర్ట్ కాలనీ, శ్రీనివాస్ నగర్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3 తెలిపారు.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రవాణా శాఖ అధికారుల తనిఖీలు... 1 బస్సు సీజు



మాధవధార, జూన్ 26, ప్రభాతవార్త

ప్రైవేటు కంపెనీ బస్సులపై రవాణా శాఖ అధికారులు, ఆదివారం జూ పార్కు వద్ద జరిపిన తనిఖీల్లో పర్మిట్ ఉల్లంఘించిన 1 బస్సు సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో మోటార్ వాహన తనిఖీ అధికారులు, శ్రీనివాస్ యాదవ్ వెహికల్ ఇన్స్పెక్టర్ బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారని ఉప రవాణా కమిషనర్ రాజా రత్నం తెలిపారు.

## నేషనల్ స్థాయి టోర్నమెంట్‌కు నర్సీపట్నం క్రీడాకారులు



నర్సీపట్నం, జూన్26, ప్రభాతవార్త

ఈ నెల 27 నుండి వచ్చే నెల 3వ తేదీ వరకు యూత్ నేషనల్ భోపాల్ మధ్యప్రదేశ్లో జరుగుతున్న నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్లో నర్సీపట్నం నింజాస్ అకాడమీకి చెందిన బాక్సర్లు వెళ్లనున్నారు. యర్రా తేజస్విని 75 కేజీల విభాగం), బొంతు మౌనిక (80 కేజీల విభాగం)లో బాక్సింగ్ తరపున వెళ్లనున్నారు. అలాగే మహారాష్ట్రలో ఈ నెల 27 నుండి వచ్చే నెల 2 వరకు జరుగుతున్న నేషనల్ వూషూ పోటీలకు ఏపి వూషూ అసోసియేషన్ తరఫున అనకాపల్లి జిల్లా నుండి వేపాడ ప్రియాంక(70కేజీల విభాగం)లో కె.అరుణ (65 కేజీల విభాగం)లో పాల్గొననున్నారు. ఈ మేరకు వారు సోమవారం బయలుదేరి వెళ్లారు. వీరిని అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు, డైరెక్టర్ పాయసల్లి శ్రీనివాసరావు, కాప్ కోచ్ అబ్బు అభినందించి మెడల్స్ తీసుకురావాలని ఆకాంక్షించారు. మెడల్ తీసుకొచ్చిన వారికి ఉద్యోగంతో పాటు క్యాష్ అవార్డులను కూడా ఇస్తారని, అందరూ క్రీడా స్ఫూర్తితో నేషనల్ ఇంటర్నేషనల్ స్థాయిలో మెడల్స్ తీసుకురావాలని అబ్బు తెలిపారు.

## నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణకు 100కు తగ్గదు : ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, జూన్26, ప్రభాతవార్త



నర్సీపట్నం మెయిన్ రోడ్డు 100 అడుగుల విస్తరణ ఉంటుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరూ సహకారంతో నర్సీపట్నం మెయిన్ రోడ్డు 100 అడుగుల విస్తరణ ఉంటుందని, రాజకీయ బ్రోకర్లు చెప్పే మాటలు ఎవరూ నమ్మవద్దన్నారు. ఈ విషయం కోర్టులో ఉంటే కోర్టు డైరెక్షన్ ఏ విధంగా వస్తే ఆ విధంగా ముందుకెళతామని, లేనియెడల విస్తరణ జరుగుతుందన్నారు. నర్సీపట్నం భవిష్యత్ దృష్ట్యా ఈ నిర్ణయానికి అందరూ సహకరించాలని కోరారు.

## వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన పిడిఎఫ్ బియ్యం వేలం

కోటవురట్ల, జూన్ 26, ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో 6ఏ కేసులలో సీజ్ చేసిన పిడిఎస్ బియ్యం 143.22 క్వింటాళ్లను జులై నెల ఆరో తేదీన వేలం వేస్తున్నామని తహశీల్దార్ జానకమ్మ తెలిపారు. వేలం నందు ఆసక్తి గలవారు ఏ మండలం వారైనా సరే వేలంలో పాల్గొనవచ్చన్నారు. అలాగే ముందుగా కోటవురట్ల ఎంఎల్ఎస్ పాయింట్ లోగల బియ్యం నిల్వలను చూసుకోవచ్చని ఆమె తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ అనకాపల్లి వారి ఆదేశాల మేరకు ఏసిసి వేలం వేయుటకు నిర్ణయించడమైనదని కావున ఆసక్తి ఉన్నవారు పూర్తి సమాచారం సంబంధిత వివరములు కొరకు కోటవురట్ల ఉప తహశీల్దార్ వారికి 9293508767 ఫోన్ చేసి పూర్తి వివరములు తెలుసుకొనవచ్చును అని తెలిపారు.

## ప్రధాన కూడలిలో హైమాక్స్ లైట్లు వేయండి

### - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి



భీమునిపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

భీమిలి మున్సిపాలిటీ జీవిఎంసీలో విలీనం అయిన తరువాత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని, ముఖ్యమైన ప్రాంతాల్లో పర్యాటకులు కూడా ఎక్కువగా రావడం జరుగుతుందని అందువలన ముఖ్యమైన ప్రాంతాల్లో హైమాక్స్ లైట్లు వేసినట్టయితే ఇంకా సుందరమైన ప్రాంతంగా భీమిలి జోన్ ఉంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న పలు సమస్యలపై జోనల్ కమిషనర్ కి గంటా నూకరాజు వినతిపత్రం ఇచ్చారు. భీమిలి ప్రజల ఆరాధ్యదైవం శ్రీ నూకాలమ్మ తల్లి ఆలయం, గంటస్తంభం, శివాలయం గుడి, బీచ్ రోడ్డులో కొలువై ఉన్న శ్రీ పోలమాంబ ఆలయం వద్ద హైమాక్స్ లైట్లు వేయాలని కోరారు. దీనివలన భీమిలి ఇంకా సుందరమైన పట్టణంగా విరాజిల్లుతుందని అన్నారు. అదేవిధంగా నేరెళ్లవలస కోలని కొండ ప్రాంతంలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో కలిసి 3వ వార్డుకు 50 ఎలక్ట్రికల్ కరెంట్ స్తంభాలు అవసరం ఉందని చెప్పారు. ఎగ్జిబిట్ మినీ స్టేడియంలో మౌలిక వసతులు అయిన మంచినీరు, పార్కింగ్ ట్రాక్, మట్టు లైట్లు వేయాలని కోరారు. ఉమ్మిచెరువు చుట్టూ గట్టుకు ఆనుకొని లైట్లు వేయాలని అన్నారు. జలగెడ్డ స్మశాన వాటికలో మౌలిక వసతులు అయిన మంచినీరు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రహదారి పొడవునా తుప్పలు మొలిసి ఉన్నాయని వాటిని తొలగించి బాటసారులకు అనువుగా చేయాలని అన్నారు. కాపులుప్పాడలో సిమెంటు దిమ్మలు పనిని చెయ్యాలని కోరారు. అదేవిధంగా ఎగువపేట, బోయవీధి, గొల్లవీధి, నేరెళ్ల వలస కోలనిలో సిమెంటు రోడ్లు, కాలువలు వేయాలని వినతిపత్రం ద్వారా కోరామని గంటా నూకరాజు తెలియజేశారు.

## కడుగుల గ్రామంలో కుటుంబ నియంత్రణ వైద్య శిబిరం ఏర్పాటు

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించండి : జీకేవీధి ప్రాథమిక వైద్యాధికారి వినయ్ కుమార్



గూడెంకొత్తవీధి,జూన్ 26, ప్రభాతవార్త

మండలంలో కడుగుల గ్రామ పరిధిలో కుటుంబ నియంత్రణ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జీకేవీధి ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను సరఫరా చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పనస మామిడి పళ్ళను తినడానికి దూరంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. గ్రామంలో సందర్శించి స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, చెవి దగ్గర కణతలు మొదలగు వ్యాధి లక్షణాలు ఉన్నవారికి గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జూన్ 26 నుండి మే 16 వరకు చేపడుతున్న జాతీయ వ్యాధి నివారణ కార్యక్రమాన్ని గ్రామాలలో ప్రజలందరూ వినియోగించుకోని స్థానిక ఆశ వర్కర్లకు వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఎంఎల్ హెచ్పి మధులత, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, సచివాలయ ఏఎన్ఎం కుమారి ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## సిపిఎం పోలవరం పోరుకేక పాదయాత్రకు బ్రహ్మరథం పట్టిన జనం

### -జనం కష్టాలు తీరేవరకు పోరాడుతాం: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ రావు

వి.ఆర్.పురం, జూన్ 26, ప్రభాతవార్త



పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పునరావాసం, ప్యాకేజి చెల్లించాకే ప్రాజక్ట్ నిర్మాణం జరపాలని డిమాండ్ చేస్తూ సిపిఎం చేస్తున్న పోలవరం పోరుకేక, పాదయాత్రకు ముంపు గ్రామాల్లోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారి పొడవున మహిళలు పాదయాత్ర బృందానికి పూల మాలలువేసి, తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. ఈ నెల 20న ఎటపాక మండలంలో ప్రారభమైన పాదయాత్రం మూడు రోజులపాటు మండలంలో కొనసాగింది. సోమవారం మండల పర్యటన ముగించుకొని పాదయాత్ర బృందం కూనవరం వద్ద గోదావరి నది గుండా మర పడవలపై దాటి పచ్చినగోదావరి జిల్లా వేలేరుపాటు మండలానికి చేరింది. మండల కేంద్రం రేఖపల్లిలో జరిగిన సభలో పాదయాత్ర రధసారధి, సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వి.శ్రీనివాస్ రావు నిర్వాసితులనుద్దేశించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాటిగా పిలవబడుతున్న పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం కోసం కన్నతల్లి లాంటి ఉన్నఊరు, పొలం, పుట్రా, సంస్కృతి, సాంప్రదాయాలతోపాటు, సర్వం త్యాగం చేస్తున్న పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితులందరికి న్యాయం జరిగే వరకు సిపిఎం కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాలపై పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. తూర్పు, పచ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సి ఐ వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వర్గసభ్యులు మంతెన సీతారాం, పాదయాత్ర రధసారధులు బొప్పిన కిరణ్, ఎంపిపి కారం లక్ష్మి, మాజీ ఎంపిపి సున్నం నాగమ్మ, పల్లపు వెంకట్, ఐవి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, మండల నాయకులు పూనెం ప్రతీఫ్ కుమార్, కుంజా నాగిరెడ్డి, వడ్లాది రమేష్, చిక్కాల రామారావు, సోడి మల్లయ్య, గుండిపుడి లక్ష్మణ్ రావు నాయకులు పాల్గొన్నారు.

## మాడుగులలో జనసేన పోటీ ఖాయం..

### పవన్ ఆదేశాల మేరకే పని చేస్తాం : నియోజవర్గ నేత కృష్ణ



మాడుగుల, జూన్ 26, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో పొత్తు ఉన్న లేకపోయినా మాడుగుల అసెంబ్లీ నుంచి జనసేన పోటీ చేయడం ఖాయం గెలుపొందడం ఖాయమని మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ స్పష్టం చేశారు. మాడుగుల జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడు తూ జననేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు కార్యకర్త లంతా నడుచుకుంటారని చెప్పారు. క్రమశిక్షణ గల కార్యకర్తలను సంపాదించుకున్న జనసేన పార్టీ ఆయన అడుగుజాడల్లో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు ఉంటే ఆ పార్టీతో కలిసి పని చేస్తామని లేదా అధినాయకుడు ఆదేశాల మేరకు ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పారు. కొందరు వారాహి యాత్రపై దుష్ప్రచారాలు చేస్తున్నారని అది మంచి పద్ధతి కాదని చెప్పారు. తమ పార్టీ నిరంతరం గత పది ఎళ్లగా ప్రజల కోసం ప్రజల సంఖ్యానం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతుందని ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందని అలాంటి పార్టీకి అడుగడుగునా అడ్డంకులు పెట్టడం మంచిది కాదన్నారు. ఇక పార్టీ తరఫున మాడుగుల నియోజవర్గంలో కూడా రాయపరెడ్డి ఫౌండేషన్ సహకారంతో ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మాడుగుల మండలంలో గల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు రవాణా సౌకర్యాలు చోటుచేసుకున్నప్పుడు ఇబ్బంది పడుతున్నారని అలాంటి ఒక సంఘటన తనను కల్చివేసిందన్నారు. దీంతో జనసేనని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మాడుగుల నియోజవర్గంలో ప్రజల సౌకర్యం రెండు అంబులెన్స్‌ను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ఈనెల 29 నుంచి అవి అందుబాటులోకి వస్తాయని చెబుతూ మాడుగుల చీడికాడ మండలాలకు ఒక అంబులెన్స్, దేవరపల్లి, కే.కోటపాడు మండలాలకు మరో అంబులెన్స్ ఏర్పాటు చేస్తున్నట్టు కృష్ణ తెలిపారు. ఇకనుంచి ప్రతి జన సైనికుడు గ్రామ గ్రామాన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రచారం చేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని ఇందుకు సంబంధించి ఇప్పటికే వార్డులు వారిగా ఇన్చార్జిలను నియమిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఏది ఏమైనప్పటికీ రానున్న ఎన్నికల్లో మాడుగుల నియోజవర్గంలో జనసేన పోటీ చేయడం ఖాయమని ఇందుకు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా అదట్లా రాణీ,జనసేన నాయకులు రోబ్బ మహేష్, దాసరి అచ్యుతరావు, గుమ్మాల అప్పల నాయుడు, రైతు నూకరాజు, ఎల్లపు రమేష్, శాంతో నూకరాజు, కాలింగ్ వరాహమూర్తి ఇలా నాయుడు గల్లా గణేష్ పడాల బాలకృష్ణ ఉండూరి మహేష్, బంటు నాగరాజు, టి రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బందికి క్వార్టర్స్ ఏర్పాటు చేయండి

### వైద్య ఆరోగ్య శాఖామత్యులు విడదల రజినిని కోరిన జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, జూన్ 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బందికి వారు పని చేసే ప్రదేశాల్లో క్వార్టర్స్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినిని ఉమ్మడి విశాఖ జిల్లా పరి షత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర కోరారు. క్వార్టర్స్ ఏర్పాటు చేయగలిగితే వృత్తి పనిలో ఎక్కువ సమ యం గడపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా సికిల్ సెల్ ఎనేమియా రాపిడ్ టెస్టుల శిబిరాన్ని పాడేరులో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు విడదల రజిని ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ముందుగా రాపిడ్ టెస్టులు చేయించుకున్న వారికి ధృవపత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనే మియాతో బాధపడుతున్న వారికి దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో వైఎస్సార్సీపి ప్రభుత్వం మాత్రమే రూ.10వేలు పెన్షన్ అందిస్తుందని చెప్పారు. సికిల్ సెల్ ఎనీమియా రహిత ఏజెన్సీగా మార్చేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. దానిలో భాగంగానే ఆ బాధితులకు రూ.10వేలు పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలు సికిల్ సెల్ ఎనేమియాతో బాధపడకుండా ఉండడానికి ప్రభుత్వం నూతన ప్రణాళికలను సిద్ధం చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనుల పట్ల ప్రేమాభిమానాలు చూపిస్తారని తెలిపారు. గిరిజనులకు ఎప్పటినుంచో వెంటాడుతున్న వైద్య సమస్య పరిష్కారానికి మార్గం చూపిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని అన్నారు. పాడేరులో రూ.500 కోట్లతో నిర్మితమవుతున్న మెడికల్ కాలేజ్ పనులు పూర్తయితే ప్రతి గిరిజనుడికి సంపూర్ణ వైద్యం అందే అవకాశం ఉంటుందన్నారు.

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పారామెడికల్ సిబ్బంది..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న పారా మెడికల్ సిబ్బందిని పర్మినెంట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పర్మినెంట్ అయిన ఉద్యోగులు సోమవారం ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు విడదల రజని సమక్షంలో జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

### శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో సుభద్ర

పాడేరులో తొలిసారిగా ఏర్పాటైన శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు విడదల రజిని ఆధ్వర్యంలో జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, అరకు, పాడేరు ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజం కోసం పాటుపడాలి : ఎక్సైజ్ సీఐ రాజారావు



గొలుగొండ, జూన్ 26, ప్రభాతవార్త

మాదక ద్రవ్యాలు వినియోగానికి యువత దూరంగా ఉండాలని మత్తు రహిత సమాజం నిర్మాణం కోసం పాటుపడాలని గొలుగొండ ఎక్సైజ్ శాఖ సీఐ రాజారావు అన్నారు. అనకాపల్లి జిల్లా గొలుగొండలో సోమవారం ప్రపంచ మాదకద్రవ్య నివారణ వినియోగ నివారణ దినం సందర్భంగా సీఐ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో గొలుగొండ నుండి జోగంపేట జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ మత్తుకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం, రవాణా వంటివి నేరమని వాటితో పట్టుపడితే కఠిణ శిక్షలు వుంటాయని అయన తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలై బాల్యం,విద్యార్థి దశను నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగం రవాణా వలన వచ్చే నష్టాలను తెలియజే సారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ గిరి, స్థానిక పోలీస్ స్టేషన్ రైటర్ శంకర్రావు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గంజాయి, రాష్ డ్రైవ్, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి :ఎస్ఐ వెంకటరమణ



చింతపల్లి, జూన్ 26, ప్రభాతవార్త

మండలంలోని అన్నవరం వారపు సంతలో గిరిజనులు అసాంఘిక కార్యక్రమాలుకు దూరంగా ఉండాలని ఎస్ఐ వెంకటరమణ హెచ్చరించారు. సోమవారం ఆయన అన్నవరం సంతకు వచ్చిన గిరిజనలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గంజాయి, రాష్ డ్రయివింగ్, ఇతరత్రా అసాంఘిక కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. గంజాయి తరలించడం వంటి పనులు చేసినట్లయితే శిక్ష ఎక్కువ కాలం ఉంటుందని, వాళ్ళు తాలుకా ఆస్తులు కూడా ప్రభుత్వం జప్తు చేస్తుందని తెలిపారు. యువత ఎటువంటి ప్రలోభలకు లొంగవద్దని ఈ సందర్భంగా ఆయన వారికి తెలిపారు.

## ఏజెన్సీలో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

రంపచోడవరం, మే 26, ప్రభాతవార్త



ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు. వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరి కొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సంబంధిత అధికారులకు పరిష్కారం కొరకు పంపడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్. ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్.శ్రీనివాసరావు ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ ఈవారం సుమారు 47 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. వై.రామవరం మండలం చింతలపూడి గ్రామ సమీపంలోని 150 ఎకరాలకు 40 కుటుంబాలకు సంబంధించిన కన్నీరు వాగు చెక్ డాం కెనాల్ పూడిక తీతలు తీయించాలని పల్లాల లచ్చిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. ఏజెన్సీలోని శ్రీ సత్యసాయి వాటర్ వర్క్స్ లో పనిచేయుచున్న 59 మందికి 14 నెలల నుండి జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని వెంటనే 14 నెలల సంబంధించిన జీతాలు ఇప్పించాలని అదేవిధంగా ఈ వాటర్ వరకు సంబంధించిన కొన్ని మోటార్లకు మరమ్మతులు చేయించాలని ఎస్. బాలరాజు. ఎం.దుర్గారావు. సిహెచ్ స్వామి దొరతోపాటు మొత్తం సుమారు 30 మంది దరఖాస్తు సమర్పించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముంపుకు గురైన సీతారాం గ్రామస్తులకు పోతవరం ఆర్ అండ్ ఆర్ కాలనీ-2లో త్రాగునీటికి సంబంధించిన వాటర్ ట్యాంక్ సరిగా పనిచేయడం లేదని వెంటనే పూర్తిస్థాయిలో త్రాగునీరు ఏర్పాటు చేయాలని శీర్షం కృష్ణ దొర, కుంజం వెంకటరమణ, శీర్షం బాలకృష్ణ, చవలం సూరి దొర దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం రాకోట గ్రామంలో త్రాగునీటికి సంబంధించిన వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కత్తుల సోమిరెడ్డి నూకలేటి కామేశ్వరరెడ్డి, కుర్ల రత్నారెడ్డి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డిఎస్ శాస్త్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.దేవిడ్ రాజ్, ఎండి యూసఫ్ పీహెచ్ఓ కే చిట్టిబాబు, తహశీల్దార్ పివివి జయ సూర్యకుమార్, డా.ఓబి. ఇందిరా, వెలుగు ఏపిడి ఏ.శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ ఆర్టికల్చర్ అధికారి, రాంబాబు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ కెవి చౌదరి. ఏఎంవో సి.శ్రీహరి, డాక్టర్ రాధిక. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, రాజేంద్రబాబు, దుర్గాప్రసాద్, రంగారావు, సాయి సతీష్, ఎ.వెంకటేశ్వరరావు, జిసిసి డివిజనల్ పార్వతీశ్వర రావు, సిడిపిఓ సంధ్యారాణి, లీగల్ సెల్ న్యాయవాది సత్యనారాయణ, మత్స్యశాఖ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహశీల్దార్ రాజలక్ష్మి



హుకుంపేట, జూన్ 26, ప్రభాతవార్త

మండల ప్రజలు రానున్న వర్ష కాలానికి దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా పంచాయితీ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలని మండల తహశీల్దార్ రాజలక్ష్మి కోరారు. సోమ వారం ఆమె మండల తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం మార్పుల వలన సాధారణంగా సీజనల్ వ్యాధుల వ్యాప్తితో పాటు దోమలు వృద్ధి చెందుతాయని వాటి నివారణ కృషి చేయాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండ ఉండేందుకు ఇంటి ముందల పరిసరాల పరిశుభ్రత, తప్పక పాటించాలన్నారు. పూల కుండీలు, కొబ్బరి బోండాలు, ఖాళీ సీసాలు, ఉన్నచోట దోమలు ఎక్కువ వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు దోమతెరలు ఉపయోగించాలని ఆమె మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ.రంగారావు విఆర్ఓ కొండబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులు మృతి పట్ల పలువురు సంతాపం

నక్కపల్లి, జూన్ 26, ప్రభాతవార్త

జర్నలిస్టు ఉద్యమనేత, ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే గౌరవ సలహాదారులు అంబటి ఆంజనేయులు మృతి వర్కింగ్ జర్నలిస్టులకు తీరనిలోటని వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ఎల్వి స్వామి, పెంటకోట జోగినాయుడులు సంయుక్తంగా సంతాపం తెలిపారు. అంబటి ఆంజనేయులు లాంటి జర్నలిస్ట్ ఉద్యమ నేత మన మధ్య లేరన్న విషయాన్ని గుర్తుకు తెచ్చుకుంటుంటే చాలా బాధాకరంగా ఉందని, తన ఆశయ సాధనకు జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని, అప్పుడే తన ఆత్మకు శాంతి చేకూర్చిన వాళ్ళం అవుతామని వారన్నారు. వారితోపాటు ఆంజనేయులు మృతి పట్ల జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు, శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, జాతీయ కౌన్సిల్ సభ్యులు రామకోటి, నాగరాజులు పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు ఆచంట రామకృష్ణ, శ్రీనివాస్ కుమారులు, నర్సీపట్నం పూర్వపు అధ్యక్షులు ఏడి బాబు తదితరులు ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు.

## డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం : ర్యాలీలో ఎస్ఐ ప్రసాదరావు

ఎస్.రాయవరం, జూన్26, ప్రభాతవార్త



మండలంలోని ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డురోడ్డు నాలుగు కూడలిలో డ్రగ్స్ దుర్వినియోగానికి అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ, ఏఎస్పీ ఆదేశాల మేరకు నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణ రావు సూచనలతో నక్కపల్లి సర్కిల్ పరిధిలో గల సబ్ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ ప్రసాదరావు మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు, మానసిక స్థితుల గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమని ఆయన అన్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలకు విద్యార్థులు అలవాటుపడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ వాడకం వల్ల బంగారు భవిష్యత్తుని పాడుచేసుకుని జీవితాన్ని అంధకారమయం చేసుకుంటున్నారని, ఇటువంటి అలవాట్లు కలిగినవారు సమాజంలో ఎటువంటి గుర్తింపు లేని ఒక నీచ సంస్కృతి కలిగిన వ్యక్తులుగా నిలిచిపోతారని ఆయన అన్నారు మాదక ద్రవ్యాలు అమ్మడం మాత్రమే నేరం కాదని వాటిని వినియోగించినా, డ్రగ్స్ కలిగి ఉన్నా నేరస్తులేనని, అటువంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, విద్యార్థులైన మీరు ఈ దేశ భవిష్యత్తు అని, దేశాభివృద్ధిలో విద్యార్థులు,యువత కీలక పాత్ర పోషించాలని, ఒక్కసారి పోలీసు రికార్డుల్లోకి వెళ్లిన విద్యార్థులు, యువకులు, వారి జీవితంలో ఒక మాయని మచ్చగా మిగిలి పోతారని కావున దయచేసి డ్రగ్స్ జోలికి పోకుండా మెలగాలని, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ను నిర్మించాలని ఆయన తెలిపారు. నక్కపల్లి ఎస్ఐ శిరీషా, పలు కాలేజీల విద్యార్థులు, పోలీసు సిబ్బంది, కాలేజీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల పక్షాన ముఖ్యమంత్రి ఉండి గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు -నిర్వాసితుల సమస్యలు గవర్నర్ దృష్టికి

### నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకపోతే 4వ తేది తరువాత నుండి పోరాటానికి సిద్ధం

కూనవరం, జూన్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పోలవరం నిర్వాసితుల పక్షాన ఉంటారో లేక కాంట్రాక్టర్లు ప్రజలను దోచుకునే వారి పక్షాన ఉంటారో నిర్ణయించుకోవాలని రాష్ట్ర సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితుల పోరు కేక పాదయాత్ర సోమవారం కూనవరం చేరుకుంది. వీఆర్పురం మండలంలో పాదయాత్ర ముగించుకుని వస్తున్న సందర్భంలో శబరి వంతెన నుండి బృందానికి ఘన స్వాగతం లభించింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పేదల పక్షాన ఉన్నారనుకుంటే ఈపాటికి నిర్వాసితులకు న్యాయం జరిగేదని, కానీ ఈ ముఖ్యమంత్రి పేదల పక్షాన లేరని స్పష్టమవుతుందని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం పూర్తి పునరావాసం ఇచ్చి గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర పార్టీ ప్రతినిధి బృందం ఈరోజు గవర్నర్ను కలవనున్నామని అన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని, కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మాణం జరుగుతుందని, కానీ నిర్వాసితులకు నిధులు ఇవ్వనంటుందని కేంద్ర ప్రభుత్వ విధానాన్ని దుయ్యబట్టారు. కేంద్ర ప్రతినిధిగా ఉన్న గవర్నర్ను కలిసి నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే నిర్వాసితుల సమస్యలను చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వాసితుల సమస్యలపై స్పందించకపోతే వచ్చే నెల నాలుగో తేదీ తర్వాత నిర్వాసితుల ప్రతి గ్రామం పోరాటానికి సిద్ధమవుతుందని కూడా హెచ్చరించారు. ప్రాజెక్టు నిర్వాసితులలో కేవలం 11 శాతం మాత్రమే సహాయం అందిందని మిగతా 89 శాతం నిర్వాసితులకు ఎటువంటి సహాయం ఇప్పటికీ అందలేదని వివరించారు. 80 శాతం గ్రామాల ప్రజలు అల్లకల్లోలంగా ఉన్నారని, నిర్వాసితులంతా కంటిమీద నిదుర పట్టని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం గుర్తించిన గ్రామాలలో కూడా ఇప్పటికీ ప్యాకేజీ అందలేదని అన్నారు. ఏడు మండలాలకు పునరావాసం కల్పించలేని ప్రభుత్వం, ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా పరిపాలిస్తుందని విమర్శించారు. ఇదేనా సుపరిపాలన అంటే అని రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు. గత ఏడాది కాపర్ డ్యామ్ వలన విలీన మండలాలలో జరిగిన నష్టం అపారమని, మళ్లీ వరదలు వస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచిందన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని చెప్పి నిర్వాసితులకు పునరావాస నిధులు బాధ్యత కాదని అంటుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ హక్కులు సాధించడానికి, పోలవరం ప్రాజెక్టు నిధులు తీసుకురావడానికి మోడీపై తిరుగుబాటు చేయవలసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మౌనంగా ఉన్నారని విమర్శించారు. ఈ సభలో ఎమ్మెల్సీ ఇర్ల వెంకటేశ్వర రావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, కొమరం పెంటయ్య, మేకల నాగేశ్వర రావు, మహిళా సంఘం నాయకురాలు కుంజా రాధ, తదితరులు పాల్గొన్నారు. జనసేన, సిపిఐ, కాంగ్రెస్ తదితర పార్టీ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.

## కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో నట్టల నివారణకు మందులు



పాయకరావుపేట రూరల్, జూన్ 26 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం వి కొత్తూర్‌గ్రామంలో సోమవారం ఎలమంచిలి కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో హరిజన ఉపప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పశువైద్యశాస్త్రవేత్త డాక్టర్ విజయరాజ్యం 70మేకలకు, 40గొర్రెలకు నట్టలనివారణకు మందులు వేసారు. ఇందుకు సంబంధించి మేకలు, గొర్రెల పెంపకందారులకు తగిన జాగ్రత్తలు తెలియజేశారు. తాండవాద్రేతు ఉత్పత్తిదారుల సంఘం సంచాలకులు వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సీఈవో జీవిసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్‌లో వసుదా ఫార్మాకెమికల్ లిమిటెడ్ క్యాంపస్ ఇంటర్వ్యూలు

పాయకరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధసంస్థ స్పేస్ డిగ్రీకళాశాల నందు వసుదా ఫార్మాకెమికల్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్‌వారి ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు సోమవారం నిర్వహించారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల నుండి వివిధకళాశాలలనుండి ఫైనల్ ఇయర్ బిఎస్సీ,ఎంఎస్సీ కెమిస్ట్రీ చదువుతున్న అలాగే పూర్తయిన విద్యార్థులు సుమారు 150మంది పాల్గొన్నారు. ఈక్యాంపస్ ఇంటర్వ్యూలకు హాజరైన సంస్థ డిప్యూటీమేనేజర్ హెచ్ఆర్ ప్రిథ్వీచంద్ర మాట్లాడుతూ వసుధఫార్మాకెమికల్ కంపెనీ గురించి ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థులకు పూర్తిఅవగాహన కలుగజేసారు. అనేకరకాల సంస్థ సంబంధించిన పద్ధతులను, నియమాలను తెలియచేస్తూ ఎంపికప్రక్రియ నిర్వహించారు. తదుపరి సెలక్షన్ ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు వ్రాతపరీక్షలు నిర్వహించి ఎంపికైన విద్యార్థులకు హెచ్ఆర్ రౌండ్‌లను నిర్వహించారు. ఎంపికప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసి 50 మంది విద్యార్థులను వసుధ ఫార్మాకెమికల్ లిమిటెడ్ కంపెనీలో క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అనాలసిస్, ప్రొడక్షన్ విభాగాలలో పనిచేసేందుకు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీరాజు తెలియచేసారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ సిహెచ్‌వి కె నరసింహారావు, సహాయకార్యదర్శి విజయప్రకాష్ అభినందనలు తెలియచేసారు. ఈకార్యక్రమంలో మేనేజర్ (ప్రొడక్షన్) విశ్వేశ్వరాచార్యులు, టీఐజీఏప్రభాకరమూర్తి, మేనేజర్ (క్యుఎ)ఎంప్రకాష్, అసిస్టెంట్ మేనేజర్ (హెచ్ఆర్) డివిధర్మరాజు, సీనియర్‌మేనేజర్ (ప్రొడక్షన్) పిలక్ష్మీనారాయణ, జూనియర్ మేనేజర్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ పెనుగొండ సుబ్బారావు పాల్గొన్నారు.

## గృహసంపర్క్ కార్యక్రమం పట్ల కరపత్రాల పంపిణీ

నక్కపల్లి, జూన్ 26 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్లలో సోమవారం బిజెపినాయకులు గృహసంపర్క్ కార్యక్రమం పట్ల ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమంతో పాటుగా స్టిక్కర్లు అంటించడం చేసారు. అలాగే 9090902024 నెంబర్‌కు మిస్డ్‌కాల్ చేయించారు. భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గత 9ఏళ్లపాలనా హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉత్తరాంధ్రా కిసాన్మోర్చా జోనల్ ఇంచార్జ్ పాలకపాటి రవిరాజు, పార్లమెంటులకన్వీనర్లు పైల కనకరాజు, ప్రధానకార్యదర్శి ఆడారిఅప్పారావు, మాజీసర్పంచ్ దాసరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యోగా పోటీల్లో చోడవరం విద్యార్థుల ప్రతిభ

చోడవరం, జూన్ 26, ప్రభాతవార్త:



జిల్లాస్థాయి యోగా పోటీల్లో చోడవరం విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఈనెల 25న అనకాపల్లి శ్రీరామచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్ నెస్ ఆధ్వర్యంలో కోలవర్తి భవన్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ గురువు పుర్రేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న 8 నుంచి 10సంవత్సరాల విభాగంలో హేమంత్ శ్రీను మొదటిస్థానం బాలికల విభాగంలో వర్రిని యాదవ్ నాలుగో స్థానం, 11 నుంచి 12 సంవత్సరాల బాలుర విభాగంలో హరినిధ్ర మొదటి స్థానం, ధనుష్ మూడో స్థానం, ఎస్‌వీయాదవ్ నాలుగో స్థానం, 13 నుంచి 14 సంవత్సరాల బాలుర విభాగంలో పీ.క్రాంతికిసాగర్ మొదటి స్థానం, పీ.పూర్ణచంద్రరావు రెండో స్థానం, పీ. హరీష్ మూడో స్థానం బాలికల విభాగంలో పీ.వెన్నెలశ్రీ మొదటి స్థానం, 15 నుంచి 20సంవత్సరాల బాలుర విభాగంలో పీ.పవన్‌కుమార్ మొదటి స్థానం, బాలికల విభాగంలో ఎం.శ్రీహిత మొదటి స్థానం సాధించారు. ఈ పోటీలలో 11 మంది విద్యార్థులు విజయం సాధించినట్లు పతంజలి యోగా శిక్షణ కేంద్రం ఛైర్మన్ వసుమర్తి ఆశోక్ తెలిపారు. ఈ విజేతలను డాక్టర్ బంగారుకృష్ణ వుప్పల నానాజీ యోగా టీచర్స్ బోయిపల్లి గణేష్ కొట్నాపు హరికిరణ్ యోగ కేంద్ర సభ్యులు చోడవరం ప్రముఖులు ప్రజలు అభినందించారు.

## బాలికను హింసించిన స్వామిజీని కఠినంగా శిక్షించాలి

చోడవరం, జూన్ 26, ప్రభాతవార్త




15ఏళ్ల వయసు గల బాలికను గత రెండు సంవత్సరాలుగా గదిలో బంధించి గొలుసుతో కట్టి రోజూ గంజి, అన్నం పెడుతూ కామ కృత్యాలకు కూడా బయటకు పోకుండా గదిలో నిర్బంధించి లైంగికంగా వేధించి అత్యాచారం చేసిన స్వామిజీకి వెంటనే కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.భాస్కర్ డిమాండ్ చేశారు. అలాగే దేశ వ్యాప్తంగా అన్ని మత ఆధ్యాత్మిక కేంద్రాలలో ఆశ్రమాలలో జరుగుతున్న అకృత్యాలపై కమిషన్ వేసి ప్రభుత్వం దర్యాప్తు చేపట్టి ఆక్రమాలను అరికట్టాలన్నారు. దేశంలో బాలికలపై మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా గట్టి చట్టాలు తీసుకొచ్చి సినిమా టీవీ పోర్న్ సైట్లలో వస్తున్న విష సంస్కృతిని అరికట్టాలన్నారు. 75ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో ఇంకా ఆశ్రమాలలోని మఠాలలో బాబాలు అన్ని చోట్ల కూడా బాలికలకు చిన్నారులకు రక్షణ లేదంటే ఇది కల్పితంగా మన ప్రభుత్వాల లోపమే కావున అనాధ బాలికలకు సరైన విద్యా వైద్యం అందించాలన్నారు. ఇలాంటి దొంగ బాబాలకు కఠిన శిక్షలు అమలు చేసి ఆ చిన్నారులకు న్యాయం చేయాలన్నారు. విద్యాలయాలలో పని ప్రదేశాలలో మహిళలను వేధింపులకు గురి చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో జగదీష్, శ్రీహరి, ఉదయ్‌కిరణ్, రాజారాం, పవన్, గణేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## తమ పాకలకు నిప్పంటించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### పాకల వద్ద నిరసన తెలిపిన బాధితులు

కశింకోట, జూన్ 26 ప్రభాతవార్త



ఎన్నో ఏళ్లుగా పూర్వికులు నుండి సాగులో ఉన్న తమ భూమి పై కొంతమంది కన్నుపడి కబ్జాకు పాల్పడాలని చూస్తున్నారని ఎటువంటి పరిస్థితుల్లో తామ ఈ భూమిని వదులుకునే పరిస్థితి లేదన్నారు. కావలని శనివారం అర్ధరాత్రి తమ భూముల్లో ఉన్న పాకలకు నిప్పంటించి,ఫెన్సింగ్ స్తంబాలను ధ్వంసం చేసి భయబ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు.వివరాలకు వెళ్తే కశింకోట మండలం జమాదులపాలెం గ్రామానికి చేందిన సర్వేనంబర్ 195/1 సుమారు 53 సెంట్లు భూమి తమ పూర్వికులు నుండి పాకలు వేసుకొని ఉంటున్నామని అయితే ఇది పంచాయతీ సంభందించిన భూమంటూ తమ దగ్గర నుండి లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తునారని అవసరమైతే తమ ప్రాణాల కైన తెగిస్తామని ఈ భూమి మేము వదులుకునే సరిస్థితి లేదన్నారు.గ్రామంలో సూపర్ సర్పంచ్ ఎలాగైన ఈ భూమి పంచాయితీ సంబంధించిందని చెప్పి తమ దగ్గర నుండి లాక్కోవలని చేస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో కూడా న్యాయస్థానం లో కేసు వేసి తమ భూమిని మేము స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఇప్పటికైన ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరించడం గ్రామ సూపర్ సర్పంచ్ మానుకోవాలని హితవు పలికారు. విషయాన్ని న్యాయస్థానంతో పాటు పోలీస్ స్టేషన్లో, మంత్రి అమర్నాదిజ్ దృష్టికి కూడ గ్రామ సర్పంచ్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వివరించడం జరిగిందని అన్నారు. తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తగలబెట్టిన పాకలను,ఫెన్సింగ్ స్తంభాలను తొలగించిన వారిపై చట్టపరగా చర్యలు తీసుకోకపోతే ఉధ్యమిస్తామన్నారు. ఈ భూమి ఇనాంభూమిగా రివార్డుల్లో నమోదయి ఉందని అయితే గ్రామ సూపర్ సర్పంచ్, ఈ భూమి పంచాయతీ భూమి అని వాదిస్తున్నార అని అన్నారు. అధికారులు నిజ నిజాలు తెలుసుకుని మేము సాగులో ఉన్న ఈ భూమిని ఇప్పించాలని అలాగే తమకు న్యాయం చేస్తారని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నామన్నారు.పాకలకు నిప్పంటించిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం మాజీ ఉప సర్పంచ్ ఒమ్మి గంగు నాయుడు ఆద్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బయ్యవరం గ్రామ సర్వే నంబర్ 195/1 లో 53 సెంట్లు ఒకే కుటుంబానికి చెందిన 36 మంది స్వాధీనంలో ఉందన్నారు.ఇటివల గ్రామ సూపర్ సర్పంచ్ పలుమార్లు ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు సంబంధిత అధికారులతో తీవ్ర భయబ్రాంతులకు గురి చేశారన్నారు.ఈ విషయమై గతంలో సంబంధిత అధికారులకు పూర్తి ఆదారాలతో వివరించామని అప్పతి నుంచి అధికారులు కూడ ఈ స్థలం పైకి రాలేదని వాపోయారు. ఎన్నో ఏళ్లుగా ఈ స్థలంలో పాకలు నిర్మంచుకొని జీవనం సాగిస్తున్నామని, అయితే శనివారం అర్ధరాత్రి ఈ పాకలను తగలబెట్టారని ఆరోపించారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు. తక్షణమే బాదితులపై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. తేకుంటే తామంతా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఒమ్మి వెంకటరమణ, ఒమ్మి అప్పలనాయుడు, ఒమ్మి కొండబాబు, పల్లా అప్పలనాయుడు, ఒమ్మి శ్రీరామ్మూర్తి, పల్లా అప్పారావు, పల్లా తలుపులమ్మ, ఒమ్మి కుమారి, పల్లా కాసు, పల్లా పార్వతి, దేముడమ్మ, అప్పయ్యమ్మ, లోవతల్లి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం

విశాఖపట్నం, జూన్26, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యమంత్రి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో పద్మనాభం మండలంలో గల బాందేవపపురం పంచాయితీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం ని వాలంటీర్‌కు గృహ సరాధులకు నాయకులకు అవంతి వివరించడం చేసి భాధ్యతతో పనిచేసి ప్రభుత్వంకి మంచి పేరు తీసుకురావలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అధికారులు వైసీపీ ముఖ్య నాయకులు వాలంటీర్లు గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును కలిసిన వైకాపా నేత వీసం

నక్కపల్లి, జూన్ 26, ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామాత్యులు, డిప్యూటీ సీఎం బూడిముత్యాలనాయుడును పట్టణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ ప్రభుత్వ శాఖా డైరెక్టర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మాడుగుల శివారులో గడప గడప కార్యక్రమంలో ఉన్న మంత్రిని వీసం రామకృష్ణ కలిసి పలు విషయాలు చర్చించారు. మంత్రి బూడి ముత్యాలనాయుడు రామకృష్ణకు పదవి రావడం పట్ల అభినందించారు.

## శ్రీమోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని

పాడేరు, జూన్ 26, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొ ండమ్మ అమ్మవారిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ఆలయానికి వచ్చిన మంత్రి రజనికి ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,గౌరవ అధ్యక్షులు డాక్టర్ తమర్భ నరసింగరావు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.మంత్రిని అమ్మవారి గర్భగుడిలోకి తీసుకువెళ్లి ఆమె పేరిట ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించి తీర్ధ ప్రసాదాన్ని అందజేసారు. అనంతరం అమ్మవారిని తొలిసారిగా దర్శించుకున్న మంత్రి రజనికి ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డా.నరసింగరావు,కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,అరకు ఎంపి గొడ్డేటి మాధవి,ఎమ్మెల్యే పాల్గుణ తదితరులు శాలువా కప్పి అమ్మవారి మెమోంటోను మంత్రికి అందజేసి



ఘనంగా సత్కరించారు. అమ్మవారిని మంత్రి రజనితో పాటు వైద్యఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,అరకు ఎంపి గొడ్డేటి మాధవి, విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, గిరిజన సహకారసంస్థ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతిరాణి, పాడేరు ఐటిడిఎ పిఒ వి.అభిషేక్,రంపచోడవరం పిఒ సూరజ్ గనోరే, సహయ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ,ఎస్పీ తుహిన్ సిన్హా, ఎఎస్పీ ధీరజ్, ట్రైకార్ ఛైర్మన్ సతక బుల్లిబాబు, ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు,ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి నాగేశ్వరరావు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్,కటారి శ్రీనివాసనాయుడు, బలరాంమజ్జి, బాలన్న, కొట్టగుల్లి రమేష్‌నాయుడు, పోతురాజు, ముకుందరావు, సిద్దినాతి కొండలరావు, యాదగిరి శ్రీను, నాగు, సోషల్‌మీడియా ఇన్‌చార్జి తెడబారికి సురేష్‌కుమార్, యువజన నాయకుడు చెట్టి వినయ్, కిముడు విశ్వ, ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి,పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, సర్పంచ్ వంతలరాంబాబు, లకే పార్వతమ్మ, పాడేరు ఉప సర్పంచ్ కనకాలమ్మ, వంతాల సీత, కోడా సుశీల, గిడ్డి విజయలక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ తూటంగి సూరిబాబు, వైసిపి నాయకులు కొట్టగుల్లి నాగేంద్ర, బోనంగి వెంకటరమణ, అల్లాడనాగేష్, శ్రీను, నవీన్, మాజీ ఎంపిపి సీదరి మంగ్లన్నదొర, మినుముల కన్నాపాత్రుడు, పాడేరు మండల తహాశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు,పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న ఎంపిపి, జెడ్పీటిసిలు, సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు వివిద శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శించుకోవానికి వచ్చిన మంత్రికి ధింసా నృత్యాలతో, డప్పువాయిద్యాలతో ఘనంగా స్వాగతంపలికారు.

## పాడేరులో ధింసా నృత్యం చేసిన: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని



పాడేరు, జూన్ 26, ప్రభాతవార్త:

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో పర్యటించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు, ప్రజా ప్రతినిధులు,వివిద సంఘాల నాయకులు,కార్యకర్తలు పూలబొకెలను అందజేస్తూ శాలువాలు కప్పుతూ ధింసా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. పాడేరు మెయిన్ రోడ్డు స్టేట్ బ్యాంక్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మల్టీస్పెషాలటీ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి విడదల రజనికీ ఘన స్వాగతం పలికారు.మంత్రి రజని ఘన స్వాగతం పలికే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు ఏర్పాటు చేసిన ధింసా నృత్యాన్ని మంత్రి రజని తిలకిస్తూ ధింసా కళాకారులతో మంత్రి విడదల రజని స్థానిక ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపి మాధవి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర, జిసిసి ఛైర్‌పర్సన్ స్వాతిరాణిలతో కలిసి కొంత సేపు మంత్రి ధింసా నృత్యం చేసారు. మంత్రి ధింసా నృత్యంతో అందరినీ ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి, జిల్లా ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, పాల్గుణ, జిసిసి ఛైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, ట్రైకార్ ఛైర్మన్ సతక బుల్లిబాబు, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు పార్టీ శ్రేణులు, జెడ్పీటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో శ్రీమల్టీస్పెషాలటీ హస్పటల్‌ను ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని


### ధింసా నృత్యాలతో డప్పువాయిద్యాలతో మంత్రికి ఘన స్వాగతం



పాడేరు, జూన్ 26, ప్రభాతవార్త

పాడేరు మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మల్టీస్పెషాలటీ హస్పటల్ ప్రారంభోత్సవం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చేతులు మీదుగా సోమవారం అట్టహసంగా ప్రారంభం అయింది. శ్రీ మల్టీస్పెషాలటీ హస్పటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి విడుదల రజని ఘన స్వాగతాన్ని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నరసింగరావు ఏర్పాటు చేసి ధింసా నృత్యాలను ఘన స్వాగతం పలికారు. ఆస్పత్రి ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి రజని ముందుగా రిబ్బన్ కట్ చేసి శ్రీ మల్టీస్పెషాలటీ హస్పటల్ ను ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రిలో మంత్రి ప్రత్యేక పూజలను నిర్వహించి ఆస్పత్రిలో ఉన్న పలు విభాగాలను ప్రారంభించారు. ఆస్పత్రిలో ఉన్న ఆధునిత పరికరాలను పరిశీలించారు. ఈ ఆస్పత్రిలో అన్ని రకాల అత్యాధునిక వైద్య సేవలను అందించనున్నామని డాక్టర్ నరసింగరావు మంత్రికి వివరించారు.ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక్టర్ తమర్భ నరసింగరావు,అరకు ఎంపి గొడ్డేటి మాధవి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జిసిసి ఛైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, ట్రైకార్ ఛైర్మన్ బుల్లిబాబు, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, కొట్టగుల్లి సుబ్బారావు, పాడేరు, అరకు నియోజక వర్గంలో ఉన్న జెడ్పీటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, వివిద శాఖల అధికారులు, వైసిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజెన్సీలో మెరుగైన వైద్యసేవలు అందించండి



### రాష్ట్ర వైద్య ప్రిన్స్‌పల్ కార్యదర్శి ఎం.తిరుమల కృష్ణబాబు

పాడేరు, జూన్ 26, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ప్రిన్స్‌పల్ కార్యదర్శి ఎం.తిరుమల కృష్ణబాబు అన్నారు.సోమవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో వైద్యధికారులు,సిడిపిఒలతో వైద్య ఆరోగ్య సేవలు,అంగన్‌వాడీల్లో పోషకాహానం సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులను పది రోజులు ముందుగానే గర్భిణీ స్త్రీల వసతి గృహాలకు తరలించాలని తిరుమల కృష్ణబాబు సూచించారు. అరకువేలీ, చింతూరులలో బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఆస్పత్రులకు సరఫరా చేస్తున్న మందులు నిల్వలపై ఆరా తీసారు. పిహెచ్‌సిల నుండి వచ్చిన ఇండెంటుల ప్రకారం మందులను సరఫరా చేయాలన్నారు. మాతా శిశు వైద్య సేవలపై ఆయన ఆరా తీసారు.పాఠశాల విద్యా విభాగం, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పరి చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు,జిల్లా ఆస్పత్రిలో అందిస్తున్నవైద్య సేవలను వివరించారు. అనంతరం కుష్టువ్యాధి నిర్మూలపై రూపొందించిన గోడ పత్రికను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్ సలిజామల,జెసి జె.శివశ్రీనువాసు, పాడేరు, రంపచోడవరం ఐటిడిఎ పిఒలు అభిషేక్, సూరజ్‌గనోరే, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, వైద్య అధికారులు, సిడిపిఒలు పాల్గొన్నారు.

## బోట్లు తయారీపై బొందిగుర్రన్న ఫిర్యాదు

నక్కపల్లి, జూన్ 26 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామానికి చెందిన బొందిగుర్రన్న బోట్లు తయారీవల్ల వచ్చే అనర్ధాలపై చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించాలంటూ సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్‌కు వినతిపత్రం అందచేసారు. రాజయ్యపేట గ్రామంలో సముద్రంపై వెళ్లేఫైలట్‌బోట్లను తయారుచేసే చిన్నపరిశ్రమను వాళ్ళఇంటివద్దే షెడ్లు నిర్మించుకుని ఫైలట్‌బోట్లు తయారు చేస్తున్నారని తెలిపారు. పిక్కివిశ్వనాధం, మల్లెఅప్పన్న ఈ ఇద్దరు వ్యక్తులు వాళ్ళఇంటివద్దనే పునరావాసంలో ఫైలట్‌భోట్లు తయారుచేయడం వలన వీటికి వాడే రసాయనం వలన వీరు తయారుచేసే క్రమంలో వచ్చే దుర్వాసన వల్ల అనేకరోగాలు వచ్చి ఇబ్బందిపడుతున్నట్లు తెలిపారు. వీటివల్ల శ్వాసకోశవ్యాదులు అనేకరోగాలు వ్యాపిస్తున్నట్లు తెలిపారు. బోట్లు తయారుచేసే క్రమంలో అగ్నిప్రమాదాలు అలాగే ఇళ్ళమధ్య ఉండటం వలన ప్రాణహాని జరిగే ప్రమాదం ఉందని ఎటువంటి సేఫ్టీ పాటించకుండా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు తెలిపారు. అనుమతులు ఉన్నాయో లేవో అన్న విషయంపై విచారణ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా స్పందనలో ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

## జగనన్న కిట్లు పంపిణీ

రాజవొమ్మంగి, జూన్ 26, ప్రభాతవార్త

రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం.రాజాదినకర్ అద్యక్షతన సోమవారం జగన్నన విద్యాకానుక కిట్లు, జగన్నన ఆణిముత్యాలులో నగదు పంపిణీ కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గొల్లపూడి రమణి, వైస్‌యంపిపి చప్పా సత్యచంద్రరాణి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, విద్యాకమిటీ ఛైర్మన్ కె.గంగరాజు విద్యార్దులకు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ కాదుల గంగరాజు, హెచ్‌ఎం. యం.రాజా దినకర్, ఉపాధ్యాయులు శేఖర్‌బాబు, మొల్ల కృష్ణ, కొచ్చా అర్జున్, జంపా రాంబాబు, పెంటన్నదొర, వజ్రపు చిన్నబ్బాయి, వైసిపి నాయకులు చీడిపల్లి అప్పారావు విద్యార్ధులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

5వ పేజీ తరువాయి

భవితను మలుచుకో డ్రగ్స్ ఎన్డ్ ఆల్ డ్రీమ్స్ డ్రగ్స్ ను వదులుకో భవితను మలుచుకో డ్రగ్స్ యువతా మేలుకో డ్రగ్స్ కు బానిస కావద్దు... కన్నవాళ్లకు కడుపుకోతను మిగల్చవద్దు వంటి నినాదాలతో కూడిన గోడపత్రికలను సంస్థ డైరెక్టర్లు డి చంద్రం ఏ వి వి సూర్యప్రతాప్, సిజిఎం అచ్చి రవికుమార్, ఆంధ్రప్రదేశ్ ఏంటి డ్రగ్స్ అండ్ ఏంటి అల్కహాల్ కాంపెయిన్ కన్వీనర్ సురేష్ చేత, డాక్టర్ సంతోష్ లిఖిత బేత తదితరులతో కలిసి సీఎండి విడుదల చేశారు.

## అజ్ఞాని అయిన పవన్ కళ్యాణ్

5వ పేజీ తరువాయి

ఏదో అన్యాయం జరిగిపోతుంది అని మాట్లాడడం పూర్తిగా ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తున్న అర్చకులు పురోహితులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా మేలుచేసే జీవో తెచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి దక్కుదుందన్నారు. ప్రతి పురుహితుడికి ఆర్థిక సహాయం అందుతుందా లేదా అనే విషయం కూడా తెలుసుకోలేక పోతున్న పవన్‌కళ్యాణ్. వంశపారంపరంగా పురోహితం చేసుకుంటున్న పురోహితులకు చట్టభద్రత తెచ్చింది కూడా జగన్మోహన్‌రెడ్డే అని, పవన్ కళ్యాణ్ నువ్వు ఏదో ఎన్నికల్లో నాలుగు ఓట్లు తెచ్చుకుందామని నీ పార్ట్నర్‌కి మేలు చేసేవిధంగా ఆయన చెప్పినట్టు ఏది పడితే అది మాట్లాడితే అబ్బాసు పాలు అవుతావు తప్ప ప్రజల మన్నలను పొందలేవు గుర్తించుకో ఇంకోకసారి జగన్మోహన్‌రెడ్డి గురించి లేదా సుబ్బారెడ్డి గురించి ఏది పడితే అది మాట్లాడితే నీ పర్సనల్ లైఫ్ గురించి కూడా మేము కూడా ప్రచురణ మొదలు పెడతాం జాగ్రత్త. నువ్వు ఏదో జగన్మోహన్‌రెడ్డిని గద్దె దించేసి చంద్రబాబునాయుడును చేయాలని చూస్తున్నావు తప్ప నువ్వు ముఖ్యమంత్రి అయి ఆంధ్ర ప్రజలకు ఫలానా మంచి పని చేస్తానని ఒక మాట కూడా ననువ్వు చెప్పలేకపోతున్నావు గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకుడైన జగన్మోహన్‌రెడ్డిని విమర్శిస్తాం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయననే విమర్శిస్తావు అంటే నువ్వు చంద్రబాబునాయుడుకు మద్దతుదారుడువా కాదా? నేను వెళ్లి గోదావరి జిల్లాలలో అన్ని అసెంబ్లీ పార్లమెంట్ స్థానాలను గెలుచుకుకుంటాను అనే వాడు మగవాడు, వైసీపీకి ఒక సీటు కూడా రానియకుండా చూసుకుంటాను అనే వాడిని ఏమనాలో నువ్వే నిర్ణయించుకో దీన్ని బట్టి అర్ధమవుతుంది. చంద్రబాబు నిన్ను గోదావరి జిల్లాలో పర్యటించమని చెప్పి మా కాపు సోదరులను రెచ్చగొట్టించి రాజకీయం చేయాలని చూస్తున్న సంగతి పవన్ కళ్యాణ్ నువ్వు నీ పార్ట్నర్ చంద్రబాబునాయుడు ఎన్ని కుయుక్తుల పన్నిన ఏ ఒక్కరు కూడా మీకు మద్దతు ఇవ్వరు ఇది తథ్యం.

## పాఠశాల స్థాయి నుంచి ఆంగ్ల విద్యకు ప్రాధాన్యత

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఆంగ్ల భాషను బోధించే కార్యక్రమాన్ని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుందని సంబంధించి ఒక విదేశి సంస్థతో కూడా ఒప్పందం కుదుర్చుకుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ చెప్పారు. కోరమండల్ సంస్థ ఆర్థిక సహాకారంతో మింది జిల్లాపరిషత్ హై స్కూల్ సుమారు 8 లక్షల రూపాయల వ్యయంతో ఆధునికరించిన సైన్స్ ల్యాబ్ ను మంత్రి అమర్నాధ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి అమర్నాధ్ మాట్లాడుతూ వివిధ కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యత కింద మంజూరు చేసే నిధులతో గత ప్రభుత్వం హయాంలో పాఠశాలలలో టాయిలెట్లు స్కూల్ ప్రహరీ గోడలు నిర్మించేందుకు బెంచీలు కొనుగోలు చేసేందుకు వినియోగించే వారిని అయితే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వమే నాడు నేడు పథకం కింద పాఠశాలల సంపూర్ణ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. నాడు నేడు పథకం కింద రాష్ట్రంలో 45వేల పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పరు. దేశంలోని కార్పొరేట్ స్కూల్‌లలో కూడా లేనివిధంగా రాష్ట్రంలోని 30వేల క్లాసు రూములలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. గత ఏడాది ఎనిమిదో తరగతి చదువుతున్న ఐదు లక్షల మంది విద్యార్థులకు ట్యాబులు అందజేశామని, ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు ట్యాబులు అందజేస్తామని అమర్నాధ్ చెప్పారు. దేశంలోన మరే రాష్ట్రంలో లేని విధంగా సంవత్సరానికి 15వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తున్నామని తెలిపారు. నేటి విద్యార్థులు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతారన్న ఉద్దేశంతో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యకు ఇంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ కోరమంల్ సంస్థ మరిన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేటర్ గుడివాడ అనూష మాట్లాడుతూ పిల్లల అభ్యున్నతికి కోరమండల్ సంస్థ అందజేస్తున్న సహాకారాన్ని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యస్తోందని విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తిసికువచ్చిందని చెప్పారు కోరమండల్ సంస్థ హెచ్ ఆర్ హెడ్ ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిని తమ సంస్థ సామాజిక బాధ్యతగా తిసికుంది అని చెప్పారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వానికి తాము చేతనైనంత సాయం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 62వ వార్డు వైఎస్ఆర్సిపీ ఇన్‌చార్జి గుడివాడ లతీష్, మండల విద్యాశాఖ అధికారి సునీల్, కోరమండల్ సంస్థ సిఎస్ఆర్ హెడ్ జయగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 28న ఇన్ఫోసిస్ ప్రారంభం

5వ పేజీ తరువాయి

ఆఫీస్ పెడతామని ప్రకటించిన ఇన్ఫోసిస్. ఇప్పుడు డెవలప్మెంట్ సెంటర్‌గా అభివృద్ధి చేసింది. తొలివిడతలో 650 మంది సామర్థ్యంతో సేవలకు శ్రీకారం చుడుతోంది త్వరలోనే 100 మందితో సెంటర్ నడిపేందుకు సిద్ధమవుతోంది. తమ క్యాంపస్‌కు ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఐటీఎనేబుల్డ్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న అభ్యర్థుల్ని ఇప్పటికే ఇన్ఫోసిస్ ఆహ్వానించినట్టు సంస్థ అధికారులు ఇటీవల జరిగిన సీఐఐ సదస్సులో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బీచ్ ఐటీ కాన్సెప్ట్‌ని ప్రమోట్ చేస్తుండటంతో దిగ్గజ సంస్థలు విశాఖకు క్యూ కడుతున్నాయి. దీంతో సాగరనగరం విశాఖపట్నం సరికొత్త కళ సంతరించుకుంటోంది రాష్ట్రానికి పరిపాలన రాజధానిగా మారుతున్న విశాఖ నుంచి త్వరలోనే పరిపాలన సాగించనున్నట్టు ఇప్పటికే సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. మే 3వ తేదీన విశాఖపట్నంలో ఆదానీ డేటా సెంటర్‌కు సిద్ధమైన ఇన్ఫోసిస్ కార్యాలయం సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. రూ. 14.634 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తారు. దీనివల్ల దాదాపు 25వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి, ఇది దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌గా మారనుంది విప్రో, మైక్రోస్టాఫ్ట ఐబీఎం టీసీఎస్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీలు విశాఖపట్నం నుంచి కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే పలు ఐటీ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో భేటీ అయ్యారు. అతి త్వరలోనే విశాఖపట్నం ఐటీ హబ్‌గా అవతరించనుందని ఐటీ అసోసియేషన్ ప్రతినిధులు చెబుతున్నారు.

## పరిశ్రమల స్థాపనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

5వ పేజీ తరువాయి

పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో ఉద్యోగుల కొరత ఉందనే విషయాన్ని అధికారులు ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రభుత్వానికి నివేదిక తయారు చేయాలని పేర్కొన్నారు. బ్యాంకులు ద్వారా రాయితీతో కూడిన చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రతి జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని చెప్పారు. అనంతరం సమావేశ అజెండాలోని అంశాలను కులంకుశంగా పరిశీలించి అధికారులు, డైరెక్టర్లతో చర్చించి ఆమోదించారు. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతం అవ్వడంతో అందరికి ఛైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించి సమ్మిట్ బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఇడి గోపాలకృష్ణ, ఎస్ఇడి.అనిల్‌కుమార్,ఎడి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎపిఎంఎస్ఎంఇడిసి ఆయా జిల్లాల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి ఒక సిద్ధాంతం అంటూ ఏమి లేదు

5వ పేజీ తరువాయి

కులాల మధ్య, కుటుంబాల మధ్య కుంపట్లు పెడతారని గద్దె ఎక్కేందుకే ఇటువంటి అరాచకాలకు పాల్పడటం వారికి నిత్యకృత్యమని అన్నారు. అయితే అసలు తీర్పరులైన ప్రజలకు ఇటువంటి వారికి ఎక్కడ వాతలు పెట్టాలో ప్రజలకు బాగా తెలుసన్నారు.

**'గడప గడపలో ఘనస్వాగతం'**

99 శాతం హామీలను నెరవేర్చిన ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? ఇంకా ఏమైనా సమస్యలున్నాయా? అంటూ గడప గడపను పలుకరిస్తున్న నాయకులను చూడటం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇదే తొలిసారని అది జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సాధ్యపడిందని విజయసాయిరెడ్డి అన్నారు. ఇప్పటి వరకు 83,83,908 గృహాలను సందర్శించిన ఎమ్మెల్యేలకు గడప గడపలో ఘనస్వాగతం లభించిందన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు సిఎం జగన్ లేఖను అందిస్తూ ప్రజలతో మమేకం అవుతున్నారని అన్నారు. ఇప్పటి వకు 9,316 సచివాలయాల సందర్శన పూర్తయ్యిందని,ఒక్కో సచివాలయం పరిధిలో రూ.20 లక్షల విలువైన పనులు గుర్తించారని తెలిపారు. అలాగే ఇప్పటికి 6,554 పనులు పూర్తవ్వగా,మరో 37,725 పనులు అప్లోడ్ అయినట్టు తెలిపారు. రాష్ట్రంలో న్యాయవాదులకు సామాజిక భద్రతకోసం వారి కెరీర్ ప్రారంభంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జూనియర్ లాయర్లకు వారి కెరీర్ ప్రారంభంలో 3 సంవత్సరాలపాటు న్యాయవాదులకు మద్దతుగా నెలకు రూ.5,000లు లా నేస్తమ్ పథకం కింద ఆర్థిక సహాయాన్ని జమ చేస్తారని ఇది దేశంలోనే వినూత్న పథకమన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం పౌర విమానయాన శాఖ మంత్రి జెఎం సింధియాను కలసి పౌరవిమానయానానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. రానున్న 10 సంవత్సరాల్లో భారత్ బలమైన 7 ట్రిలియన్ల ఆర్థికశక్తిగా ఎదుగుతుందని హెచ్‌ఎస్‌బిసి తాజా నివేదిక వెల్లడించిందని విజయసాయిరెడ్డి అన్నారు. దేశంలోనిఅపార మానవవనరులు,ఎదగాలనే తపన ఉన్న మధ్యతరగతి,వాణిజ్య ,పారిశ్రామికీకరణ పురోగతి కోసం భారత ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకృత విధానాల కారణంగా దేశం గణనీయమైనవృద్ధి దిశగా అడుగులు వేసు ్తందని ఆ నివేదిక తెలిపిందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడికి ఈజిప్టు అత్యున్నత గౌరవ పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది నైల్ (కిల్దత్ ఎల్ నిల్) లభించడం భారతీయులందరికి గర్వకారణమనిఅన్నారు. ఇంతకుముందు కూడా పపువా న్యూగినియా, ఫిజి, భూటాన్,మాల్దీవులు,సౌదీ అరేబియా సహా 12 దేశాలు ప్రధాని నరేంద్రమోడీని ఇలాగే సత్కరించాయని అన్నారు. ప్రపంచ స్థాయిలో మన ప్రధానికి ఉన్న ఆదరణకు ఇది నిదర్శనమని అన్నారు. భారతదేశం విడిపోయే అవకాశం ఉందని ఒబామా చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ముఖ్యంగా ఇప్పుడు అత్యున్నతమైన జీవన శైలిని కొనసాగించడానికి ఫెయిర్ ఇంటర్వ్యూలు మరియు చర్చలపై ఆధారపడుతున్నటుట అనిపిస్తోందని ఆయన అన్నారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త




స్థానిక డాక్టర్ వియస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవాపథకం పోలీస్ డిపార్ట్మెంట్ ఎక్సైజ్ విభాగం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ ప్రారంభించారు. అనంతరం యస్ఇ బి ఇన్స్పెక్టర్ సీతమ్మధార యం వెంకట్రావు వారి సిబ్బంది మాదకద్రవ్యాలు దుష్ప్రభావాల గురించి ప్లకార్డ్స్ ని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి ఉమామహేశ్వరరావు డాక్టర్ టి సామ్యూల్ డేవిడ్ రాజులు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాదకద్రవ్యాలను అరికట్టడం మరియు ఆరోగ్యవంతమైన సామాజాన్ని ఏర్పరచడానికి విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రవిబాబు డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి డాక్టర్ జి లక్ష్మణరావు, డాక్టర్ ఆర్ కుసుమకుమారి, డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద డాక్టర్ సంధ్యారాణి మరియు అనేకమంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రిజర్వు బ్యాంకు చర్యలతో దేశంలో సహకార బ్యాంకుల ప్రగతి మందగించింది




విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

రిజర్వు బ్యాంకు చర్యలతో దేశంలో సహకార బ్యాంకుల ప్రగతి మందగించిందని విసిబి చైర్మన్ ఎమిరటస్ మానం ఆంజనేయులు వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పెరుగుతోందని గణాంకాలు చెప్తున్నాయనీ సహకర ఆర్థిక రంగాన్ని కూడా ఎదగనివ్వాలని అన్నారు. ఆర్బిఐ స్వతంత్రం కోల్పోయిందని వ్యాఖ్యానించారు. సహకార రంగాన్ని అదుపు చేయటంకోసమే అంటూ ప్రత్యేకంగా రూల్సు పెడుతున్నారన్నారు. ముఖ్యంగా సంస్థాగత డిపాజిట్లు సహకార బ్యాంకులకు రాకుండా చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరావు మాట్లాడుతూ బ్యాంకు 2022–23 ఆర్థిక సంవత్సరానికి 73.14 కోట్ల లాభాల ఆర్జించిందని జరిగిందని తెలియజేశారు. ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు 108వ వార్షిక మహాజన సభ ఈనెల 25న విశాఖ నగరంలోని మద్దిలపాలెంలోగల మాగంటి రవీంద్రనాథ్ చౌదరి కాకతీయ కన్వెన్షన్ సెంటర్లో జరిగిందన్నారు. దాదాపు 93వేల మంది సభ్యులకు ప్రాతినిధ్యం వహించే ఎన్నికైన 418మంది ప్రతినిధులకుగాను 336మంది వివిధ బ్రాంచిల నుండి హాజరయ్యారని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వార్షిక నివేదికపైన వివిధ తీర్మానాలపైన భవిష్యత్ లక్ష్యాలపైన జరిగిన చర్చలలో 26మంది ప్రతినిధు పాల్గొన్నారని తెలిపారు. సభ్యులు సంక్షేమ పథకాలలో భాగంగా అమలు చేస్తున్న వైద్య ఖర్చుల తిరిగి చెల్లించే పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు సంవత్సరాల పాటు నిర్వహణలో లేని ఖాతాలు లేక క్లెయిమ్ చేయని డిపాజిట్లు రిజర్వుబ్యాంకు నిర్వహిస్తున్న డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎవేర్నెస్ నిధికి వెళ్ళకుండా లబ్దిదారులను గుర్తించి అందించేందుకు నిర్దిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈసమావేశంలో విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి వి నరసింహామూర్తి, బ్యాంకు సీనియర్ వైస్ చైర్మన్ ముదిపర్తి రాఘవరావు, డైరెక్టర్ కాకి భవాని సూర్యలేని నాగభూషన్ చైదరి, ఉప్పలపాటి పార్వతీదేవి, తెన్నేటి పద్మావతి తదితర డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం క్రైస్తవులకు చేసేందేమి లేదు

### -క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఉరుకూటి డేవిడ్

జగదాంబ, జూన్26, ప్రభాతవార్త



క్రైస్తవులకు చేసేందేమి లేకపోగా చర్చి పాస్టర్లను హింసించినా, చర్చిలను ధ్వంసం చేసిన సంఘటనలు వైసిపి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. జాన్వెస్లీకి కనిపించలేదా, అలా మాట్లాడడం ఆయనకు తగదని టిడిపి జిల్లాపార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఉరుకూటి డేవిడ్ పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవుడని చెప్పుకునే జగన్రెడ్డి క్రైస్తవులకుచేస్తున్న మోసం ఇప్పటికే క్రైస్తవులు తలదించుకునే విధంగా ఉందన్నారు. ఈ ముఖ్యమంత్రి వైఎస్ జగన్రెడ్డి నాలుగేళ్ళలో క్రైస్తవులకు చేసిందేమి లేకపోగా చర్చి పాస్టర్లను హింసించినా, చర్చిలను ధ్వంసం చేసిన, క్రిస్టియన్ మినిస్ట్రీస్ భూములను దోచుకున్నా, నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. అంతేకాకుండా క్రైస్తవులను నమ్మించి, రాష్ట్రంలో ఉన్న ఉద్యోగస్తుల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఒసిలలో ఉన్న క్రైస్తవ కటుంబాలను దు:ఖసముద్రంలో ముంచేసారన్నారు. రాజకీయ స్వలాభంకోసం అలంకార ప్రాయమైన పదవులు ఇచ్చారని, వాటివల్ల ఏమాత్రం క్రైస్తవ సమాజానికి న్యాయం జరగలేదన్నారు. క్రైస్తవ్యం ఒక మతం కాదని, ఒక మార్గం అని గుర్తెరిగి మతం మార్చడం కాదు వారి కుటుంబ స్థితి గతులు మార్చాలని చంద్రబాబు అనేక పర్యాయాలు చెబుతూ వచ్చారని వివరించారు. అయితే వీటిని వక్రబుద్దితో ఆలోచించినా వైఎస్సార్సీపి నాయకులు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో క్రైస్తవ మైనార్టీ సహోదరుల పిల్లలకు విదేశాల్లోచదువుకోవడానికి విదేశీ విద్యకింద ఒక్కొక్కరికి 10 లక్షలు ఇచ్చి ఉన్నతమైన స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో 68 మందికి ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. అంతేకాకుండాస్వయం ఉపాధి కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు సబ్సిడీతో 4037 మందికి 35 కోట్ల 70 లక్షల 56వేలు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. క్రైస్తవ మహిళలకుతన కాళ్ళమీద నిలబడాలని ప్రతిమహిళకు కుట్టుమిషన్ ఇచ్చి ప్రోత్సహించారని, నిరుపేద క్రైస్తవ కుటుంబాలపిల్లలకు వివాం చేసుకుంటే 50వేలరూపాయలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. చర్చి నిర్మాణాలకు 277 చర్చిలకు30 కోట్లు 89 లక్షలు చంద్రబాబు కేటాయించారన్నారు. వైసిపి ప్రభుత్వం పాస్టర్లకు గౌరవ వేతనం 5వేల రూపాయలు రా ష్ట్రంలో ఎంతమంది పాస్టర్లకు ఇచ్చారో బహిర్గతంచేయాలని, మేమైతే క్రైస్తవ సమాజం, పవిత్రస్థలమైన జెరూసలేముకు టిడిపి ప్రభుత్వంలో 44 బ్యాచ్లను 2029 మందిని పవిత్ర యాత్రకు పంపిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్రెడ్డి క్రైస్తవులనకు రావాల్సిన సంక్షేమ పథకాలు రద్దుచేసి క్రైస్తవులను మోసం చేసి, మా నమ్మకంను వమ్ముచేసారని ఉరుకూటి డేవిడ్ విమర్శించా రు. క్రైస్తవ సమాజం అంతా చంద్రబాబుతోనే నడవడానికి సిద్దంగా ఉన్నారని, నేనుచెప్పిన వాటిలో జగన్ అండ్ కో బ్యాచ్కి ఇదే నా ఛాలెంజ్ అని వీటిలో ఏదైనా చేసారని నిరూపిస్తే నేను దేనికైనా సిద్దం అని తెలిపారు. ఈకార్యక్రమంలో బావవరపు చిన్ని, బచ్చురాజు, బద్రిరాజ్కుమార్, నడిగట్ల శంకరరావు, జోసెఫ్, డేనియల్, తిమోతి, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ కళలను ప్రోత్సహించాలి

జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త



సాంప్రదాయ కళలను ప్రోత్సహించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో మిరాకిల్ డాన్స్ అకాడమి వ్యవస్థాపకుడు మహమ్మద్ షకీల్సారథ్యంలో 'సకల కళావైభవం' పేరిట సంగీతం, నృత్యం, చిత్రలేఖనం ఇలా విభిన్న అంశాలపై సాంస్కృతిక పోటీలు హుషారుగా జరిగాయిన వివిధ రంగాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించి ముఖ్య అతిధి ఎంవి రాజశేఖర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. కళాకారులతో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన మహమ్మద్ షకీల్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంవి.రాజశేఖర్, కోరుకొండరంగారావు, కళాకారులు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూలో మృతిచెందిన బెంగాల్ టైగర్



ఆరిలోవ, జూన్ 26, ప్రభాతవార్త

విశాఖ ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల (జూ పార్కు)లో 23 ఏళ్ళ వయస్సుగల రాయల బెంగాల్ టైగర్ కుమారి అనే ఆడపులి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందినట్లు జూ క్యూరేటర్ నందని సలేరియా ఓ ప్రకటనలో తెలిపారు. 2000 సంవత్సరంలో కుమారి జన్మించి 2007లో ఫేమస్ సర్కస్ నుండి విశాఖ ఎఆర్సికు తీసుకువచ్చారు. వెటర్నరీ డాక్టర్ యానిమల్ రెన్యూ సెంటర్ సమర్పించిన పోస్ట్మార్టం నివేదిక ప్రకారం వృద్ధాప్యం వలన బహుళ అవయవ వైఫల్యం కారణంగా కుమారి మృతి చెందినట్లు తెలిపారు.

## సంతోష్కుమార్ కుటుంబసభ్యులను మంత్రి అమర్నాథ్ పరామర్శ

ఆరిలోవ, జూన 26, ప్రభాతవార్త



వైఎస్సాఆర్ పార్టీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షులు బొండా ఉమామహేశ్వరరావు సోదరుడు వెంకట సంతోష్కుమార్ భవనం పై నుండి కిందపడి ప్రమాదవశాత్తు మృతి చెందడంతో అతని అవయవాలు జీవన్దాన్కు దానం చేసిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ఐటీశాఖ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ సోమవారం ఆరిలోవ అంబేద్కర్ నగర్లో నివాసముంటున్న మృతుడు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఎంతో ఉదారతతో మృతుని అవయవాలను దానం చేసి ఐదుగురు ప్రాణాలు కాపాడడం అభినందనీయమన్నారు. అంతటి కష్ట సమయంలో కూడా అవయవదానం చేసి ఐదుగురి ప్రాణాలు నిలపడం గొప్ప విషయమని.. కుటుంబసభ్యుకు ధైర్యం చెప్పారు. మంత్రి అమర్నాథ్తో పాటు రీజనల్ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్ అల్లంపల్లి రాజబాబు, పార్టీ నాయకులు బోని శివరామకృష్ణ, చొక్కర శేఖర్, బొండా శ్రీను, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన అందరిలో అవగాహనతోనే సాధ్యం

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్శెట్టి. జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి , జూన్ 26, ప్రభాతవార్త



అనకాపల్లిలో సోమవారం ఉదయం రింగ్ రోడ్డు నుంచి నాలుగురోడ్ల జంక్షన్ వరకు అంతర్జాతీయ యాదకద్రవ్యాలు దుర్వినియోగం మరియుఅక్రమ రవాణా వ్యతిరేకత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ రవి పట్టణ్ శెట్టి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు దుర్వినియోగంపై గ్రామ మండలం జిల్లా స్థాయిలో అందరిలో అవగాహన ముఖ్యమని దీనికై అందరూ తమ వంతు బాధ్యత నిర్వహించాలని అప్పుడే డ్రగ్స్ రహిత అనకాపల్లి దిశగా అడుగులు వేయగలమని అన్నారు. జిల్లాలో గ్రామ వార్డు సచివాలయాల లోమహిళా పోలీస్ గ్రామ వాలంటీర్లు డిఆర్డిఏ సిబ్బంది సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన ముఖ్యమని దీనికై అందరూ తమ వతు బాధ్యత నిర్వహించాలని అప్పుడే డ్రగ్స్ రహిత అనకాపల్లి దిశగా అడుగులు వేయగలమని అన్నారు. జిల్లాలో గ్రామ వార్డు సచివాలయాల లో మహిళా పోలీస్ గ్రామ వాలంటీర్ డిఆర్డిఏ సిబ్బంది సహకారంతో అవగాహనకార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఎస్పీ కి సూచించారు. ఈసందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన అవసరమని దానికొ కళాశాలలో అవగాహన కమిటీల ఏర్పాటు చేస్తున్నామని మాదకద్రవ్యాలు రవాణా నియంత్రణకు చెక్పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయ్ భాస్కర్, జిల్లా వైద్యాధికారి హేమంత్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాది మాటలు ప్రభుత్వం కాదు...చేతల ప్రభుత్వం

### -మంత్రి గుడివాడ అమర్నాథ్



అనకాపల్లి, జూన్26, ప్రభాతవార్త

మాది మాటలు ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఇచ్చిన హామీలు 90శాతానికి పైగా నెరవెర్చి ప్రజల హృదయాల్లో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం గూడు కట్టుకుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి మండలంలో రేబాక గ్రామంలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను లబ్ధిదారులకు అందజేస్తూ ప్రజల సమస్యలు అందజేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటికి పరిష్కర మార్గం చూపుతూ మంత్రి అమర్నాథ్ మందుకు సాగారు. ఈ గ్రామంలో కాలువలు నిర్మాణం చేపట్టాలని స్థానికులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ త్వరగా కాలువల నిర్మాణాన్ని చేపట్టాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో కొంతమందికి సాంకేతిక పరమైన కారణాలు దృష్ట్యా ప్రభుత్వ పదకాలు అందలేదు ఈ విషయం తెలుసుకున్న మంత్రి అమర్నాథ్ జగనన్న సురక్ష యాప్ లో వీరి వివరాలన్నీ అప్లోడ్ చేసి వచ్చే నెల ఐదవ తేదీన జరిగే సదస్సుకు సిద్ధం చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఒకరిద్దరిని మంత్రి కలుసుకుని వారి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద ్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూజగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువతోందని జగన్మోహన్రెడ్డి ఏ లక్ష్యంతో అయితే నవరత్నాలను ప్రవేశపెట్టారో అవి శత శాతం అట్టడుగు ప్రజలకు కూడా అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల నాటికి జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీలు వందకు వందశాతం హామీలు అమలుజరుతాయి. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరవుతుంటే ఏం చేయాలో తెలియక ప్రతిపక్షాలు బెండేలెత్తిపోతున్నాయని అమర్నాథ్ అన్నారు. ప్రతిపక్షాలన్నీ ఏకమై జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరతుంటే ఏం చేయాలో తెలియక ప్రతిపక్షాలన్నీ ఏకమై జగన్మోహన్రెడ్డిని ఓడించాలని చూసినా ప్రజలు తమ పక్షానే ఉన్నారు. కనుక వారి కుట్రలన్నీ భగ్నంకాక తప్పదు అని ఆయన జోక్యం చెప్పారు.

## నైట్ ఫుడ్కోర్ట్ మహా అద్భుతం

### వైజాగ్ దోస ఫ్యాక్టరీ దోస రుచి అమృతం-ముద్రా రుణ లబ్ధిదారులతో ముఖాముఖి-ఎంపీ జివిఎల్

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త



ప్రభుత్వ మహిళా కళాశాల దరి నైట్ ఫుడ్ కోర్టు సందర్శించిన జీవీఎల్ నరసింహారావు స్వయంగా దోసెలు వేసి ఆహారాప్రియులకు అభిమానులను అలరించారు. ఈసందర్భంగా ముద్ర లబ్ధిదారులతో సంభాసిస్తూ 9సంవత్సరాల ప్రధాని మోడీ పాలనలోపలు సంక్షేమ పథకాలలో ముద్ర యోజనకు ప్రాముఖ్యత కలదని అన్నారు చిరు వ్యాపారస్తుల వ్యాపార అభివృద్ధికి వారిసంక్షేమం కోసం ఎటువంటి హామీలేని రుణ పథకము అన్నారు. ఇక్కడ వ్యాపారాలు చేస్తున్న యువత ఉన్నత చదువులు చదువుకొని స్వయం ఉపాధి పథకములను ఆదర్శంగా తీసుకొని జాతీయ బ్యాంకుల ద్వారా రుణములు పొంది వా ్యపారంలో రాణిస్తున్నారనానరు. విశాఖలో 40వేలకు పైగా వీధి విక్రయదారులను జీవీఎంసీ వారు గుర్తించారని 29వేల మందికి జీవీఎంసీ వారు గుర్తింపు కార్డులు ఇచ్చారని అన్నారు. ప్రధాని మోడీ 9సంవత్సరాలు సారధ్యంలో భారతావని ప్రపంచ దేశాల సరసన మూడవ స్థానంలో ఉన్నదని గుర్తు చేశారు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి 200కు పైగా సంక్షేమ పథకాలలో భాగాస్వామ ్యం చేయాలని కోరారు. పేదరిక నిర్మూలన నిరుద్యోగ నిర్మూలన ధ్యేయంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. విదా ్యర్థికులైన యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోని సమాజానికి దేశానికి ఆదర్శవంతులుగా గుర్తింపు పొందాలని యువతకు సందేశం ఇచ్చారు. ఈకార్యక్రమంలో ముద్ర యోజన పథఖ రాష్ట్ర కన్వీనర్ రూపాకుల రవికుమార్, బిజెపి నేతలు శ్రీనివాస్, ప్రసాదరాజు, గేదెల శ్రీహరి, నరసింగరావు, జయంత్ అధిక సంఖ్యలో వీధీ విక్రయదారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవితవ్యంపై ఆలోచించి శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని పునర్నిర్మించాలి

### ఎపిఎస్సిఆర్సి సభ్యుడు డా.సీతారాం



జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త

తాటిచెట్లపాలెం వాసుదేవనగర్లో 1983లో జివిఎంసి నిర్మించిన ప్రైమరీ స్కూల్ శిధిలావస్తకు చేకున్నందువల్ల ఏ క్షణానైనా కూలిపోయే అవకాశాలు అధిక శాతంఉన్నాయని, జిజవిఎంసి, విద్యాశ్కాఖాధికారులు తక్షణమే చర్యలుచేపట్టాలనిఆదేశాలు జారీచేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్సభ్యుడు గొండు సీతారాం అన్నారు. సోమవారం పాఠశాలలో ఉన్న తరగతి గదులన్నింటిని పరిశ్శీలించడంతోపాటు ఒకటి నుండి ఐదోతరగతి వరకు విద్యనభ్యసిస్తున్న బాలికల సంఖ్యపై స్కూళ్ళ డిప్యూటీ ఇన్స్పెక్టర్ సువర్ణ, స్కూల్ హెడ్మాస్టర్ ఎస్.వరహాలుబాబుల నుండి అడిగి తెల్సుకున్నారు. అలాగే ఇదే స్కూల్ ప్రాంగణంలో రెండు అంగన్వాడీ కేంద్రాలను నిశితంగా పరిశ్శీలించారు. అనంతరం సీతారం మాట్లాడూ శిథిలావస్తకుచేరుకోవడంతో పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు, చుట్టుపక్కల ప్రాంతాలవారు ఆందోళనతో అనేక ఫిర్యాదులు అందచేసారన్నారు. దాదాపు 40 ఏళ్ళక్కెఇతంనాటి పురాతనభవనం కావడం, ఇదే భవనంపై వార్డు సచివాలయం నిర్మించడంవల్ల మరింత బరువు పెరిగే అవకాశం ఉందన్నారు. దాదాపు 75 మంది స్కూల్ విద్యార్థులతో పాటు రెండు అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న 48 మంది బాలల భవితవ్యాన్ని , ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపదికన నూతన బవనంనిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాసంవత్సరం కోల్పోకుండా ప్రత్యామ్నాయ తరగతి గదులు ఏర్పాట్లపై దృష్టిసారించాలని నగరపాలకసంస్థ అధికారులకు డా. గొండుసీతారాం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్కూళ్ల డిప్యూటీ ఇన్స్పెక్టర్ సువర్ణ, స్త్రీ, శిశుసంక్షేమ శాఖప్రోజెక్ట్ డైరెక్టర్ రమణికుమారి, క్లస్టర్ రీసోర్స్పర్సన్ భాగ్యలక్ష్మి, వార్డుసచిఆలయాల మహిళా, విద్యా, ఆరోగ్య, రెవెన్యూ, సంక్షేమ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భారతీయ ఫ్యాషన్ సంస్కృతి ప్రదర్శన


ఆరిలోవ, జూన్ 26, ప్రభాతవార్త



భారతీయ ఫ్యాషన్ సంస్కృతిని పెంపొందించుటకు ఈ నెల 26,27 తేదీల్లో రెండు రోజులు సూత్రా బిజైనర్ వస్త్రాల ప్రదర్శనను స్థానిక నోవాటెల్ హోటల్ నందు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వహాకులు తెలిపారు. దేశం నలుమూలల నుండి సేకరించిన ఫ్యాషన్ డిజైన్ వస్త్రాలను భారతీదేశంలోని 2 టైర్ నగరాలలో ప్రదర్శించుట ద్వారా భారతీయ ఫ్యాషన్ సంస్కృతిని పెంపొందించుటకు సూత్రా కృషి చేస్తుందని నిర్వహాకులు తెలిపారు. ఈ ప్రదర్శనలో అరుదైన డిజైనర్స్ డ్రెస్సులు గౌనులు, చీరలు, పాదరక్షలు, ఉపరణాలు మరెన్నో విభిన్న డిజైనర్స్ ఉత్పత్తులను సూత్రా ప్రదర్శిస్తున్నాదన్నారు.

## జూలై 1న అనుసంధాన్ యువ జాబ్ మేళా

జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త



అనసంధాన్ యువ సంస్థ ఆధ్వర్యంలో జూలై 1న జాబ్మేళా నిర్వహిస్తున్నట్టు సంస్థ వ్యవస్థాపక సిఇఒ అడ్ల సుభాష్ తెలిపారు. అక్కయ్యపాలెం శాంతిపురంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రయూనివర్సిటి డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ సౌత్క్యాంపస్లో జాబ్ మేళా జరుగుతుందన్నారు. ఇందులో సుమారు 70 కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఏదైనా డిగ్రీ, పిజి అభ్యర్థులు దరఖాస్తుచేసుకోవచ్చని తెలిపారు. ఎపిఐఎస్జాయింట్ డైరెక్టర్ సి.లావణ్య మాట్లాడుతూ అనుసంధాన్కు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఎపి ఇన్నోవేషన్ సొసైటీ పాల్గొంటుందని తెలియచేసారు. ఎపిఐఎస్లోసుమారు 30 కంపెనీలు ఉన్నాయని దీంతోపాటు మరో 30 కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ మేళలో సుమారు 5000 నుంచి10000 అభ్యర్థులు హాజరవుతారని, వీరిలో 1500 మందికి పైగా ప్లేస్మెంట్లు వస్తాయని చెప్పారు. యువత ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని కోరారు. ఈ సమావేశంలో ఎపిఇటిఎ జనరల్ మేనేజర్ (ప్రమోషన్స్) గోవిందరాకేష్, ఎయు ప్లేసె ్మంట్స్ డైరెక్టర్ విఆర్రెడ్డి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పేదల గడపల్లో వెలుగులు నింపే దీపాలు : డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు



మాడుగుల, జూన్ 26, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పేదల గడపల్లో వెలుగులు నింపుతున్నాయని, తద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొంది స్తున్నారని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. సంక్షేమం దిశగా ముందుకు సాగుతున్న ఈ ప్రభు త్వాన్ని దీవించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మాడుగుల మండలంలోని వంటర్లపాలెం గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బూడి ముత్యాలనాయుడు, గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాలలో నిర్మించే సి.సి రోడ్లు, డ్రైనేజీ, అభివృద్ధి భవనలు పూర్తి నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని ఎక్కడ అరకొర పనులు, అసంపూర్ణ నిర్మాణాలను ఉపేక్షించబోనని సదరు అధికారులను ఉపముఖ్యమంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముకుందాపురం నుండి వంటర్ల పాలెం వరకు నూతనంగా ప్రజల రవాణా సౌకర్యార్థం రూ.74 లక్షలతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించారు. తదుపరి వందర్ల పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గడపగడపకు వెళ్లి వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారికి చేకూరిన లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. సంక్షేమ పథకాల అమలును తీరును అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి అర్హులకు అందే విధంగా కృషి చేయాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వ పాలన సాగుతుందని సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు జేజేలు పలుకడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్య ఇస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదే విధంగా ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు, వాటికి రూ.70 లక్షల ఖర్చుతో మంచినీటి పైపులు వేస్తున్నమని, 20 వేల లీటర్ల నీటిసామర్థ్యం కలిగిన నూతన వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇదివరకే ఉన్న 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంక్ మరమత్తులు చేస్తున్నామని, తద్వార 400 కుళాయిలకు నీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ జగన్న ఇల్లు పొదుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, మాయమాటలు చెప్పిన చంద్రబాబు ప్రజలను మోసం చేసి పోయాడని మంత్రి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో 67 మందికి జగనన్న ఇల్లు మంజూరు చేయగా, 50 గృహాలు నిర్మాణ దశలోను వాటిలో 09 నిర్మాణం పూర్తవగా మిగిలిన 17 ఇల్లు నిర్మాణానికి సిద్ధంగా ఉన్నాయని, నిర్మాణం పూర్తి అయిన 09 ఇళ్లకు ఉచితంగా కరెంట్ మీటర్లను మంత్రి చేతులమీదుగా లబ్ధి దారులకు అందజేశారు. తద్వారా రూ.1.20 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రలను మంత్రి పరిశీలించి, చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహారం, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. తినుబండారాలు అందజేసి అంగన్వాడీ పూర్తి చేసిన చిన్నారులకు సర్టిఫికేట్ పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మంత్రి విధ్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వం ఏర్పడున తరువాత విద్యార్థులు పొందుకుంటున్న సౌకర్యాలను మంత్రి వివరించారు. తదుపరి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి భారతరత్న అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. గ్రామంలో అవసరానికి అనుగుణంగా సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయనున్నట్లు అదే విధంగా విధ్యుత్ సంబందిత సమస్యలు పరిష్కరించి కరెంట్ స్తంభాల ఏర్పాటు స్థాన చలనం, మరమత్తులు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపిలు టీవీ రాజారామ్ కే శ్రీనివాస్, ఎంపిడిఒ మీనా కుమారి, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.246 కోట్లతో గిరిజన మల్టీ స్పెషాలిటీ కేంద్రాలు


### సికిలిసెల్ అనీమియా పరీక్షలు చేయించుకోండి -జీవిత కాలాన్ని పెంచుకోండి : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజని

పాడేరు, జూన్ 26, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎంపిక చేసిన సీతంపేట, పార్వతీపురం, పాడేరు, రంపచోడవరం, బుట్టాయిగూడెం గిరిజన ప్రాంతాల గిరిజనుల కోసం రూ.246 కోట్లతో గిరిజన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల సేవలు అందించటానికి చర్యలు తీసుకున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు విడదల రజని పేర్కొన్నారు. స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమ పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన సికిలిసెల్ అనీమియా పరీక్షలను సోమవారం మంత్రి ప్రారంభించారు. సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది సికిలిసెల్ అనీమియాతో బాధ పడుతున్నట్లు గుర్తించటం జరిగిందని, మొదటి దశలో 6.50 లక్షల మందికి పరీక్షలు నిర్వహించి తగు చికిత్సలు అందించటం జరుగుతుందన్నారు. సికిలిసెల్ అనీమియాపై అందరికీ అవగాహన కల్పిస్తున్నామన్నారు. సికిలిసెల్ అనీమియా ఉన్నవారు ఆ వ్యాధి లేని వారిని వివాహం చేసుకోవటం ద్వారా పుట్టబోయే పిల్లలకు ఆ వ్యాధి సోకే అవకాశం లేదని వివరించారు. అందువల్ల మేనరికాలు చేసుకునే వారు, వ్యాధి అనుమానితులు ముందుగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సికిలిసెల్ అనీమియతో బాధ పడేవారికి నెలకు రూ.10వేల పింఛను ఆడిస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి గిరిజనులపై ప్రత్యేక ప్రేమతో ఎంత డబ్బు ఖర్చైనా వెనుకాడకుండా మెరుగైన వైద్యం అందించటానికి మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్నారని, వచ్చే విద్యా సంవత్సరం నుండే మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభించటానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, గిరిజనుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించటం గొప్ప విష యమని అన్నారు. జిల్లాలో 67 మంది వైద్యులు, ఫ్యామిలి ఫిజిషియన్ కింద మరో 22 మంది వైద్యులు సేవలు అందిస్తున్నారని వివరించారు. శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో సికిలిసెల్తో భాదపడే విద్యార్థులు ఐదు వందల పైగా ఉన్నారని, ఈ వ్యాధితో ఎవ్వరూ బాధ పడకూడదనే ఉద్దేశ్యంతో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని, పాజిటివ్ వచ్చిన వారికి కార్డులు అందచేస్తారని, తద్వారా భాగస్వామిని నిర్ణయించటంలో తోడ్పాటు లభిస్తుందని వివరించారు. అరకు ఎంపి జి.మాధవి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర, అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ సికిలిసెల్ అనీమియా వ్యాధి గూర్చి, జిల్లాలో వ్యాధి నియంత్రణ, పరీక్షలు గూర్చి వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ సున్నా నుండి 40 ఏళ్ల వయసు గల వారిని లక్ష్యంగా చేసుకుని పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. ముందుగా పాటశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి వివిధ కేటగిరీలకు సికిలిసెల్ అనీమియా పరీక్షల నిర్వహణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను ప్రారంభించి తనిఖీలను పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. సికిలిసెల్ అనీమియా పరీక్షలు చేయించుకున్న వారికి ధృవపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.ఎస్. వెంకటేశ్వర్లు, జిసిసి, ట్రైకార్ చైర్పర్సన్లు డా.శోభాస్వాతి రాణి, ఎస్.బుల్లిబాబు, వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు వి.రామిరెడ్డి, సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, సూరజ్ గనోరే, మెడికల్ కౌన్సిల్ సభ్యులు టి.నరసింగరావు, పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజుకు అనంతపద్మనాభ స్వామి చిత్రపటం బహూకరణ

పద్మనాభం, జూన్ 26 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కే సమంత నాయుడు సోమవారం మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శ్రీ అనంత పద్మనాభ స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. అశోక్ గజపతి రాజు జన్మదిన సందర్భంగా 200 మంది అనాధలకు విజయ నగరంలో ఉన్న ప్రేమ సమాజంలో పండ్లు పంచిన కార్యక్రమంలో కే.సుమంత్ నాయుడు పాల్గొన్నారు.


## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### -ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బిజెపి అనకాపల్లి జిల్లా ప్రెసిడెంట్



చోడవరం, జూన్ 27, ప్రభాతవార్త

చోడవరం, భారతీయ జనతా పార్టీ చోడవరం మండల అధ్యక్షులు బుద్ధ అమర్నాథ్ నేతృత్వంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, బిజెపి చోడవరం నియోజవర్గ కన్వీనర్ రమణమూర్తి బిజెపి సీనియర్ నాయకులు ఏఆర్జి శర్మ పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా బిజెపి అధ్య క్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలిపేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ అవలంభిస్తున్న విధానాలు 9సం.ల సుపారి పాలన భారత దేశమే కాదు ప్రపంచ దేశాలలో ఆకర్షిస్తుందని భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలిచి దేశాభివృద్ధి కోసం ఉన్నతమైన లక్ష్యాలతో పనిచేస్తుందని అన్నారు. ఏఆర్జి.శర్మ మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉండాలని అందుకుగాను బిజెపి కార్యకర్తలు నిబద్దలతో పని చేస్తూ బూత్ స్థాయిలో బూత్ కమిటీలను నిర్మాణం జలపాలని చూచించారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీ నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి మార్లోతు భాస్కర రావు, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు దాడి వెంకట వరలక్ష్మి, సీనియర్ బిజెపి నాయకులు చదరం సూర్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు రావి వరప్రసాద్, దూది క్రాంతి కుమార్, ఉద్దగిరి పెంటయ్య, నాగులపల్లి వరలక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని కే.వెంకటాపురం గ్రామంలో సోమవారం ప్రతిష్టాత్మకంగా జరిగిన గడపగడపకు జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీవీ సూర్యనారాయణ, రాజా రాష్ట్ర పార్టీ కార్యదర్శి సీత బాబు రాజు (దత్తుడురాజులు) సూర్యనారాయణ రాజు, జెడ్పిటిసి, ఎంపీటీ, జేసీ సెల్ జిల్లా అధ్యక్షులు రవిష్, తదితరులు అధ్యక్షులతో పాల్గొన్న అనధికారులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు పాల్గొన్న దృశ్యం. వృద్ధులను పలకరిస్తూ వారితోపాటు ముఖాముఖిగా మాట్లాడిన సంఘటనలు (కోటవురట్ల, ప్రభాతవార్త)

# నెరవేరని మిలియనీర్ కల.. పోటీ పరీక్షలో 27వ సారి ఫెయిల్!

**బీజింగ్, జూన్26:** వ్యాపారవేత్తగా విజయవంతంగా రాణిస్తూ ఓ పరీక్షలో మాత్రం వరుస డింకీలు కొడుతున్నారో మిలియనీర్. చైనాకు చెందిన ఆయన 56 ఏళ్ల వయసులోనూ 27వ సారి పరీక్ష రాశారు. ఈ సారి కూడా ఆయన ఏళ్ల నాటి



కల నెరవేరలేదు. ఇంతకీ విషయం ఏటంటే? చైనా మిలియనీర్ పేరు లియాంగ్ షీ. చైనాలో అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్ష గావోకావోలో ఉత్తీర్ణత సాధించి, ప్రతిష్టాత్మక సిచువాన్ విశ్వవిద్యాయలంలో చేరాలనేదిఆయన కల. కానీ అందుకోసం ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారు. మన దగ్గర జెఇఇ మాదిరిగానే ఆ పోటీ పరీక్ష కూడా కఠినతరమైంది. ఇప్పటికీ లియాంగ్ 27 సార్లు దానికి హాజరయ్యారు. కానీ ఈ సారి కూడా ఆయన ప్రయత్నం ఫలించలేదు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత కోసం గత కొంతకాలంగా ఎన్నో త్యాగాలు చేశాను. ఒక సన్యాసిలా జీవిస్తూ నా దృష్టి అంతా పరీక్ష మీదే పెట్టాను అని ఆయన వెల్లడించారు. అయినా అర్హత మార్కులకు 34 పాయింట్లు తగ్గడంతో లియాంగ్‌కు ఈసారి నిరాశే ఎదురైంది. ఫలితాలకు ముందే తనకు తగిన స్కోర్ రాదని లియాంగ్‌కు అనిపించిందట. తాను అనుకున్న విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు ఎన్నిసార్లైనా ప్రయత్నిస్తానని గట్టిగా చెప్పే ఆయన ఈ సారి మాత్రం నమ్మకం కోల్పోయినట్లు కనిపించారు. మెరుగవుతానని నమ్మకం లేనప్పుడు మళ్లీ మళ్లీ ప్రయత్నించడంలో అర్థం లేదు. వచ్చే ఏడాది ఈ పరీక్ష రాస్తానో లేదో చెప్పడం కష్టం. అయితే గావోకావోకు సిద్ధం కాకుండా ఉండే పరిస్థితిని నేను ఊహించలేదు. అది నాకెంతో బాధకలిగించే విషయం అని లియాంగ్ వెల్లడించారు. అయితే ఆయన ప్రయత్నాలను కొందరు పబ్లిక్ స్టంట్ అని విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నించిన ఆయన ప్రస్తుతం కాస్త నిరాశలోకి వెళ్లిపోయారు.

# ఆలయాల్లో భక్తులకు డ్రెస్‌కోడ్ ఇప్పటికే 130 చోట్ల అమల్లోకి



**ముంబయి, జూన్26:** మహారాష్ట్రలో పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లేవారికి సూచన! ఇక నుంచి వస్త్రధారణపై దృష్టి సారించుకోవాల్సింది. ఎందుకంటే దైవదర్శన సందర్భంగా భక్తులకు సరైన వస్త్రధారణ నిబంధనలు అమలు చేసే దిశగా ఆలయాలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రార్థనా స్థలాల పవిత్రతను కాపాడుకునేందుకు మహారాష్ట్ర మందిర్ మహాసంఘ్ ఈ మేరకు విస్తృత ప్రచారం చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 130కి పైగా ఆలయాలు ఈ డ్రెస్‌కోడ్‌ను అమలు చేస్తున్నాయి. దీంతోపాటు పుణ్యక్షేత్రాలకు 500 మీటర్ల పరిధిలో మద్యమాంసాల విక్రయాలపై నిషేధం విధించాలని మహాసంఘ్ కోరుతోంది. ఈ సంఘంలో ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు, పూజారులు, న్యాయవాదులు, కార్యకర్తలు ఉన్నారు. ప్రజలకు దేవుళ్లను దూరం చేయడం మా ఉద్దేశం కాదు. అయితే కొంతమంది సోషల్‌మీడియా పాపులారిటీకోసం సరైన వస్త్రధారణ లేకుండా ఆలయాలకు వచ్చి వీడియోలు చేస్తున్నారు. ఏ ప్రార్థనా స్థలం అయినా పవిత్రతను కాపాడుకోవాలి. ఈ నేపథ్యంలో ఆలయాల సందర్శన సమయంలో ఎటువంటి వస్త్రాలు ధరించకూడదనే దానిపై దృష్టి సారిస్తున్నాం. రివీలింగ్, షార్ట్ ఫిట్టింగ్ లేదా బిగుతుగా ఉండే వస్త్రాలు, చిరిగిపోయిన దుస్తులు వంటివి ఇందులో వస్తాయి. ప్యాంటు, చొక్కాల వంటివాటిపై ఎలాంటి అభ్యంతరాలు లేదు అని మహాసంఘ్ సమన్వయకర్త సునీల్ తెలిపారు. ఏడాది చివరి నాటికి వీలైనన్ని ఎక్కువ ఆలయాలు దీన్ని అమలు చేస్తాయని చెప్పారు. ఆచార, సంప్రదాయాల ప్రకారం జంతుబలులు మినహాయించి, దేవాలయాలకు 500 మీటర్ల పరిధిలో మద్యమాంసాల వాణిజ్య అమ్మకాలను నిషేధించాలని డిమాండ్ చేశారు.

# బిజెపి సీనియర్ నేత దూబే కన్నుమూత

**న్యూఢిల్లీ, జూన్ 26:** దేశ రాజకీయాల్లో మరో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన బిజెపి సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు హరిద్వార్ దూబే( 73) తుది శ్వాస విడిచారు. అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ ఢిల్లీలోని ఫోర్టిస్ ఆసుపత్రిలో సోమ వారం తెల్ల వారు జామున కన్ను మూశారు. వివ



రాల్లోకి వెళితే దూబే ఆరోగ్యం క్షీణించ డంతో కుటుంబ సభ్యులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. అయితే దూబే క్షేమంగా ఉన్నారని ఆయన కుమారుడు ప్రన్షు దూబే తెలిపారు. కాగా అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో కొంతసేపటికి శ్వాస ఆగిపోయిందని తెలిపారు. ఆయన మృతికి బిజెపి నేతలు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఇక హరద్వారా దూబే రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్రమంత్రిగా కూడా పనిచేశారు. దూబే 2020లో రాజ్యసభ సభ్యుడు అయ్యారు. కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయమంత్రిగా పనిచేశారు. హార్ద్వార్ దూబేకి కుమారుడు ప్రన్షు దూబే, కోడలు ఊర్వశి, కుమార్తె డాక్టర్ కృత్యా దూబే ఉన్నారు. ఆయన సోదరుడు గామా దూమే కూడా బిజెపి సీనియర్ నేత కావడం విశేషం.

# హిమాచల్‌లో చిక్కుకుపోయిన పర్యాటకులు!

**సిమ్లా, జూన్ 26:** నైరుతి రుతుపవనాల విస్తరణతో ఆయా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్ మండీ జిల్లాలోని బాగీపుల్ ప్రాంతంలో ఆకస్మిక వరదల్లో దాదాపు 200 మందికిపైగా పర్యాటకులు, స్థానికులు చిక్కుకుపోయినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు కుల్లు–మండీ జాతీయ రహదారిపై అనేక చోట్ల కొండచరియలు విరిగిపడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కామాండ్ ప్రాంతంలో 25–30 వాహనాలు చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. మరో 5 రోజుల పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అస్సాంలో ఇప్పటికే 15 జిల్లాల్లో 2.72 లక్షల మంది వరదల్లోనే ఉన్నారు. ముంబై సహ మహారాష్ట్ర తీర ప్రాంతంలో రాగల 48 గంటల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. ఒడిశా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హరియాణా, పంజాబ్, ఈశాన్య రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో వర్షాల సంబంధిత ఘటనల్లో నలుగురు మృతి చెందినట్లు



అధికారులు వెల్లడించారు. రుద్రప్రయాగ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడడంతో శిథిలాల కింద చిక్కుకుని ఒకరు మృతి చెందారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు 'ఆరెంజ్ అలెర్ట్' జారీ అయింది. వాతావరణ సమాచారం తెలుసుకున్నాకే ముందుకెళ్లాలని 'చార్‌ధామ్) యాత్రికులకు సిఎం పుష్కర్‌సింగ్ ధామీ సూచనలు చేశారు.

# భర్త ఆస్తిలో భార్యకూ సమాన వాక్కు మద్రాస్ హైకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 26:** కుటుం బాధ్యతలను భార్య చక్కబెట్టడం వల్లే ఒత్తిడిలేకుండా భర్త బయటకు వెళ్లి పనిచేయగలడని, అంటే భర్త సంపాదనకు పరోక్షంగా భార్య సహకరిస్తుందని మద్రాస్ హైకోర్టు వ్యాఖ్యానించింది. అందువల్ల భర్త సంపాదించిన ప్రతీ ఆస్తిలోనూ భార్యకు సమాన వాటా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు భర్త పేరుమీద ఉన్న ఆస్తుల్లో సమాన వాటా కోరుతూ కోర్టును ఆశ్రయించిన ఓ మహిళకు అనుకూలంగా జస్టిస్ కృష్ణన్ రామసామి తీర్పు వెలువరించారు. తీర్పులో భాగంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో కుటుంబవ్యవస్థలో భార్యల భాగస్వామ్యాన్ని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గుర్తించే చట్టం లేదని జస్టిస్ కృష్ణన్ రామసామి పేర్కొన్నారు. కుటుంబ ఆస్తులు సంపాదించడానికి భర్త పడే కష్టంలో భార్య పరోక్షంగా సహరిస్తుందని చెప్పారు. ఇంటి పనులు, ఇంట్లో వాళ్ల బాధ్యతలను భార్య చక్కబెట్టడం వల్లే భర్త ఒత్తిడి లేకుండా పనిచేయగలడని అన్నారు. ఇంటి బాధ్యతల ఒత్తిడిలేకుండా చేస్తూ భర్త సంపాదనలో పరోక్షంగా భార్య కూడా భాగస్వామ్యం అవుతోందని వివరించారు. ఈ విషయంలో చట్టాలు లేకున్నా భార్య కష్టాన్ని ఈ కోర్టు గుర్తిస్తోందని జస్టిస్ కృష్ణన్ రామసామి చెప్పారు. దశాబ్దాల పాటు కుటుంబాన్ని, పిలలను జాగ్రత్తగా చూసుకుంటూ గడిపినా తన సొంతమంటూ చెప్పుకోవడానికి భార్యకు ఏమీ మిగలదని జస్టిస్ కృష్ణన్ రామసామి పేర్కొన్నారు. కుటుంబ సంక్షేమం కోసం భార్యాభర్తలు ఇద్దరూ సమానంగా కష్టపడతారని, ఆస్తుల సంపాదనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇద్దరి శ్రమా ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలో మరణించిన భర్త పేరుతో ఉన్న ఆస్తుల్లో భార్యకూ సమాన వాటా ఇవ్వాలని జస్టిస్ కృష్ణన్ రామసామి తీర్పు వెలువరించారు. అమ్మాళ్ అనే గృహిణి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు వెలువరించారు.

# డెలివరీ ఏజెంట్ నుంచి రెండు లక్షల సొమ్ము చోరీ

## టన్నెల్ టర్నింగ్‌పాయింట్‌లో కారు అడ్డగించి తస్కరించిన దొంగలు

**న్యూఢిల్లీ,జూన్ 26:** పాయింట్‌బ్లాంక్‌లో గన్‌పెట్టి కారులో వెళుతున్న ఒక డెలివరీ ఏజెంట్ ఆతడి సహాయకుడినుంచి దుండగులు రెండులక్షలు దోచుకునిపోయాయరు. ప్రగతిమైదాన్ టన్నెల్‌లో జరిగిన ఈసంఘటన సిసిటివి కెమేరాల్లో రికార్డయింది. ఒక బ్యాగ్‌నిండా నగదుతో ఇద్దరు వ్యక్తులు గురుగ్రామ్‌కు కారులో వెళుతున్నారని, ఇద్దరు వ్యక్తులు వీరిని గుర్తించి హెల్మెట్లు ధరించి కారును టన్నెల్‌మార్గంలోనే అడ్డగించి కారులో ఉంచిన సొమ్ములతో ఉన్న బ్యాక్‌పాక్‌ను తస్కరించుకునిపోయారు. ఇప్పటివరకూ ఎలాంటి అరెస్టులు లేవని, సిసికెమేరాలు పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నలుగురు దండగులు రెండు మోటారుబైక్‌లపై వచ్చారు. ఓలాక్యాబ్‌బుక్‌చేసుకున్న డెలివరీ ఏజెంట్ ఈ కారును రెండ్‌ఫోర్ట్ ప్రాంతంలో బుక్‌చేసుకుని టన్నెల్లోనుంచి రింగ్‌రోడ్డువైపునకు వచ్చింది. ఇద్దరు సాయుధ దొంగలు వెనుకభాగంనుంచి వెంటనే దిగి కారులో ఉన్న ఇద్దరివైపు పిస్టల్‌చూపించాడు. మరో వ్యక్తి వెనుకసీటులో ఉన్న క్యాష్‌బ్యాగ్‌ను తీసుకునిపోయాడు. చోరీ కేసుకింద నమోదుచేసామని, దాడికిపాల్పడినట్లు కూడా మరో అభియోగం నమోదుచేసారు. నగరం నడిబొడ్డున ఈ చోరి జరగడంపై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ తీవ్రంగా ధ్వజమెత్తారు. దేశరాజధానిలో శాంతిభద్రతలపరిస్థితిపై లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనాను ఆయన ధనుమాడారు. ఎల్జీ వెంటనే దిగిపోవాలని, ఢిల్లీలో శాంతిభద్రతలు మెరుగుపరిచే మరొకరికి స్థానం కల్పించాలని, ఢిల్లీప్రజలను రక్షించగలిగే లెఫ్టినెంట్



గవర్నర్ కావాలని ఆయన సూచించారు. కేంద్రానికి చేతకాకపోతే తమకు అప్పగించాలని, శాంతిభద్రతలు మేంచూసుకుంటామని కేజ్రీవాల్ ఎద్దేవాచేసారు. పోలీసుల వివరాలప్రకారం 1.5 కిలోమీటర్ల పొడవున్న ఈ టన్నెల్‌లో 16 మంది సెక్యూరిటీ సిబ్బందిపనిచేస్తున్నారని, సారాయికాలే ఖాన్‌నుంచి నోయిడాను ఈ టన్నెల్ కలుపుతుందని, ప్రవేశద్వారం, బయటకువెళ్లే మార్గాల్లో సెక్యూరిటీ గార్డులు ఉంటారన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 47

**హైదరాబాద్,జూన్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 47 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన బాధితుల సంఖ్య 4,49,93,999కు చేరిం దని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్ల డించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44, 60,441 మంది కోలుకోగా 1655 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,903కు చేరినట్లు కేంద్రం ప్రకటించింది.


# రెండు విమానాల్లో చైనాకు న్యూజిలాండ్ ప్రధాని రిపేర్ల సమస్యరాకుండా స్టాండ్‌బై సిద్ధం



**వెల్లింగ్టన్,జూన్ 26:** న్యూజిలాండ్‌ప్రధాన మంత్రి తన చైనా పర్యటనకోసం రెండు బోయింగ్ విమానాలు వెంట తీసుకెళ్లాడు. మొదటి విమానంలో తాను తన ప్రతినిధి బృందంతోపాటు ప్రయాణిస్తుంటే రెండోది ప్రమాదవశాత్తూ తన విమానానికి రిపేర్లువస్తే రెండో విమానంలో వెళ్లేందుకని ముందుజాగ్రత్తగా తీసుకెళ్లాడు. న్యూజిలాండ్‌ప్రధాన మంత్రి క్రిస్ హిప్కిన్స్ రాయల్‌న్యూజిలాండ్ ఎయిర్ ఫోర్స్ బోయింగ్ 757లో ఒక ప్రతినిధి బృందంతో చైనాకు బయలుదేరి వెళ్లాడు. చైనాతో తన వాణిజ్యమార్కెట్‌ను పటిష్టం చేసుకునేదిశగా ఒప్పందాలకోసం వెళ్లినట్లు తేలింది. అయితే వెళుతూ తనతోపాటు మరో 757 బోయింగ్‌ను కూడా తీసు కెళ్లారు. మరమ్మతుల పాలయితే ఎలాంటి బ్రేక్‌డౌన్ లేకుండా సాఫీగాసాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లింగ్టన్ లోని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. వాస్తవానికి న్యూజిలాండ్‌లోని బోయింగ్ విమానాలు 30 ఏళ్లనాటివి. వీటిని 2028 లోకానీ లేదా 2030లోకానీ రీప్లేస్‌చేయాల్సి ఉంది. గతంలో కూడా ఇలాగే ప్రధానమంత్రుల విదేశీ పర్యటనల్లో బ్రేక్‌డౌన్ వస్తే వారు కమర్షియల్ విమానాల్లో గమ్యస్థానాలకు వెళ్లాల్సి వచ్చింది. గత ఏడాది అప్పటి ప్రధానమంత్రి జెసిండా ఆర్థర్న్ కూడా ఇదే సమస్యను ఎదుర్కొన్నారు. అంటార్కిటికాలో ఆమెప్రయాణిస్తున్న ఎయిర్ ఫోర్స్ సి130 రవాణా విమానం బ్రేక్‌డౌన్ కావడంతో ఇటలీ విమానంలో స్వదేశానికి వెళ్లారు. అంతకుముందు 2022లో ఆర్థర్న్ అమెరికా పర్యటనలో కూడా ఇదే జరిగింది. వాషింగ్టన్‌లో ఆమెప్రయాణిస్తున్న విమానం బ్రేక్డౌన్ కావడంతో వాణిజ్యవిమానంలో ఆమె వెళ్లాలిస వచ్చింది. గత ఏడాది రక్షణ మంత్రి పీనీ హెనారేకు సైతం ఇదే సమస్య వచ్చింది. సోలోమన్ దీవుల్లో బ్రేక్‌డౌన్‌రావడంతో 30 మంది ప్రతినిధిబృందంతోపాటు ఆయన వాణిజ్యవిమానసర్వీసుల్లోనే వెళ్లాల్సి వచ్చింది. 2016లో అప్పటి ప్రధాని జాన్‌కీ కూడా ఆస్ట్రేలియాలోని టౌన్స్‌విల్లేలో చిక్కుకుపోయారు. భారత్‌కు వస్తున్న ఆయనతో ప్రతినిధిబృందం ఉన్న విమానం మరమ్మతుల పాలయింది. దీనితో న్యూజిలాండ్ ఎయిర్‌ఫోర్స్ మరో విమానాన్ని పంపించింది. జాన్‌కీబృందం తమ పర్యటనను ఒక్కరోజుకే కుదించుకోవాల్సి వచ్చింది.

ప్రస్తుత ప్రధాని హిప్కిన్స్ ప్రతినిది మాట్లాడుతూ రెండో విమానం ఇపుడు ఆస్ట్రేలియాలోని డార్విన్‌కువెళుతుందని, తిరుగు ప్రయా ణంలో సమస్యలు రాకుండా ఉండేందుకు స్టాండ్‌బైగా పనిచేస్తుందని స్పష్టంచేసారు.

# పుతిన్‌తో జాగ్రత్త - తెరిచిన కిటికీల వద్ద ఉండొద్దు



## ప్రిగోజిన్‌కు సిఐఎ హెచ్చరిక

**మాస్కో,జూన్26:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై తిరుగుబాటు ప్రకటించిన వాగ్నర్ అధిపతి ప్రిగోజిన్‌కు ముప్పు పొంచి ఉందని అమెరికా నిఘా సంస్థ సిఐఎ చీఫ్ డేవిడ్ పేట్రాయస్ హెచ్చరించారు. ముఖ్యంగా తెరిచిన కిటీకిల వద్ద ప్రిగోజిన్ చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. గతంలో పుతిన్ విరోధులు చాలా మంది ఇలా తెరిచిన కిటికీల్లో నుంచి కింద పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాలో పరిణామాలపై డేవిడ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రిగోజిన్ ఆవేశంలో రష్యా సైన్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. ఆ తర్వాత వెనక్కి తగ్గాడు. అతడి ప్రాణాలను కాపాడుకొన్నాడు. కానీ, వాగ్నర్ గ్రూప్‌ను పోగొట్టుకొన్నాడు. అతడు ఇప్పుడు వెళుతున్న బెలారస్‌లో కొత్త పరిసరాల్లో తెరుచుకుని ఉన్న కిటికీల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు. గతేడాది ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన ఫిబ్రవరి 24 నాటి నుంచి డిసెంబర్ వరకు రష్యాకు చెందని 19 మంది ప్రముఖులు, వ్యాపారవేత్తలు ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక వీరి మృతికి కారణాలు తెలియరాలేదు. కొందరు కుటుంబసభ్యులతో సహా మరణించారు. రష్యా అధికారులు వీటిని ఆత్మహత్యలు, ప్రమాదాలుగా చెబుతున్నారు. క్రెమ్లిన్‌కు ఎదురు నిలిచిన వారు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సోవియట్, రష్యా చరిత్రలో చాలా చోటు చేసుకున్నాయి. చాలా సందర్భాల్లో కిటికీల్లోంచి దూకి చనిపోయిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని ఉద్దేశించే సిఐఎ చీఫ్ డేవిడ్ వాగ్నర్ అధిపతి ప్రిగోజిన్‌ను హెచ్చరించారు. తిరుగుబాటు చేసిన నేతను పుతిన్ అంత సులభంగా వదలరని, బెలారస్‌లోనే మట్టుబెట్టినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని రష్యా పరిణామాలను గమనిస్తున్న సీనియర్ పాత్రికేయులు అభిప్రాయపడ్డారు.

# హాట్ ఎయిర్ బెలూన్‌లో మంటలు.. వ్యక్తి మృతి

**లండన్, జూన్ 26:** హాట్ ఎయిర్ బెలూన్‌లో మంటలు చెలరేగి అమాంతం కిందపడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. బ్రిటన్‌లోని వోర్సెస్టర్‌షైర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, అధికారులు తెలిపిన ప్రకారం, ఆదివారం ఉదయం 6.20 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా ఆకాశంలో ఒక భారీ హాట్‌ఎయిర్ బెలూన్ మండుతూ వేగంగా కిందకి పడి పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. అయితే అప్పటికే



బెలూన్‌లో ఉన్న పైలట్‌కి తీవ్ర గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. ఘటనపై దర్యాప్తు చేపడుతామని అధికారులు తెలిపారు. ఆదివారం ఆకాశంలో చాలా బెలూన్లు కనిపించాయని అందులో ఒకటి మంటలతో కింద పడిందని అక్కడి స్థానికులు తెలిపారు. అయితే ఈ ప్రమా దం జరిగిన ఏడు మైళ్ల దూరంలో శుక్రవారం, శనివారాల్లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ జరిగింది. ప్రమాదానికి గురైన బెలూన్‌కి, పండగకి సంబంధం లేదని ఈవెంట్ ప్రతినిధి తెలిపారు. యుకే సివిల్ ఏవియేషన్ అథారిటీ ప్రకారం, 2014–2018 మధ్య 10 హాట్ ఎయిర్ బెలూన్ ప్రమాదాలు జరిగాయి.

# మహిళా డ్రైవర్‌కు నటుడు కమల్‌హాసన్ కారు గిఫ్ట్

**చెన్నై, జూన్26:** డిఎంకె ఎంపి కనిమొళి ఇటీవల కోవైలో పర్యటించిన సందర్భంగా ఓ మహిళా డ్రైవర్ బస్‌లో ప్రయాణించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో బస్సు కండక్టర్ ఎంపికి టికెట్ ఇవ్వడాన్ని తప్పుబట్టిన ఆ మహిళా డ్రైవర్‌ను సదరు ట్రావెల్స్ యాజమాన్యం విధుల నుంచి తొలగించింది. ఈ వివాదంపై ప్రముఖ నటుడు, ఎంఎన్ఎం పార్టీ అధినేత కమలహాసన్ స్పందించారు. ఉద్యోగం కోల్పోయిన ఆ మహిళా డ్రైవర్‌కు ఓ కారును బహుమానంగా అందచేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకుఉద్యోగిగా ఉన్న ఆమె ఇక నుంచి ఎంతో మందికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. కోయంబత్తూర్ తొలి మహిళా బస్‌డ్రైవర్ షర్మిళ అంశం చర్చనీయాంశం కావడం నన్నెంతో బాధించింది.



యువతకు ఆమె ఎంతో స్ఫూర్తిగా నిలిచారు. షర్మిల కేవలం డ్రైవర్‌గానే మిలిగిపోకూడదు. ఎంతో మంది షర్మిళలను సృష్టించాలనేది నా విశ్వాసం. కమల్ కల్చరల్ సెంటర్ తరఫున షర్మిలకు కారును అందచేస్తున్నాం. కేవలం క్యాబ్ సర్వీసులకే కాకుండా మరెంతో మందికి ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తగా ఎదిగేందుకు ఈ కారును వినియోగించుకోవచ్చు అని కమల్‌హాసన్ పేర్కొన్నారు. డిఎంకె నేత ఎంపి కనిమొళి ఇటీవల కొయంబత్తూర్‌లోని గాంధీపురం నుంచి పీలమేడు వరకు ప్రైవేట్ సంస్థకు చెందిన బస్సులో ప్రయాణించారు. ఈ బస్సును నడుపుతోన్న షర్మిల అనే మహిళా డ్రైవర్ ప్రతిభను మెచ్చుకుంటూ కనిమొళి ఆమెకు చేతి గడియారాన్ని బహూకరించారు. అనంతరం తాను నడిపిన బస్సులో శిక్షణలో ఉన్న మహిళా కండక్టర్ ఎంపి కనిమొళితో అనుచితంగా ప్రవర్తించిందంటూ షర్మిల తన యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. అదే సమయంలో తన పాపులారిటీ కోసం బస్సులు ప్రయాణించేందుకు తరచుగా సెలబ్రిటీలను ఆహ్వానిస్తూ, ప్రయాణికులకు అసౌక్యానికి గురిచేస్తున్నట్లు ఆ కండకర్ కూడా షర్మిలపై ఫిర్యాదు చేశారట. ఇలా ఇరువురి వాదనల నేపథ్యంలో షర్మిలను ఉద్యోగం నుంచి తొలగించినట్లు యాజమాన్యం వెల్లడించటంతో ఈ విషయం చర్చనీయాంశమయింది.

# 74 మిలియన్ డాలర్ల సాయం.. ఉక్రెయిన్‌కు ఆస్ట్రేలియా కొత్త ప్యాకేజీ

**సిడ్నీ, జూన్ 26:** రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోని అల్బనీస్ కీలక ప్రకటన చేశారు. 74 మిలియన్ డాలర్ల సహాయాన్ని ఉక్రెయిన్‌కు అందిస్తామని సోమవారం వెల్లడించింది. ఈ కొత్త



ప్యాకేజీ ద్వారా 70 సైనిక వాహనాలను ఆస్ట్రేలియా ప్రభుత్వం అందించనుంది. అంతేకాకుండా రష్యాకు వ్యతిరేకంగా పోరాడేందుకు 28 ఎం113 సాయుధ వాహనాలు, 14 ప్రత్యేక ఆపరేషన్ వాహనాలు, 28 మీడియ ట్రక్కులతో పాటు మరిన్ని వాహనాలను అందించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 'రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉక్రెయిన్ విజయం సాధించాలని ఆస్ట్రేలియా కోరుకుంటోంది. రష్యా చర్యలను ఖండించడానికి ఉక్రెయిన్‌కు సహాయం చేయాలనే మా సంకల్పం స్థిరంగా ఉంటుంది' అని ప్రధాన అల్బనీస్ వివరించారు.

అదేవిధంగా ఆస్ట్రేలియా ఉక్రెయిన్ నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులకు డ్యూటీ ఫ్రీ యాక్సెస్‌ను మరో 12 నెలలు పొడిగించనున్నట్లు ప్రకటనలో వెల్లడించారు.

# 69 కోట్లు దాటిన ప్రపంచ కరోనా బాధితులు

## 69.94 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా,జూన్ 26: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 69.08 కోట్లకుపైగా బాధితులున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. అంతేకాకుండా చికిత్స పొందుతూ మొత్తం 68.94 లక్షలమందిచనిపోయారు. అంటే సుమారుగా 69 లక్షలమందివరకూ చనిపోయినట్లు అంచనా. మరో 37,369 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలపరంగా చూస్తే 66.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.యూరోప్ దేశాల్లో మొత్తం 24.96 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.65 లక్షలమందిచనిపోయారు. మరో 5547 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 18.56 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. అమెరికాల్లో 12.69 కోట్లకుపైగా బాధితులు వారిలో 16.36 లక్షల మంది చనిపోయారు.

# మదురై ఆలయ ఉత్సవంలో ఘర్షణలు



## ఎఐఎడిఎంకె మాజీ ఎమ్మెల్యేతోపాటు మరో ఐదుగురు అరెస్టు

**మదురై, జూన్ 26:** తమిళనాడులోని కరువానుర్ లో మదురై ఆలయం ఉత్సవం సందర్భంగా ఓ గ్రూప్ ఘర్షణకు సంబంధించి ఎఐఎడిఎంకె మాజీ ఎమ్మెల్యే పి.పొన్నంబాలం, మరో ఐదుగురిని మదురై జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే పొన్నంబాలంతోపాటు ఆయన ఇద్రు కుమారులు తిరుచిత్రంబాలం, తిల్లయింబాలంపై దుర్భాష లాడడం, బెదరింపులకు పాల్పడడమే కాకుండా దాడి చేసారన్న అభియోగంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పొన్నంబాలం 2001లో సమయనల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలిచిన సంగతి విదితమే. పరయ్ కరుప్పు అయన్నార్ ఆలయ ఉత్సవంలో పొన్నంబాలం అల్లుడు పళనికుమార్‌కు ఆలయ మర్యాదలు జరగలేదు అదే సమయంలో తిరుపతి అనే వ్యక్తితోపాటు డిఎంకె కార్యకర్త మద్దతుదారుడైన వేల్‌మురుగన్‌కు సన్మానం జరిగిన విషయంలో జరిగిన ఘర్షణ విషయమై ఈ నెల 22న విడివిడిగా కేసులు నమోదయ్యాయి. ఈ ఘర్షణల పర్యవసానంగా రెండు రోజుల తర్వాత అంటే ఈ నెల 24వ తేదీ రాత్రి సాయుధ ముష్కరులు పొన న్నంబాలం వాహనాన్ని తగలబెట్టడమే కాకుండా ఆయన నివాసలంలోని విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. మాజీ ఎమ్మెల్యే పొన్నంబాలం కోడలు వసంత కోకిల ఫిర్యాదు మేరకు ఎం.చత్రపట్టి పోలీసులు.. వేల్‌మురుగన్ సహా 15 మందిపై విధ్వంసం, వాహనాన్ని తగలబెట్టడం, దుర్భాష లాడుతూ బెదిరించినందుకు కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా, వేల్‌మురుగన్‌తోపాటు ఆయన ఇద్దరు బంధువులు సెంథామిలన్, రాజమోషన్‌లను కూడ పోలీసులు అరెస్టు చేశారు.

# డబ్బుల్లేవని రూ.100నోటు ఇచ్చివెళ్లిన దొంగలు సిసికెమెరాల సాయంతో పట్టుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, జూన్ 26:** రోడ్డుపై నడిచివెళుతున్న ఓజంటను బెదిరించి దొంగతనంచేయబోయిన దుండగులకు వారివద్ద కేవలం 20 రూపాయలు మాత్రమే ఉందని తెలుసుకుని అసహనం ప్రదర్శించారు. అయితే వారిలో



మానవత్వం వెల్లివిరిసి ఇద్దరిలో ఒకరు వారికి వందరూపాయల నోటు ఇచ్చి మరీ ఉడాయించారు. ఢిల్లీలోని షాద్రా ప్రాంతంలో ఇద్దరు దుండగులు హెల్మెట్లు ధరించి అటుగావెళుతున్న ఒక జంటను నిలిపి సొమ్ములు గుంజాలని బెదిరించారు. అయితే వారివద్ద ఏమీ లేదని తెలుసుకుని వారిలో ఒకడు ఆయువకుడికి వందరూపాయలు ఇచ్చాడు. ఈ జంట తర్వాత పోలీసులకు ఆ 100 రూపాయలనోటును ఇచ్చేసింది. అయితేపోలీసులు మాత్రం ఈ టూవీలర్‌పై వచ్చిన ఇద్దరినీ సిసికెమేరాలసాయంతో పట్టుకున్నారు. 200కుపైగా సిసికెమేరాలను పరిశీలించారు. మొత్తం 30 సెల్‌ఫోన్లు వారినుంచి స్వాధీనం చేసుకున్నారు.వీరిద్దరిలో ఒరు జిఎస్‌టి సంస్థలో పనిచేస్తున్న దేవ్ వర్మగాను, ప్రైవేటు కంపెనీలోపనిచేస్తున్న హర్ష్‌రాజ్‌పుత్‌గా గుర్తించారు. యూట్యూబ్ విడియోలను చూసి ప్రభావితులై తాము కూడా గ్యాంగ్‌స్టర్ నీరజ్ బావానా గ్యాంగ్‌లో చేరాలని ఈపనులకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

# రైల్వే జిఎం దృష్టికి ప్రజల సమస్యలు

## - పరిష్కరించేందుకు సానుకూలం



ప్రజా సమస్యలపై రైల్వే జిఎం జైన్‌తో చర్చిస్తున్న మంత్రి బుగ్గన

**గుంతకల్లు రైల్వే, జూన్ 26 ప్రభాతవార్త** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌కు సంబంధించిన పలు ప్రజా, రైల్వే వినియోగదారుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని, జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికోరారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని డోన్ (ద్రోణాచలం) పట్టణం యార్డులో ప్రస్తుతం ఉన్న కర్నూలు, నంద్యాల గేట్ల స్థానంతోపాటు, రాములవారి దేవాలయం వద్ద మరో అండర్ పాస్ వే (ఆర్‌యుబి)లను నిర్మించాలని, అలాగే బేతంచెర్ల రోడ్డు, కొండపేట, శేగు టాకీను, గుత్తి రోడ్, కంభం స్ట్రీట్, చిగురుమానుపేట ఈ ప్రాంత ప్రయాణికులు/ప్రజలు తమ తమ అవసరాల నిమిత్తంనిత్యం జిల్లా కేంద్రమైన నంద్యాల, కర్నూలు, గుంతకల్లులకు వెళ్లేందుకు ప్రస్తుం ఉన్న బుకింగ్, రిజర్వేషన్ కార్యాలయాల దావ్రా టికెట్లు తీసుకుని వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని వివరించారు.

వీటిని దృష్టిలో ఉంచుకుని గుత్తి రోడ్ వైపు కూడా అదనంగా మరో బుకింగ్, రిజర్వేషన్ కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని, రైల్వే వినియోగదారుల, ప్రజల సౌకర్యార్థం మరికొన్ని ప్రజా సమస్యలను సైతం పరిష్కరించి ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని జిఎం జైన్‌కు మంత్రి బుగ్గన వినతిపత్రం సమర్పించారు.

# డబుల్ కాదు.. నాలుగు ఇంజిన్ల సర్కార్‌తోనే అభివృద్ధి

## - కేంద్ర ఐటీశాఖ సహాయమంత్రి దేవసిన్హా చౌహాన్

**కోట, జూన్ 26 ప్రభాతవార్త** దేశంలో ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ కాదు.. నాలుగు ఇంజన్ల సర్కార్ రావాలి, కేంద్ర, రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పాటు కావాలని కేంద్ర ఐటీశాఖ సహాయమంత్రి దేవసిన్హా



మాట్లాడుతున్న కేంద్ర ఐటీశాఖ సహాయమంత్రి దేవసిన్హా చౌహాన్

చౌహాన్ అన్నారు. సోమవారం కోట మండలం సిద్ధవరం గ్రామంలో బిజెపి నాయకులు దువ్వూరు గిరిధర్‌రెడ్డి నివాసంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రధానిగా నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంలో 2014కు ముందు దేశంలో కుంభకోణాలు ఎక్కువగా ఉంటే ప్రధానిగా మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంక్షేమ పథకాలు పెరిగాయని చెప్పారు. సేవ సుపరిపాలన సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పాలన సాగుతోందన్నారు. 1980లో రెండు సీట్లతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం ఇప్పుడు 303 సీట్లకు చేరిందన్నారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్లమెంటుకు ప్రణమిల్లి దేవ సేవకునిగా పనిచేస్తానని మోడీ చెప్పడాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మోడీకి దన్నుగా నిలవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇప్పుడు తమ పథకాలుగా చెప్పున్నవన్నీ కేంద్రప్రభుత్వ నిధులతోనే అమలు చేస్తున్నవని చెప్పారు. కేంద్రం ఇస్తున్న పథకాలతో ప్రతి ఇంటికి రూ.2.5 లక్షలు ఏడాదికి లబ్ధి చేకూరుతున్నట్లు చెప్పారు.

మధ్యాహ్న భోజన పథకానికి కేంద్రం నిధులిస్తుంటే దానికి జగనన్న గోరుముద్ద అని పేరు పెట్టారని, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇస్తే వాటిని జగన్ జన్మదినం సందర్భంగా పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. చివరకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు,

గర్భిణులకు ఇచ్చే పౌష్టికాహారంపై కూడా రాష్ట్రప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నదన్నారు. కేంద్రం ఇస్తున్న సంక్షేమ పథకాల ముందు జగన్ నవరత్నాలు బలాదూర్ అన్నారు. ఇప్పుడు జనానికి కావలసింది నినాదాలు కాదని, అవసరమైన నిజాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు దువ్వూరు గిరిధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పనబాక కోటేశ్వరరావు, విశ్వనాథ్, పురుషోత్తంరెడ్డి, గూడూరు అసెంబ్లీ కన్వీనర్ కోటారెడ్డి, పామంజి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా, ఉజ్వల భవితకు దగ్గరగా ఉండాలి

## -మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీలో సిఐ జానకీరామ్

**జగ్గయ్యపేట, జూన్ 26, ప్రభాతవార్త :** మంచి భవిష్యత్తును నిర్మించుకునేందుకు యువత దృష్టి సారించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం వలన ఉజ్వల భవితకు దగ్గరవుతారని జగ్గయ్యపేట పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జానకీరామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ప్రధాన వీధుల్లో సోమవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ జనాకీరామ్ యువతకు మాదక ద్రవ్యాల కారణంగా జీవితాలు, కుటుంబాలు ఏవిధంగా కుప్పకూలిపోతాయో వివరించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు, జెఆర్‌సి విద్యాసంస్థల విద్యార్థులు, అధ్యాపకులు, సామాజిక సేవికులు పాల్గొన్నారు.




మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీని విద్యార్థులతో కలిసి నిర్వహిస్తున్న సర్కిల్ పోలీసులు

# రూ.12 వేల కోట్ల సేకరణలో ఎన్టీటిపిసి

## బోర్డు డైరెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 12 వేల కోట్ల రూపాయలను సేకరించాలని నేషల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) కీలక నిర్ణయించింది. నాన్ కన్వర్టబుల్ డిబెంచర్స్ (ఎన్‌సీడీలు) విడుదల చేయడం ద్వారా ఈ నిధులను సేకరించనుంది. ఈ మేరకు కార్పొరేషన్ బోర్డు సమావేశం తీర్మానం చేసింది.

ప్రైవేటు ప్లేస్‌మెంట్ ద్వారా రానున్న 12 నెలల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో ఈ నిధులను సేకరించాలని భావిస్తోంది. డొమెస్టిక్ మార్కెట్‌లో ఎన్‌సీడీలను ఇష్యూ చేయడం ద్వారా 12 వేల కోట్ల రూపాయలను సేకరించేందుకు బోర్డ్ సమావేశంలో డైరక్టర్లు ఆమోదం తెలిపినట్లు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. స్పెషల్ రిజల్యూషన్ ఇచ్చినప్పటి నుండి ఏడాది కాలం లోపు అంటే వచ్చే ఏడాది జరగనున్న వార్షిక జనరల్ బాడీ సమావేశం లోపు ఈ నిధులను సేకరించాల్సి ఉంటుందని తెలిపింది.

కాగా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది మార్చి నెలతో ముగిసిన క్వార్టర్‌లో 4,871 కోట్ల రూపాయలు మేర నికర లాభం వచ్చిందని ఎన్టీపీసీ వెల్లడించింది.

# రెజ్లర్ల నిరసన దీక్షల విరమణ

**న్యూఢిల్లీ, జూన్ 26:** భారత్ రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌పై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఐదునెలలపాటునిర్వహించిన ఆందోళనను రెజ్లర్లు విరమించారు. ఇకపై కోర్టులోనే తేల్చుకోవాలనినిర్ణయించారు. ఈమేరకు రెజ్లర్ సాక్షిమాలిక్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించారు. కోర్టులోయుద్ధం కొనసాగుతుందని అన్నారు. ఈనెల 15న బ్రిజ్‌భూషణ్‌పై ఛార్జిషీటు దాఖలుచేయడంతో ఆందోళన విరమించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తాత్కాలిక ప్యానెల్‌క్రీడామంత్రిత్వశాఖ,



డబ్ల్యుఎఫ్ఐకి వ్యతిరేకంగా అస్సాం రెజ్లింగ్ అసోసియేషన్‌లు దాఖలుచేసిన పిటిషన్‌ను ఆదివారం విచారించిన గువాహటి హైకోర్టు రెజ్లింగ్ బాడీ ఎన్నికలపై స్టే విధించింద.ఇ రెజ్లర్లపై లైంగికవేధింపులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టుచేయాలంటై మైనర్‌సహా టాప్ ఒలింపిక్ రెజ్లర్లు అయిన వినేశ్‌పొగట్, సాక్షిమాలిక్, భజరంగ్‌పూనియా తదితరులు ఆందోళనకు దిగారు. అయితే ఈ ఆరోపణలను సింగ్ కొట్టిపడేసారు. కాగా రెజ్లర్ల దీక్షకు సంయుక్తకిసాన్‌మోర్చా సంపూర్ణ మద్దతుప్రకటించిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో రెజర్లు చేస్తున్న ధీక్షల్లో పాల్గొనేందుకు వీలులేకుండా అడ్డంకులు కల్పించినప్పటికీ కిసాన్‌నేతలు వచ్చి దీక్షాశిబిరంలో కూర్చున్నారు. సంఘీభావం ప్రకటించారు.

# భూ తగాదాలతో ఇద్దరి మృతి

## ముగ్గురి పరిస్థితి విషమం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని జక్కులపల్లి గ్రామంలో భూ తగాదాలతో ఇద్దరు సోమవారం మృతి చెందారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇరు కుటుంబాల మధ్య తగాదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఒక వర్గానికి చెందిన వారు చేనులో పనిచేస్తున్నారని తెలుసుకున్న మరో వర్గం వారు చేను దగ్గరికి రావడంతో ఇరు వర్గాలు కత్తులు, గొడ్డల్లతో దాడి చేసుకున్నారు. దీంతో నర్సయ్య, బక్కమ్మ అక్కడికక్కడే చనిపోయారు. ఇరు వర్గాలలకు చెందిన మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి భూ తగాదాలు ఈ గొడవలకు కారణమని తెలిపారు. గొడవకు పాల్పడ్డ ఇరు వర్గాలు ఒక్కటే కుటుంబానకి (పాలివాల్లు) చెందిన వారని ఆయన తెలిపారు. జక్కులపల్లి గ్రామంలో ఎలాంటి వాంతి భద్రతల సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ సురేష్ తెలియజేశారు. సంఘటన స్థలాన్ని రెబ్బెన సిఐ నరేందర్, రెబ్బెన ఎస్ఐ భూమేష్ సందర్శించారు. కేసు నమోదు చేసుకొని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు.

# వేతన సవరణ వైరుధ్యాలపై కోల్ అధికారుల సంఘం సమ్మె హెచ్చరిక

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** బొగ్గు సంస్థల్లో పనిచేస్తున్న అధికారులు కేంద్ర ప్రభుత్వానికి ఆల్టిమేటం ఇచ్చారు. వేతన సవరణలోని వైరుధ్యాలను తొలగించాలని, లేకపోయినట్లయితే సమ్మె చేస్తామని ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసీఈ) అసోసియేషన్ హెచ్చరించింది. ఈ మేరకు కోల్ ఇండియా ఛైర్మన్‌కు సోమవారం అసోసియేషన్ ఒక లేఖ రాసింది. దీనిపై వెంటనే చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేసింది. లేకుంటే వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం జరుగుతుందని స్పష్టం చేసింది. అంతేకాకుండా అవసరమైతే సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని కోల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పికె సింగ్ రాథోడ్ హెచ్చరించారు. కాగా బొగ్గు గని కార్మికులు, నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల వేతన సవరణపై కార్మిక సంఘాలతో కుదిరిన అవగాహనా ఒప్పందానికి తాజాగా కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందం ప్రకారం బేసిక్ వేతనాల్లో కనీసం 19 శాతం, అలవెన్స్‌ల్లో 25 శాతం పెరుగుదల ఉంటుంది. అయితే అధికారుల వేతనాలపై మాత్రం ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించ లేదు. దీని వల్ల కార్మికుల జీతాల కన్నా తమకు తక్కువ ఉందని ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది.

# రిజర్వేషన్ చార్జీలు తగ్గించిన ఆర్టీసి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** ఆర్టీసి ముందస్తు రిజర్వేషన్ చార్జీలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకుల రిజర్వేషన్ చార్జీలను సవరించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రిజర్వేషన సదుపాయం ఉన్న ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో ఈ తగ్గింపు ఉంటుంది. ఎక్స్‌ప్రెస్, డీలక్స్ సర్వీసుల్లో 350 కిలోమీటర్ల లోపు 20 రూపాయలు, 350 కిలోమీటర్లకు పైబడి 30 రూపాయలుగా సవరించింది. సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో రిజర్వేషన్ చార్జీ 30 రూపాయలు చేసింది. ప్రతీ రోజూ సగటున 15 వేల వరకూ రిజర్వేషన్లు చేసుకుంటారని ఈ సందర్భంగా సంస్థ ఎండి సజ్జనర్ చెప్పారు.

ఆర్టీసిలో 15 మంది సూపరింటెండెంట్లకు పదోన్నతులు

రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని ఆర్టీసీలో పనిచేస్తున్న 15 మంది సూపరింటెండెంట్లకు అసిస్టెంట్ మేనేజర్లుగా పదోన్నతులు కల్పిస్తూ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో జె భవాని, డి శ్వేత, పి కిరణ్‌కుమార్, జి స్వేత, హెచ్ లక్ష్మి, డి యాంజిల్, జిపి సింగ్‌నాయక్, బి జోగమ్మ, నజీర్ షాహిక్, ఇ నరశింహులు, టి నిర్మల, ఎం అలివేలమ్మ, పిఎస్ దేవి, ఆర్ లక్ష్మి, ఎ శోభారాణి ఉన్నారు.

# రూ.950 కోట్ల డ్రగ్స్ ధ్వంసం

## స్వయంగా కస్టమ్స్, డిఆర్ఐ అధికారుల పర్యవేక్షణ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** జంట నగరాలలో కస్టమ్స్, డిఆర్ఐ అధికారులు యేడాది కాలంలో పట్టుకున్న 950 కోట్ల రూపాయల విలువైన పలురకాల మాదక ద్రవ్యాలను నాశనం చేశారు. దుండిగల్‌లోని హైదరాబాద్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులో వీటిని సోమవారం నాశనం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని కస్టమ్స్, డిఆర్ఐ అధికారులు హైదరాబాద్ పరిధిలో ఏడాదిగా పలుచోట్ల దాడుల సమయంలో పట్టుబడ్డ అనేక రకాల మాదకద్రవ్యాలను ఏకకాలంలో నాశనం చేశారు.

ఇందులో 409.39 కిలోల అల్ప్రా జోలం, 2655.94 కిలోల గంజాయి, 142.93 కిలోల ఎపిడ్రిన్, హైడ్రో క్లోరైడ్, 11 కిలోల హైరాయిన్, 74.92 కిలోల కెటమైన్, 2.95 కిలోల మెఫిడ్రోన్, 53.98 కిలోల మెటక్విలోన్, 5595 కిలోల ఎపిడ్రిన్ తయారీలో వాడే రసాయనాలు వున్నాయి.

# 'రైతు బంధు' తొలిరోజు రూ.642.52 కోట్లు విడుదల

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రైతు బంధు కింద తొలి రోజు 642.52 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో రాష్ట్రంలోని 22 లక్షల 55 వేల 081 మంది రైతుల ఖాతాల్లో ఈ సొమ్మును జమ చేయడం జరిగిందన్నారు. ఎకరాల వారీగా ప్రతీ రోజూ రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధును జమ చేస్తామని చెప్పారు. రైతాంగం వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సూచనలు పాటించాలని సూచించారు.


# సీనియర్లతో మోడీ అత్యవసర సమావేశం

**న్యూఢిల్లీ, జూన్ 26:** అమెరికా, ఈజిప్టు దేశాల పర్యటన ముగించుకుని భారత్‌కు వచ్చిన ప్రధానిమోడీ సీనియర్ మంత్రులతో సమావేశం అయ్యారు. సోమవారం నిర్వహించిన ఈ సమావేశంలో హోంమంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, గృహనిర్మాణశాఖ మంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరి, సీనియర్ అధికారులు ప్రధాని కార్యాలయ కార్యదర్శి పికెమిశ్రా తదితరులు హాజరయ్యారు. ఢిల్లీలో విమానం దిగిన వెంటనే పార్టీనేతలతో కూడా మాట్లాడారు. విదేశాంగశాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఃి, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, పార్టీ నాయకులు హర్షవర్ధన్, గౌతమ్‌గంభీర్ తదితరులు విమానాశ్రయంలో మోడీకి స్వాగతం పలికారు. వారిని చూసిన వెంటనే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయని అడిగారు.

మమ్మల్ని చూడగానే దేశం గురించి అడిగారని, పనులు ఎలా జరుగుతున్నాయని ఆరాతీసారని పార్టీనాయకులు తెలిపారు. బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ తొమ్మిదేళ్లపాలనను పురస్కరించుకుని మోడీచేసిన సంక్షేమం అభివృద్ధిని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకవెళ్లేప్రస్తుత కార్యాచరణ ఎలా ఉందని నడ్డాను ప్రశ్నించారు. ప్రభుత్వం అందించిన సుపరిపాలన గురించి ప్రజల్లోకి తీసుకెళుతున్నామని ఈ ప్రభుత్వంపై ప్రజలంతా సంతోషంగ ఆఉన్నారని నడ్డాజీ వెల్లడించారని బిజెపని ఎంపి మనోజ్‌తివారి మీడియాకు తెలిపారు. నడ్డా తెలంగాణపర్యటనపైనా త్వరలోజరిగే కేరళ పర్యటనగురించి ప్రధాని ఆరాతీసారు. చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని నడ్డాకు ఆయన సూచించారు.

### బైడెన్ ట్వీట్ మోడీ రిప్లై ట్వీట్

భారత్ అమెరికా బంధం గతంకంటే అత్యంత కీలకంగా బలంగా ధృఢంగా ఉందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ ట్వీట్‌చేసారు. దీనికి మోడీ బదులిస్తూ బైడెన్ మాటలతో ఏకీభవించారు. నేను మీ మాటలతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మన రెండుదేశాలమధ్య స్నేహం ప్రపంచానికి మేలుచేసే ఒకశక్తిగా ఉంది. ఈ భూమండలాన్ని మరింత సుస్థిరంగా మారుస్తుంది. నా ఇటీవలిపర్యటన మన బంధాన్ని మరింత బలోపేతంచేస్తుందని మోడీ ట్వీట్‌చేసారు.



ఐదురోజులపాటు అమెరికా, ఈజిప్టు దేశాల్లో పర్యటించిన ప్రధానిమోడీ వాణిజ్యం, పెట్టుబడులు రక్షణ శాస్త్ర సాంకేతికరంగాలకు సంబంధించి రెండుదేశాలతో ఒప్పందాలుచేసుకున్నారు వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు జరిపారు.

# స్నేహితుడి గొంతుకోసి రక్తం తాగిన ఉన్మాది



**చిక్‌బళ్లాపూర్ (కర్ణాటక), జూన్ 26:** కర్ణాటకలో ఒక వ్యక్తి పట్ట పగలు నడివీధిలో తన స్నేహితుడి గొంతు కోసి రక్తం తాగాడు. చిక్క బళ్లాపూర్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయ్ అనే వ్యక్తి తన భార్యపై అనుమానం పెంచుకున్నాడు. తన స్నేహితుడు మారేశ్ ఆమెతో సన్నిహితంగా ఉన్నాడని అనుమానించాడు. ఇదే విషయమై చర్చించేందుకు రావాలంటూ పిలిచాడు. ఇద్దరూ మాట్లాడుకుంటుండగా వారి వాగ్వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో కోపంతో రెచ్చిపోయిన విజయ్ పదునైన ఆయుధంతో మారేశ్ గొంతు కోసేసాడు. తర్వాత కిందపడి ఉనన మారేశ్‌ను ఏదోప్రశ్నిస్తూ ఆతడి మెడనుంచి పెల్లుబికి వస్తున్న రక్తాన్ని కిందకు వంగి తాగేప్రయత్నంచేసాడు. ఈ షాకింగ్‌దృశ్యాల్ని దారినపోయేవారు కెమేరాలో రికార్డుచేసి సోషల్‌మీడియాలోపెట్టడంతో ఈ ఉదంతం వైరల్ అయింది. తర్వాత పోలీసులు విజయ్‌ను అరెస్టుచేసి ఆతడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసారు. ప్రస్తుతంమారేశ్ స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# భారీ కాన్వాయ్‌తో మహారాష్ట్రకు చేరుకున్న సిఎం కెసిఆర్

## ● ధారాశివ్, సోలాపూర్ జిల్లాల్లో అడుగడుగునా ఘనస్వాగతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 26:** మహోజ్వల భారత్ ఆవిష్కరణే లక్ష్యంగా బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాచరణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కెసిఆర్ మహారాష్ట్ర పర్యటనను చేపట్టారు. రెండు రోజుల పాటు సాగనున్న ఈ పర్యటనలో భాగంగా సోమవారం మహారాష్ట్రలోని ధారాశివ్, సోలాపూర్ జిల్లాల్లో సిఎం పర్యటించారు. సిఎం కెసిఆర్ రోడ్డు మార్గంలో పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు హోమ్ మంత్రి మహమూద్ అలీ దట్టి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం కెసిఆర్ వెంట రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కూడిన దాదాపు 600 వాహనాల (రెండు ప్రత్యేక బస్సులు)తో కూడిన కాన్వాయ్ బయలుదేరింది. దాదాపు 6 కిలోమీటర్ల మేర సిఎం వెంట కాన్వాయ్ సాగింది. ఈ సందర్భంగా రహదారులు కొత్త శోభను సంతరించుకున్నాయి. ముంబాయి రహదారి మీదుగా ప్రయాణిస్తున్న సిఎం కాన్వాయ్ రహదారి పొడుగునా పూలు చల్లుతూ, గులాబీ కాగితాలు వెదజల్లుతూ, జై తెలంగాణ, జై కెసిఆర్, జైభారత్ నినాదాలతో టిఆర్ఎస్ శ్రేణులు, సిఎం కెసిఆర్ అభిమానులు ఘనస్వాగతం పలికారు. దేశ్‌కీ నేత కైసే హో... కెసిఆర్ జైసా హో' అంటూ మహారాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఫ్లెక్సీలను ప్రదర్శించారు. ధారాశివ్‌కు చేరుకున్న సిఎం కెసిఆర్‌కు అక్కడి స్థానిక నాయకులు, మహిళలు సాంప్రదాయ రీతిలో హారతినిచ్చి, స్వాగతం పలికారు. అనంతరం సిఎం కెసిఆర్... ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత సిఎం కెసిఆర్ సోలాపూర్‌కు బయలుదేరారు. ఆ సమయంలో జోరువాన కురుస్తున్నా లెక్కచేయకుండా సిఎం కాన్వాయ్ ముందుకు సాగింది. సోలాపూర్‌కు చేరుకున్న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు స్థానిక నాయకులు, శ్రేణులు గొప్పగా స్వాగతం పలికాయి. కెసిఆర్‌పై గులాబీ పూల వర్షం కురిపించాయి. కెసిఆర్‌ను చూసేందుకు ప్రజలు గుమిగూడారు. మొబైల్‌లతో ఫోటోలు తీసుకున్నారు. కెసిఆర్‌తో చేయి కలిపేందుకు ప్రజలు, నాయకులు దూసుకొచ్చారు. సిఎం కెసిఆర్‌ను స్వాగతిస్తూ డప్పు దరువులతో ఆ ప్రాంతమంతా మారు మోగింది. స్థానిక నేతలు భారీ గజమాలతో కెసిఆర్‌ను సత్కరించారు. 'దేశ్ కి నేత కెసిఆర్' నినాదాలతో హోరెత్తించారు. 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' నినాదాలు మిన్నంటాయి.

సోలాపూర్ ప్రజల అపూర్వ స్వాగతం మధ్య సిఎం కెసిఆర్ బాలాజీ సరోవర్ హోటల్‌కు చేరుకొని కాసేసు సేద తీరారు. అనంతరం సిఎం కెసిఆర్ ఆ హోటల్ నుంచి బిఆర్ఎస్ నాయకుడు ధర్మన్న ముండయ్య సాదుల్ ఆహ్వానం మేరకు సోలాపూర్ భవనారుషిపేట్‌లోని వారి ఇంటికి వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ధర్మన్న సాదుల్ ఒక పర్యాయం మేయర్‌గా, రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ తరఫున సోలాపూర్ నియోజకవర్గ ఎంపీగా సేవలు అందించారు. ఈ సందర్భంగా ధర్మన్న సాదుల్ తన కుటుంబ సభ్యులను సిఎం కెసిఆర్‌కు పరిచయం చేశారు. కెసిఆర్ ధర్మన్న సాదుల్‌తో సమకాలీన రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం సిఎం కెసిఆర్ రాత్రి బస నిమిత్తం సరోవర్ హోటల్‌కు తిరిగి చేరుకున్నారు. ధర్మన్న సాదుల్ గృహానికి చేరుకున్న సిఎం కెసిఆర్‌కు అక్కడే స్థిరపడిన తెలంగాణ ప్రజలు దారి పొడవునా తెలుగులో మాట్లాడుకుంటూ స్వాగతం పలుకుతూ, ఆనంద హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం ఆకట్టుకుంది. పద్మశాలీలు ఎక్కువగా స్థిరపడ్డ సోలాపూర్‌లోని ఈ ప్రాంతంలోనే బిఆర్ఎస్ నేత ధర్మన్న సాదుల్ నివాసం కూడా ఉంది. ధర్మన్న సాదుల్ తెలంగాణకు చెందిన పేద పద్మశాలి కుటుంబంలో జన్మించారు. కరీంనగర్ జిల్లా కన్నాపూర్ గ్రామ వాస్తవ్యులైన వీరి పూర్వీకులు ఉపాధి కోసం సోలాపూర్‌కు వచ్చి స్థిరపడ్డారు. ధర్మన్న సాదుల్ కాల క్రమంలో ప్రజా నాయకునిగా పలు పదవుల్లో రాణించారు. వారు ఇటీవలే సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, వి. శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్, బిఆర్ఎస్ పార్లమెంటరీ సెక్రటరీ జనరల్ కె. కేశవరావు, రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, ఇతర ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్‌బోర్డు పీర్లపంజ ఆక్రమణలు తొలగింపు



ఇచ్ఛాపురం, జూన్ 26 ప్రభాతవార్త

స్థానిక హాస్పిటల్ రోడ్డులో గల పీర్లపంజనకు చెందిన వక్ఫ్‌బోర్డు ఆక్రమణలు ఎట్టకేలకు తొలగించారు. గత కొద్దిరోజులుగా వివాదంగా మారిన ఆక్రమణల తొలగింపు శాంతియుతంగా జరగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. 4.82 ఎకరాల విస్తీర్ణంలో గల స్థలంలో 24 దుఖాణదారులు స్వచ్ఛందంగా షాపులను తొలగించారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు స్పెషలాఫీసర్ సరీన్ బేగం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, రెవెన్యూ,మున్సిపల్ పోలీస్ శాఖలకు ఉత్తర్వులు జారీ చేశారు. సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో కవిటి ఎస్సై గోవిందరావు ఇచ్ఛాపురం పట్టణ మరియు రూరల్‌పోలీస్ స్టేషన్‌లు, కవిటి పోలీస్‌స్టేషన్ ఏఆర్‌పార్టీ బలగాలు రంగంలోకి దిగాయి. తహశీల్దార్ గురుప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, కమిషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ముస్లీం మతపెద్దలు ఆక్రమణల తొలగింపు పర్యవేక్షించారు. స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ జనాబ్ ఉసాబిన్ ఇబ్రహీం సాహెబ్, ఈఓ అబ్దుల్ ఖుదుష్ తదితరులు పర్యవేక్షణలో షేక్ సులేమాన్, అబ్దుల్ షాదిక్‌షేక్, ఇన్‌స్పెక్టర్, ఆడిటర్లు అహమ్మద్, మోహిదుద్దీన్, రియాజ్‌ఖాన్, షేక్ అలీషా, పీర్లపంజ ముత్తవల్లి ఎంఎస్‌హెచ్ రబ్బాని తదితరులు ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శాంతియుతంగా తొలగింపు జరిగింది.

# జగనన్న విద్యాకానుక కిట్లు సక్రమంగా అందజేయాలి

ఇచ్ఛాపురం, జూన్ 26 ప్రభాతవార్త



జగనన్న విద్యాకానుక 4వ విడత కిట్లు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని ఎంఈఓ కె.అప్పారావు కోరారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సచివాలయం విద్య, సంక్షేమ కార్యదర్శులుతో సమావేశం నిర్వహించారు. సచివాలయం వాలంటీర్లు, కార్యదర్శులు ఆన్‌లైన్‌లో బయోమెట్రిక్ చేయించాలని కోరారు. అమ్మఒడి లబ్ధిదారులు జాబితాపై ప్రచారం కల్పించి సక్రమంగా వినియోగం జరిగేలా చూడాలని చెప్పారు. జగనన్న గోరుముద్ద పరిశీలించి నాణ్యతపై విచారణ చేయాలని అన్నారు. విద్యార్థుల గైర్హాజరుపై పర్యవేక్షణ చేసి హాజరు శాతం పెంచాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడిఓ కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

# మండలానికి రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మంజూరు

ఇచ్ఛాపురం, జూన్ 26 ప్రభాతవార్త



మండలానికి రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మంజూరైనట్లు జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ లేఖపై స్పందిస్తూ ముఖ్యమంత్రి కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి ఉత్తర్వులు విడుదల చేసారని చెప్పారు. లొద్దపుట్టి, ఈదుపురం వద్ద రెండు ఎత్తిపోతల పథకాలతో పాటు 9 గ్రోయిన్‌ల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, పిరియాసాయిరాజ్‌లకు జెడ్పీటీసీ మరియు ఎంపీపీ బోర పుష్ప కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంబికాదేవి ఆలయంలో కుంకుమపూజలు

ఇచ్ఛాపురం, జూన్ 26 ప్రభాతవార్త



మండలం బెనుగానిపేట గ్రామం మా అంబికాదేవి మందిర ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా కుంకుమపూజలు నిర్వహించారు. శనివారం జలయాత్ర కార్యక్రమం వైభవంగా జరిగింది. అనంతరం హరినామ సంకీర్తన నిర్వహించారు. కుంకుమపూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మంగళవారం ఆలయ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

# ఫణిబాబుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం



రణస్థలం, జూన్ 26 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, నిలుపుదల మరియు విద్యానాణ్యతపై తూలనాత్మకత అనే అంశంపై ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు పర్యవేక్షణలో పరిశోధన చేసిన రణస్థలం మండలంలోని పైడిభీమవరం గ్రామానికి చెందిన ఆకెళ్ళ ఫణిబాబుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం (విశాఖపట్నం) డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ అవార్డును విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ప్రసాద్‌రెడ్డి చేతుల మీదగా ఆయన అందుకున్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి ఫణిబాబు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ విద్య పట్ల మక్కువతో ఉన్నత విద్యను అభ్యసించి సనాతన ధర్మాన్ని అనుష్టించే పురోహితం మరియు జ్యోతిష్యం ఆధారంగా చేసుకొని తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. చిల్లపేటరాజాం పంచాయతీలోని బొడ్డపాడు గ్రామంలో ప్రాథమిక విద్య అభ్యసించిన ఈయన ఆంధ్ర, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యలను అభ్యసించారు. శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలోని జ్యోతిష్యశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి ప్రస్తుతం పురోహితం మరియు జ్యోతిష్యంపై జీవనం సాగిస్తున్నారు. అవార్డును అందుకున్న ఈయనను ఆనందం వ్యక్తం చేస్తూ తనకు అవార్డు ప్రధానం చేసిన విశ్వవిద్యాలయం ఉపకులపతికి, ప్రొఫెసర్లుకు ఈ సందర్భంగా ఆయన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. డాక్టరేట్ పొందిన ఫణిబాబుకు కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి పనుల్లో డీజీపురం రైల్వేస్టేషన్‌ను చేర్చండి

## ఎంపిని కోరిన యువతరం ప్రతినిధులు



సంతబొమ్మాళి, జూన్ 26 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలో చేపడుతున్న రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనుల జాబితాలో దండుగోపాలపురం రైల్వే స్టేషన్‌ను కూడా చేర్చాలని పలువురు యువతరం ప్రతినిధులు పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడును కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని సోమవారం ఎంపీకి తన కార్యాలయంలో అందించారు. సుమారు 10 పంచాయతీల ప్రజలకు ఎంతో ఉపయోగం ఉన్న ఈ స్టేషన్‌లో కనీస సౌకర్యాలు కూడా లేవని వారు ఎంపీ దృష్టిలో పెట్టారు. దీనిపై స్పందించిన ఎంపీ ఈ స్టేషన్ అభివృద్ధి కోసం ఇదివరకే సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లాని త్వరలో వాటికి సంబంధించిన జాబితాను కూడా విడుదల చేస్తారని ఆయన అన్నారు. ఎంపీని కలిసిన వారిలో యువతరం సభ్యులు బెండి అరుణ్‌కుమార్, కూసెట్టి భానుప్రకాష్, ఎన్ని ఢిల్లేశ్వరరావు, పిట్ట రాజులు, ఎన్ని శ్రీకాంత్, పిట్ట జగన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాల వాడకం వల్ల జరిగే నష్టాలపై అవగాహన ర్యాలీ

పలాస, జూన్ 26 ప్రభాతవార్త



పలాస పట్టణంలోని, డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాలపై సోమవారం విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాశిబుగ్గ డిఎస్పి నాగేశ్వరరెడ్డి, సిఐ శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్ధాల వినియోగం వల్ల వచ్చే అనర్ధాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ రహిత సమాజం, యువత మేలుకో భవితను మలుచుకో డ్రగ్స్‌ను వదులుకో అనే నినాదాలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు ఇట్టే ఆకర్షితులై బంగారం లాంటి తమ జీవితాన్ని నాశనం చేసుకోవడంతో పాటు కుటుంబంలో తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత సరదాగా మొదలై ఆ తర్వాత బానిసైపోతున్న పదార్థాలు వాడకపోతే ఉండలేని పరిస్థితి ఏర్పడి చదువుని నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని అన్నారు. యువత డ్రగ్స్ పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు, డిగ్రీ, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు

కోటబొమ్మాళి, జూన్ 26 ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు చూడాలనేది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశ్యమని జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి, చిన్నసాన సచివాలయాల్లో సిబ్బందికి అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని సంక్షేమ పథకాలు అందించడంతో పాటు వాటికి అవసరమైన కీలక ధృవపత్రాలు అందించడమే జగనన్న సురక్ష ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి క్షేత్రసహాయకుడు దుబ్బ సింహాచలం తదితరులు ఉన్నారు.

# పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు



జలుమూరు, జూన్ 26 ప్రభాతవార్త

మండలంలోని లింగాలవలస జెడ్పీహెచ్ స్కూల్‌లో పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అనే నినాదానికి ప్రతి రూపంగా పాఠశాల ఆవరణలో పచ్చని చెట్లను ఉపాధ్యాయులు, విద్యార్థులు నాటారు. సాంఘికశాస్త్రం ఉపాధ్యాయులు జల్లు రమణమూర్తి పచ్చనిచెట్ల యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైలు ప్రమాద బాధితుల క్లెయిమ్ పరిష్కారానికి ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ కార్యాచరణ

సరుబుజ్జిలి, జూన్ 26 ప్రభాతవార్త

ఒడిశా రైలు ప్రమాదంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రక్రియను సడలించింది. ఈ పెను విషాదం వల్ల ప్రభావితమైన కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం అందించడానికి కంపెనీ తమ క్లెయిమ్ పరిష్కారాన్ని సైతం వేగవంతం చేసింది. ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై) కింద కవర్ చేయబడిన వారితో సహా అందరికీ మరణం మరియు ఆరోగ్య క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ కేవలం మూడు ప్రాథమిక పత్రాల ఆధారంగా చేయబడుతుంది.బ్యాంక్ ఖాతా వివరాలు, మున్సిపల్ అధికారుల నుంచి మరణ ధృవీకరణపత్రం, లేకుంటే ఆసుపత్రులు, ప్రభుత్వ అధికారులు లేదా పోలీసులు జారీ చేసిన మరణించిన ప్రయాణీకుల జాబితా, నామినీ యొక్క చెల్లుబాటు అయ్యే చిరునామా రుజువు కాపీ ఉంటే చాలని ఐసిఐసి ప్రోడెన్షియల్ లైఫ్ ప్రతినిధి చెప్పారు. క్లెయిమ్‌కు సంబంధిత విచారణలకు సహాయం చేయడానికి కంపెనీ ప్రత్యేక హెల్ లైన్ నెంబర్‌ను 18602667766 ఏర్పాటు చేసిందని తెలిపారు.

# మాదకద్రవ్యాల వినియోగంపై ప్రతీఒక్కరూ ఉద్యమించాలి : జిల్లాకలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



శ్రీకాకుళం, జూన్ 26 ప్రభాతవార్త:

మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని ఈవ్యసానికి బానిసలైనవారు అర్ధాయుష్కులు అవుతున్నారని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. సోమవారం శ్రీకాకుళం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలను నిరోధించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, అమ్మకం, వినియోగం విషయమై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసుశాఖ ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలనాన్నరు. మాదకద్రవ్యాలు మానవాళి వినాశకాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, శ్రీకాకుళం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రముక్కాం విద్యార్థి నవోదయకు ఎంపిక



సోంపేట, జూన్ 26 ప్రభాతవార్త

మండలంలో ఎర్రముక్కాం గ్రామానికి చెందిన బైపల్లి శాశ్వత్ జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శాశ్వత్‌కి తన తోటి విద్యార్థులతో పాటు గ్రామపెద్దలు యువజన సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు. శాశ్వత్ తండ్రి హేమరాజు నవోదయ పూర్వ విద్యార్థిగా ప్రస్తుతం సాఫ్ట్‌వేర్‌లో డేటా సైంటిస్ట్‌గా పని చేస్తున్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు అందజేత



నందిగాం, జూన్ 26 ప్రభాతవార్త

నందిగాం మండలం నరేంద్రపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అదే గ్రామంలో ఉన్న హనుమాన్ యువజన సేవా సంఘం సభ్యులు విద్యార్థులకు అవసరమైన నోట్‌పుస్తకాలు, తెలుగు, ఇంగ్లీష్ కాపీ రైటింగ్ పుస్తకాలు, స్టడీ కిట్స్ యువజన సంఘం తరఫున అందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యువజన సేవా సంఘం సభ్యులు, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# రాష్ట్రానికి భవిష్యత్తు చంద్రబాబు : వజ్జ

పలాస, జూన్ 26 ప్రభాతవార్త



భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం పలాస మున్సిపాలిటీ 2వ వార్డు కొసంగిపురంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డులో ఇంటింటికి వెళ్లిచంద్రబాబు ప్రకటించిన ఆరు పథకాలపై వివరించి ఈ రాష్ట్రానికి భవిష్యత్తు చంద్రబాబుకే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోడగల కామేష్, పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు, సప్ప నవీన్, గాలి కృష్ణారావు, అంబటి కృష్ణమూర్తి, మల్లా శ్రీను, సత్యం, కుమ్మరి ఆత్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి



ఆమదాలవలస, జూన్ 26 ప్రభాతవార్త

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థి, విద్యార్థినులు ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు అహర్నిశలు కృషి చేయాలని తొగరాం గ్రామ సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం పేర్కొన్నారు. సోమవారం తొగరాం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు పథకంలో భాగంగా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని ఆస్తులు కంటే చదువు గొప్ప ఆస్తి అన్నారు. జ్ఞానంతో పాటు సామాజికస్థాయిని, గుర్తింపును ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం బలోపేతానికి పలు సంస్కరణలు ప్రవేశపెట్టిందన్నారు. బైజూస్ వంటి సంస్థతో ఎంఓయు కుదుర్చుకుని, శాస్త్రీయ బద్ధమైన విద్య అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలలో ప్రోత్సహించేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ సర్కార్ చర్యలు తీసుకుందన్నారు. పాఠశాలల మౌళిక వసతులు కల్పించేందుకు నాడునేడు కార్యక్రమం అమలు చేసిందన్నారు. విద్యార్థులకు అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు అమలు చేస్తుందన్నారు. ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, గ్రామ వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే సీఎం ధ్యేయం

## ఇంటింటికి మంచినీటి పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏపీ స్పీకర్

ఆముదాలవలస, జూన్ 26 ప్రభాతవార్త



పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని అదే విధంగా త్రాగునీటి అవసరాన్ని గుర్తించి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించాలని లక్ష్యంతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి పనులు ముమ్మరంగా జరుగుతన్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మండల పరిధిలోని దివంజిపేట గ్రామంలో సుమారు 46 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయికు శంకుస్థాపన, సుమారు 48 లక్షల నిధులతో కుమ్మరిపేట సైలాడ గ్రామాల్లో పనులు పూర్తి చేసిన ఇంటింటికి మంచినీటి కొళాయిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెండి గోవిందరావు, స్థానిక సర్పంచ్ దాసునాయుడు, అంబల గోవిందరావు, పొగిరి లక్ష్మణరావు, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ సూర్యనారాయణ, ఏఈ చంద్రమౌళి పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

పాతపట్నం, జూన్ 26 ప్రభాతవార్త

పాతపట్నం రైల్వేస్టేషన్ గేటు దగ్గర సోమవారం పోలీసులు తనిఖీలు చేస్తుండగా సారవకోట మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఒరిస్సా పర్లాకిమిడి నుంచి 20 టిన్‌బీర్లు తెస్తుండగా పట్టుబడడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కంటి వైద్యశిబిరంలో 102 మందికి కంటిపరీక్షలు

పాతపట్నం, జూన్ 26 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా అంధత్వ నిర్మూలన సంస్థ సౌజన్యంతో బూరగాం గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రహల్లాద పొల్లై ఆధ్వర్యంలో జడ్డమ్మతల్లి గుడి ఆవరణలో శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఆప్తమాలిక్ ఆఫీసర్ వై.రత్నప్రియ 102 మందికి కంటిపరీక్షలు చేసి 39 మందికి కంటి ఆపరేషన్లుకు ఎంపిక చేయడం జరిగింది. సర్పంచ్ ప్రతినిధి ప్రహల్లాద పొల్లై ఉపసర్పంచ్ ఉపేంద్ర, స్థానిక ఎంపీటీసీ సునీ ఒప్పో ఆరోగ్య కార్యకర్తలు సంతోషి, రమణి, ఆశా కార్యకర్తలు, గీత, హేమలత, క్యాంప్ ఇన్‌చార్జ్ టి.రామారావు తెలిపారు. క్యాంపు కోఆర్డినేటర్ కె.సోమేశ్వరరావు పాల్గొన్నారు. వచ్చిన కంటి రోగులకు మజ్జిగ, మంచినీరు,పులిహోర అందించడం జరిగింది.

# పెద్దపద్మాపురం సచివాలయం సందర్శన



మెళియాపుట్టి, జూన్ 26 ప్రభాతవార్త

పెద్దపద్మాపురం సచివాలయం, ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ను డిఎల్‌పిఓ ఐవిరమణ ఇఓపిఆర్‌డి సెక్రటరీ చింతల అప్పారావు, సర్పంచ్ ప్రతినిధి మాలతి శ్రీధర్ సందర్శించారు.అలాగే స్వామిత్ర సర్వే వేగవంతం చేయాలని, క్లోరినేషన్, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, త్రైబరి షెడ్ కట్టాలని అన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# సరదాగా మొదలై...వ్యసనంగా మారి... సర్వం కోల్పోయి...

## -మాదకద్రవ్యాల వాడకంపై పద్మావతి కళాశాలలో అవగాహన



నరసన్నపేట, జూన్ 26 ప్రభాతవార్త

సమాజంలో యువత పెడతోవ పడుతుందని, అందువల్ల ప్రతి యువతకి అవగాహన అవసరమని నరసన్నపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏఎస్ దొర అన్నారు. జిల్ల ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు వివిధ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారని అందులో భాగంగా నరసన్నపేట పద్మావతి జూనియర్ కళాశాలలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో యువతకు ఎక్కువగా మాదక ద్రవ్యాల వైపు దృష్టి మల్లుతుందని, ఇటువంటి పరిస్థితుల్లోనే మాదకద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలు తెలుసుకోవాలని అసవసరంగా వారి జీవితాలు నాశనం చేసుకోవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తెలియని విషయాలు యువతకు తెలియజేసి డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ తయారు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి భావిస్తున్నారని దానికి అనుగుణంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ డిగ్రీస్థాయిలోనే విద్యార్థులు ఇటువంటి అలవాట్లు పడతారని ఈ సమయంలోనే వారికి అవగాహన కల్పించాలని యువత దృష్టిలో పెట్టుకుని మాదకద్రవ్యాల వైపు వారిదృష్టి వెళ్లకుండా కలిగే నష్టాలు వివరించాలని అందుకే ఈ అవగాహన సదస్సులు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. ముందుగా విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. నరసన్నపేట ప్రధాన రహదారిలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు ఎస్ఈబి సబ్ ఇన్‌స్పెక్టర్ జె.సంధ్యారాణి, పాల్గొన్నారు.

# జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ప్రజా విన్నపాలు వెల్లువ

పాతపట్నం, జూన్ 26 ప్రభాతవార్త

మండలం బైదలాపురం ఆశ్రమ పాఠశాలలో సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజా విన్నపాల వెల్లుతో ఆశ్రమ పాఠశాల కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ రాహుల్‌రెడ్డికి మండల ప్రజలు సమస్యలపై ధరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ధరఖాస్తును పరిశీలించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా మరో మారు ఇదే స్థలంలో సమావేశం ఏర్పాటుచేసుకుందామని ప్రతి సమ్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. 72 ధరఖాస్తులు అందినట్లు తహశీల్దార్ కె.రవిచంద్ర తెలిపారు. ఈకార్యక్రమంలో మండలస్థాయి అధికారుల సచివాలయం సిబ్బంది, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణాపై న్యాయవిజ్ఞాన సదస్సు

టెక్కలి, జూన్ 26 ప్రభాతవార్త



మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ టెక్కలి ఆధ్వర్యంలో పట్టణంలోని ఔషద తనిఖీ అధికారి కార్యాలయంలో మెడికల్ యాజమాన్యం వారితో మాదకద్రవ్యాలు దుర్వినియోగం, అక్రమ రవాణాపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. అ సదస్సులో టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి మల్ల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు బానిస కాకూడదని అలాగే మత్తు పదార్ధాల వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని తెలియజేశారు. ముఖ్యంగా యువత మత్తుపదార్ధాలకు అలవాటు పడి వారి యొక్క జీవితాలను చిధ్రం చేసుకుంటున్నా రని తద్వారా తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలాగే మత్తు పదార్థాలకు బానిస అవ్వడం వల్ల కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ కూడా ఈ మత్తు పదార్ధాలకు అలవాటు పడకుండా దూరంగా ఉండాలని సూచించారు.

# తెలుగుదేశం పార్టీ విజయానికి కృషిచేస్తాం

కవిటి, జూన్ 26 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రతినిధులమంతా ఐకమత్యంతో శ్రమించి విజయానికి కృషి చేస్తామని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే మా లక్ష్యమంటూ బిసి సాధికార సమితి రాష్ట్ర కోకన్వీనర్ కొర్రాయి వాసుదేవరావు అన్నారు. ఇటీవల కాలంలో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో బిసి సాధికారత సమితి యాదవ కులస్తులకు సంబంధించి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బెందాళం అశోక్ నేతృత్వంలో ఎంపీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ మద్దు రవికుమార్, కవిటిమండల కన్వీనర్ మద్దిల కామేష్, సోంపేట కన్వీనర్ బదకల జోగారావు, మున్సిపాలిటీ కన్వీనర్ నర్తు ప్రసాద్‌తో పాటు కొర్రాయి వాసుదేవరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అశోక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్తు పురుషోత్తంయాదవ్, కాళ్ల జయదేవ్‌యాదవ్, బదకల ప్రసాద్ యాదవ్, మురపాల ధర్మారావు యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి స్పందనలో సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేసిన సబ్‌కలెక్టర్



కొత్తూరు, జూన్ 26 ప్రభాతవార్త

మండలంలోని శోభ పంచాయతీ పరిధిలో గల బైదలాపురం జిటిడబ్ల్యుఏ పాఠశాలలో సోమవారం జరిగిన డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమానికి టెక్కలి సబ్‌కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు డివిజన్ స్థాయి స్పందనలో పలు మండలాలకు చెందిన ప్రజలు హాజరై వారివారి సమస్యలను రిజిస్ట్రేషన్ చేసుకుంటూ ఫిర్యాదు రూపంలో అందించారు. ప్రధానంగా శోభ మరియు పెద్దసున్నాపురం పంచాయతీలకు చెందిన పలు గ్రామస్తులు వారి వారి గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా మూలుగుతున్న రహదారి నిర్మాణాలు, రమదారి మరమ్మత్తులు త్రాగునీరు ప్రత్యేకపంచాయతీ ఏర్పాటు గిరిజనుల వ్యక్తిగత సమస్యలపై బ్రెడ్స్ సిబ్బంది సలహాలు, సూచనలతో సమాయత్తం చేసి ధరఖాస్తుల రూపంలో బ్రెడ్స్ సిబ్బంది సమక్షంలో స్పందనలో సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఏరియా సమస్యలను బ్రెడ్స్ కోఆర్డినేటర్లు టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డికి వివరించగా తక్షణమే స్పందిచి ప్రత్యేక పంచాయతీ విషయమై పాతపటన ం ఎంపీడీఓకి రెండు వారాల్లో గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజల మనోభావాలు తెలుసుకుని తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఏరియాలో ఉన్న త్రాగునీరు సమస్యలపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను పిలిచి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించగా తక్షణమే స్పందించిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు స్పందన కార్యక్రమం అనంతరం బ్రెడ్స్ కోఆర్డినేటర్లతో కలిసి బూర్జగూడ, రేంగూడ, చాపరాయిగూడ గ్రామాలను సందర్శించి గ్రామాల్లోని త్రాగునీరు పరిస్థితులను కమ్యూనిటీతో మాట్లాడి అడిగి తెలుసుకుంటూ సత్వరమే పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పి.ఆర్.ఇంజనీర్ అధికారులకు రహదారి నిర్మాణాలు, రహదారి మరమ్మతులు చేపట్టాలని సూచనలు అందించారు. కార్యక్రమంలో శోభ సర్పంచ్ అంబటి పార్వతి పెద్దసున్నాపురం సర్పంచ్ సవర ఆనందరావు, ఆర్‌ఎల్‌పురం సర్పంచ్ ప్రతినిధి అంపోలు మధు, ఎంపీటీసీ రెడ్డి అపర్ణ సవిరిగాన ప్రదీప్, పాతపట్నం ఎంపీడీఓ తహశీల్దార్‌లతో పాటు పలు శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు, బ్రెడ్స్ సిబ్బంది ఆర్.రామకృష్ణ, ఆర్.హేమలత, ఎం.లవకిషోర్, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు, వివిధ మండలాలకు చెందిన అర్జీదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి, జూన్ 26 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసీపీ టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. సోమవారం మండలంలోని జియ్యన్నపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారు వివరించారు. పథకాల ద్వారా మరియు ఎన్నో సబ్సిడీ స్కీంలు ప్రజలకు జగనన్న ప్రభుత్వంలో మంచి ఆయన కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లారు. పిఎసిఎస్ అధ్యక్షుడు బాడానమురళి, మండల అధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, దుక్కరోజా రామకృష్ణారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బగాది సూర్యారావు, కాళ్ల సంజీవరావు, అక్కురాడ సురేష్, పాల్గొన్నవారిలో ఉన్నారు.

# మాదకద్రవ్య వినియోగం నేరం



కోటబొమ్మాళి, జూన్ 26 ప్రభాతవార్త

మాదకద్రవ్యాల వినియోగం మరియు రవాణా నేరమని కోటబొమ్మాళి స్పెషల్ 2వ తరగతి మెజిస్ట్రేట్ సీపాన భాస్కరరావు అన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మండల న్యాయసేవా సంఘం ఇన్‌చార్జ్ అధ్యక్షులు సూచనలుపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జీవితాలను నాశనం చేసే మత్తు పదార్ధాలను విడనాడి మానసిక, శారీరక ఆనందాన్ని పొంది తద్వారా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. విద్యార్థులు డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు వంటి నినాదాలు చేసి ప్రజలకు మాదక ద్రవ్యాలను విడనాడాలని అవగాహన కల్పించారు. న్యాయవాదులు పల్లి వాసుదేవరావు, కె.అచ్చెన్నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఇందిరాకుమారి, అధ్యాపకులు రాజు, సురేష్, ఎం.సూర్యనారాయణ, బి.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

27-06Pg10exHMNWJQEKO:Layout 1 6/27/23 12:28 AM Page 1



# యుఎస్‌పై జింబాబ్వే చరిత్రాత్మక విజయం

## 304 పరుగుల తేడాతో యుఎస్ ఓటమి



**హరారే:** ఐసిసి క్రికెట్‌ప్రపంచకప్ క్వాలిఫయర్స్ 2023లో జింబాబ్వే భారీ విజయం నమోదు చేసింది. హరారే వేదికగా సోమవారం మ్యాచ్‌లో యుఎస్‌ఎను ఏకంగా 304 పరుగుల తేడాతో మట్టికరిపించింది. తద్వారా వన్డేల్లో అత్యధిక తేడాతో ప్రత్యర్థిని ఓడించిన జట్టుగా టీమిండియా తర్వాతస్థానంలో నిలిచింది. సొంతగడ్డపై వన్డే వరల్డ్ కప్ 2023 క్వాలిఫయర్స్‌లో ఇప్పటికే సూపర్‌సిక్స్‌కు అర్హత సాధించిన జింబాబ్వే యుఎస్‌ఎతో నామమాత్రపు మ్యాచ్‌తో తలపడింది. టాస్‌గెలిచిన యుఎస్ ఆహ్వానంమేరకు తొలుత బ్యాటింగ్‌చేసిన జింబాబ్వే నిర్ణీత 50 ఓవర్లలో ఆరు వికెట్లనష్టానికి ఏకంగా 408 పరుగులు స్కోరు చేసింది. వన్డేల్లో అత్యధిక స్కోరునమోదుచేసి చరిత్ర సృష్టించింది. కెప్టెన్ సీన్ విలియమ్స్ 101 బంతుల్లో ఏకంగా 21 ఫోర్లు, ఐదు సిక్సర్లతో పరుగుల సునామీ సృష్టించాడు. 174 పరుగులు సాదించాడు. ఓపెనర్ గుంబీ 78 పరుగులుచేస్తే సికందర్‌రజా 48, రియాన్‌బర్ల్ 47 పరుగులతో రాణించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పసికూన యుఎస్‌ఎ 104 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే బౌలర్ల సమిష్టిప్రదర్శన కారణంగా 25.1 ఓవర్లకే చాపచుట్టేసింది. ఈ మ్యాచ్‌లోయుఎస్‌ఎ బ్యాటర్లనమోదుచేసిన స్కోర్లు అత్యంత తక్కువగా ఉన్నాయి. బ్యాటర్లు సమిష్టిగా విఫలం కావడం, టాపార్డర్ దారుణ వైఫల్యంతోయుఎస్‌ఎకు 304 పరుగుల భారీ తేడాతో ఓటమి తప్పలేదు.

కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన జింబాబ్వే సారథి సీన్ విలియమ్స్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 2023లో తిరువనంతపురంలో శ్రీలంకపై భారత్ 317 పరుగులు తేడాతో గెలిస్తే 2023 హరారేలో యుఎస్‌ఎపై జింబాబ్వే 304 పరుగులుతో గెలిచింది. అబెర్డీన్‌లో 2008లో ఐర్లాండ్‌పై న్యూజిలాండ్ 290 పరుగులు, 2015లో పెర్త్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై ఆస్ట్రేలియా 275 పరుగులుచేసింది. ఇక అలాగే 2010లో బెనోనిలో జింబాబ్వేమీద సౌతాఫ్రికా 272 పరుగుల తేడాతో విజయం సాధించాయి.



## ఆసీస్ మహిళలదే యాషెస్ ఛాంపియన్‌షిప్!

**నాటింగ్‌హామ్:** ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ బజ్‌బాల్‌ను బ్రేక్‌చేసి ఆస్ట్రేలియా పురుషులజట్టు బోణీచేస్తే మహిళా జట్టుకూడా అసాధారణ ఆటతో ఏకంగా ఛాంపియన్‌గా నిలిచారు. ఇంగ్లండ్ మహిళల జట్టుతో సోమవారం ముగిసిన ఏకైక యాషెస్ టెస్ట్‌మ్యాచ్‌లో 89 పరుగులతో ఆసీస్ మహిళల టీమ్ గెలుపొందింది. 268 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ మహిళల టీమ్ 178 రుగులకే కుప్పకూలింది. ఆసీస్ బౌలర్ ఆష్లే గార్డెనర్ (8/66) ఎనిమిది వికెట్లతో ఇంగ్లండ్ పతనం శాసించింది. కిమ్‌గార్త్, తమిళా మెక్‌గ్రాత్ తలో వికెట్‌తీసారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో డేనియల్ వాట్ 88 బంతుల్లో ఐదుఫోర్లతో 54 అర్ధసెంచరీతో రాణిస్తే మిగిలిన బ్యాటర్లు ఘోరంగా విఫలం అయ్యారు. ముందు బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 124.2 ఓవర్లలో 473 పరుగులు చేసింది. అన్నబెల్ నెదర్లాండ్ 184 బంతుల్లో 16 ఫోర్లుసిక్స్‌తో 137పరుగులుచేసి సెంచరీ బాదేసింది. రెల్లిస్‌పెర్రీ 153 బంతుల్లో 15ఫోర్లతో 99 పరుగులుచేసి శతకం చేజార్చుకుంది. తహిలా మెక్‌గ్రాత్ 83బంతుల్లో 8 ఫోర్లతో 61 పరుగులతో అర్ధసెంచరీతో మెరిపించింది. ఇంగ్లండ్ బైలర్లలో సోఫీ ఎక్లీస్టోన్ ఐదు వికెట్లు తీయగా లారెన్‌బెల్ లారెన్ ఫిలర్‌రెండేసి వికెట్లు తీసారు. తర్వాత ఇంగ్లండ్ మహిళలు తొలి ఇన్నింగ్స్‌లో 121.2 ఓవర్లలో 46.3 పరుగులుచేసింది. టమ్మీ బీమౌంట్ 331 బంతుల్లో 27 ఫోర్లతో 208 డబుల్‌సెంచరీ బాదగా నాట్‌సివర్‌బ్రంట్ 111 బంతుల్లో 12 ఫోర్లతో 78 పరుగులుచేసింది. హీథర్‌నైట్ 91 బంతుల్లో 9 ఫోర్లతో 57 పరుగులు అర్ధసెంచరీలతో రాణించారు.

ఆసీస్ బైలర్లలో ఆస్లీ గార్టనర్ నాలుగు వికెట్లు తీస్తే తహిలా మెక్‌గ్రాత్‌మూడు వికెట్లు తీసింది. రెండో ఇన్నింగ్స్‌లోకి దిగిన ఆసీస్ 257 పరుగులకు కుప్పకూలింది. బెత్‌మూనీ 1689 బంతుల్లో 10 ఫోర్లు 85 పరుగులుచేసింది. ఆలీసా హీలీ 62 బంతుల్లో ఆరుఫోర్లతో 50 పరుగులుచేసి రాణించారు. ఈమ్యాచ్‌లో ఆష్లే గార్టనర్ పదివికెట్ల రికార్డు సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన ఆమె రెండో ఇన్నింగ్స్‌లో 8 వికెట్లుతీసి మొత్తం 12 వికెట్లతో మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ అందుకుంది.

## ముంబయిజట్టులో ఎంట్రీకి రవి బిష్ణోయ్ పైరవీలు!



**ముంబయి:** టీమిండియా లెగ్‌స్పిన్నర్ రవిబిష్ణోయ్ కీలకనిర్ణయం తీసుకున్నాడు. ఐపిఎల్‌లో తానుప్రాతినిధ్యం వహిస్తున్న లక్నోజట్టుకు గుడ్‌బై చెప్పాలనుకుంటున్నాడు. ఎల్‌ఎస్‌జికి ఆడటం వల్ల తనకు గుర్తింపరాలేదని భారత జట్టులోకి వచ్చే ఆస్కారమే లేకపోయిందనే అసంతృప్తితో బిష్ణోయ్ ఉన్నట్లు తెలుస్తోంది. లక్నో జట్టుకు గుడ్‌బై చెప్పి ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీలోకి వెళ్లేందుకు ప్రయత్నాలుచేస్తున్నాడు. ట్రేడింగ్ విండోద్వారా ముంబయి జట్టులోకి పోవాలని లేకుంటే వేలంలోకి రావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయం ముంబయి మేనేజ్‌మెంట్‌కు కూడా చెప్పాడనిసమాచారం. ముంబయి ఇండియన్స్‌కూడా పియూష్ చావ్లా తప్పితే మరోమేటి స్పిన్నర్ లేక ఇబ్బందిపడుతోంది. రవిబిష్ణోయ్‌ను జట్టులోకి తీసుకుంటే టీమ్ బౌలింగ్ బలపడుతుందని, ఆజట్టు భావిస్తోంది. ముంబయి ఇండియన్స్ కాకుంటే ఆర్సీబీ జట్టు లోకి వెళ్లాలనికూడా రవిబిష్ణోయ్ అనుకుంటున్నాడు. దేశవాళీ జట్టులోమారేందుకు రవి నిర్ణయించుకున్నాడు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడిం చారు. గత రంజీవరకూ రాజస్థాన్‌కు ఆడిన రవిబిష్ణోయ్ ఇక గుజరాత్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. రాజస్థాన్ తరపున వీలైనన్ని అవకాశాలు రాకపోవడం బెంచ్‌కే పరిమితం అవుతుండటంతో బిష్ణోయ్ ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.


## ఏ రింకూ బచ్చానహీ బాప్‌హై
## ఫ్యాన్స్‌కు షారూక్ దిమ్మతిరిగే రిప్లై

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 16వ సీజన్‌వరకూ రింకూసింగ్ పేరు అంటే ఎవ్వరికీ తెలియదు. ఈ సారిఐపిఎల్‌లో ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో ఆతడిపేరు ప్రపంచంలో మారుమోగింది. గుజరాత్ టైటాన్స్‌పై మ్యాచ్ చివరి ఓవర్‌లో వరుసగా ఐదు సిక్సర్లు బాది జట్టును గెలిపించడమే కాకుండా కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టులో స్టార్ ఆటగాడిగా మారిపోయాడు. తీవ్రమైన ఒత్తిడిలోనూ రింకూసింగ్ అసాధారణ ఇన్నింగ్స్‌ను చూసి దిగ్గజ క్రికెటర్లుసైతం ఫిదా అయ్యారు. ఇదేజోరు కొనసాగిస్తే ఆతడిని త్వరలో టీమిండియాకు ఎంపికచేయడం ఖాయమని పలువురు మాజీలు విశ్లేషించారు. భాలివుడ్ స్టార్ హీరో కెకెఆర్ సహయజమాని షారూక్‌ఖాన్ కూడా రింకూసింగ్‌నుప్రశంసించాడు.

## ఎస్కేవై, అర్ష్‌దీప్‌లను ఎందుకు ఎంపికచేయరు?

**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్ తర్వాత టీమిండియాకు సుమారు నెలరోజులు విరామం లభించింది. ఇపుడు విండీస్ పర్యటనతో మళ్లీక్రీజులోకి వస్తోంది. వెస్టిండీస్‌తో భారత రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టి20లూడుతున్నది. టెస్టులువన్డేలకు సెలక్షన్‌కమిటీ జట్లను ప్రకటించింది. నిలకడగా రాణించలేకపోతున్న చతేశ్వర్‌పై వేటువేసిన సెలక్టర్లు యువ ఆటగాళ్లు రుతురాజ్ గైక్వాడ్, యశస్విజైస్వాల్‌లకు జట్టులో చోటు కల్పించారు. 30 ఏళ్ల ముకేష్‌కుమార్‌ను వన్డేలు టెస్టులకు ఎంపికచేసారు. అయితే జట్టు ఎంపిక చేసిన తీరుపై సెలక్షన్ కమిటీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో అరంగేట్రం చేసి డబ్ల్యుటిసి ఫైనల్‌కు స్టాండ్‌బైగా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌ను సెలెక్టర్లు ఎంపికచేయలేదు. యువపేసర్ అర్‌దీప్‌సింగ్‌ను కూడా వన్డేజట్టులోకి తీసుకోలేదు. సూర్యకుమార్‌ను టెస్టులకు అడపాదడపా మాత్రమే ఎంపికచేస్తున్నారని, ఇదే విధానం అంటూ ఆకాశ్‌చోప్రా మండిపడ్డాడు. ఒకసారి ఎంపికచేస్తారు. మరోసారి తప్పిస్తారు. ఆతడు టెస్టుజట్టుపరిశీలనలో ఉన్నాడా లేదా అర్ష్‌దీప్‌ను వన్డేలకు ఎందుకు ఎంపికచేయలేదు. ఆతడు ఫిట్‌కాదా అని చోప్రా ప్రశ్నించాడు.

## క్యాండీక్రష్‌తో కెప్టెన్‌కూల్ బిజీ



**చెన్నై:** మిస్టర్‌కూల్ ధోనీకి ఖాళీసమయంలో గేమ్స్ ఆడటం అంటే ఎంతో ఇష్టం. తన ఇష్టాలన్నింటినీ జర్నీల్లోనే తీర్చుకుంటుంటాడు. దోని ఇండిగో విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో ఎయిర్ హోస్టెస్ చాక్లెట్లు, స్వీట్స్ తీసుకుని ఆతడివద్దకు వెళ్లింది. అప్పటివరకూ ధోనీ తన ట్యాబ్‌లో క్యాండీ క్రష్ ఆడుకుంటూ ఉన్నాడు. ఎయిర్‌హోస్టెస్ రాకను గమనించి ట్యాబ్‌ను పక్కనపెట్టాడు. చాక్లెట్లు తీసుకోవాలని ఆమె కోరగా ధోనీ నవ్వి ఒకటి తీసుకు న్నాడు. దోనీ పక్కన ఆయన సతీమణి సాక్షికూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ విడియో నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. అయితే ఈసంఘటన తర్వాత క్యాండీక్రష్ గేమ్స్ డౌన్‌లోడ్స్ ఒక్కసారిగాపెరిగాయని వార్తలొచ్చాయి. విమానంలో ధోనీఎక్కడినుంచి ఎక్కడకు వెళుతున్నాడనే దానిపై స్పష్టతలేదు. ఇటీవల ముగిసిన ఐపిఎల్ 16 సీజన్‌లో మోకాలి గాయంతో బాధపడిన మాజీ సారథి కొన్నివారాలక్రితం ముంబయి కోకిలాబెన్ ఆసుపత్రిలో సర్జరీచేయించుకున్నాడు. 2023లో సిఎస్కే ధోనీ కెప్టెన్సీలోనే ఐపిఎల్ ఛాంపియన్‌షిప్ గెలిచింది.

# వాణిజ్యం

## డెన్మార్క్ బ్యాంకుతో ఇన్ఫోసిస్ డీల్

**ముంబై, జూన్ 26:** ఇండియన్ టాప్ ఐటి కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ గ్లోబల్ పరిస్థితులతో తనకేమీ సంబంధం లేదన్నట్లు కొత్త డీల్స్ కుదుర్చుకుంటూ ముందుకు సాగుతోంది. ఆదాయాల మందగమనం నడుస్తున్న వేళ ఇన్ఫోసిస్ 454 మిలియన్ డాలర్ల విలువైన మెగా డీల్ కుదుర్చుకుంది. డెన్మార్క్ దేశానికి చెందిన



డాన్స్‌కే బ్యాంకు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఈ డీల్ కుదుర్చుకోబడింది. ఇది 5యేళ్ల పాటు కొనసాగుతుందని కంపెనీ వెల్లడించింది. భవిష్యత్తులో ఈ డీల్ 900 మిలియన్ డాలర్లకు పెంచుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అలాగే గడువు ముగిసిన తర్వాత మరో మూడేళ్ల కాలానికి డీల్ పొడిగించుకునే సౌలభ్యం ఉన్నట్లు స్టాక్ ఎక్ఛేంజీ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. గ్రేటర్ డిజిటల్, క్లౌడ్ అండ్ డేటా సామర్థ్యాలతో తమ కోర్ వ్యాపారాన్ని బలోపేతం చేసేందుకు ఇన్ఫోసిస్ డాన్స్‌కే బ్యాంకుతో సహకరిస్తుందని సిఇఒ సలీల్ పరేఖ్ తెలిపారు. యుకే ఎన్ఎస్‌టి నుంచి ఐటి దిగ్గజం టిసిఎస్ 1.1బిలియన్ డాలర్ల ఒప్పందాన్ని సొంతం చేసుకున్న వారం రోజుల తర్వాత ఇన్ఫోసిస్ తాజా డీల్ వివరాలను వెల్లడించింది. పైగా డాన్స్‌కే డీల్‌ను గెలవడానికి ఇన్ఫోసిస్ యాక్సెంచర్‌పై విజయం సాధించింది. ఇందులో భాగంగా బెంగళూరులోని డాన్స్‌కే బ్యాంకు ఐటి కేంద్రాన్ని కూడా కొనుగోలు చేస్తుంది. ఇందులో దాదాపు 1400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇన్ఫోసిస్‌తో సహకారం కస్టమర్ అనుభవం, ఆపరేషనల్ ఎక్సలెన్స్ పెంచుకునేందుకు సహాయపడుతుందని డాన్స్‌కే బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది. సాంకేతిక పరివర్తనకు సహాయం చేయడానికి, సామర్థ్యాలను పెంచేందుకు దోహదపడుతుందని తెలిపింది. ఇన్ఫోసిస్ టోపాజ్ పేరుతో కంపెనీ ఇటీవల ప్రకటించిన ఏఐ ఫస్ట్ ఆఫర్ డాన్స్‌కే బ్యాంకు కార్యకలాపాలను, సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలుస్తోంది.

## మార్కెట్లకు ఒకేసారి ఏడు ఐపిఒలు

**ముంబై, జూన్ 26:** ఈ నెల రెండవ అర్ధ భాగంలో మార్కెట్లోకి ఐపిఒలు వరుసగా క్యూ కట్టాయి. దీంతో ఇన్వెస్టర్లలో కూడా కోలాహలం నెలకొంది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఏడు ఐపిఒలు ఈ వారం మార్కెట్లోకి వస్తున్నాయి. మొత్తం ఏడు ఐపిఒలలో మూడు మెయిన్ బోర్డ్ ఐపిఒలు ఉండగా, మరో నాలుగు ఎస్ఎంఇ కేటగిరీకి చెందిన కంపెనీలున్నాయి. 7 ఐపిఒలు మొత్తంగా మార్కెట్ల నుంచి రూ.1,600 కోట్లను సమీకరిస్తున్నాయి. ఇందులో ముందుగా డ్రోన్ తయారీ కంపెనీ ఐడియా ఫోర్జ్ మార్కెట్ల నుంచి రూ.567 కోట్లను సమీకరిస్తోంది. ఇందు కోసం ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.638-672గా నిర్ణయించింది. ఈ ఐపిఒ సోమవారం నుంచి సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ అయింది. ఇక ఐటి సేవల సంస్థ సైయంట్ డిఎల్ఎం ఐపిఒ నేడు రిటైల్ ఇన్వెస్టర్లకు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులోకి రానుంది. కంపెనీ ఈ ఐపిఒ ద్వారా రూ.592 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం



షేర్ల ఇష్యూ ధరను రూ.250-365గా నిర్ణయించింది. ఇదే క్రమంలో పికెహెచ్ వెంచర్స్ ఐపిఒ జూన్ 30న ప్రారంభం అవుతోంది. కంపెనీ దీని ప్రైస్ బ్యాంక్ ఇంకా ప్రకటించలేదు. అయితే కంపెనీ మాత్రం రూ.380 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. షేర్ల లిస్టింగ్ జులై 12న జరగనుంది. ఇదే క్రమంలో ఎస్ఎంఇ కేటగిరీ నుంచి మార్కెట్లోకి వస్తున్న నాలుగు ఐపిఒల వివరాలను పరిశీలిస్తే, ముందుగా కన్వేయర్ బెల్ట్ తయారీ సంస్థ పెంటగాన్ రబ్బర్ అడుగుపెడుతోంది. ఇది 100శాతం తాజా ఇష్యూ ద్వారా రూ.16.17 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ప్లాస్టిక్ బాటిల్ తయారీ మెషిన్స్ ఉత్పత్తిదారు గ్లోబల్ పెట్ ఇండస్ట్రీస్ కూడా ఎస్ఎంఇ కేటగిరీలో మార్కెట్లోకి వస్తోంది. జూన్ 29న తెరవబడే ఈ ఐపిఒ మార్కెట్ల నుంచి రూ.13.23 కోట్లను సమీకరించాలని లక్ష్యంగాపెట్టుకుంది. దీని కోసం షేర్ ధరను రూ.49గా నిర్ణయించింది.


## మేకిన్ ఇండియాకు బోయింగ్ మద్దతు



**ముంబై, జూన్ 26:** ప్రధానినరేంద్ర మోడీ చేపట్టిన 'మేకిన్ఇండియా' కార్యక్రమానికి తమ కంపెనీ మద్దతు ఇస్తుందని బోయింగ్ సిఇఒ డేవిడ్ ఎల్ కల్హౌన్ పేర్కొన్నారు. భారత్‌లో వాణిజ్య వైమానిక రంగం విస్తరణలో కీలక పాత్ర పోషిస్తామని వెల్లడించారు. 'వేగంగా విస్తరిస్తున్న భారత వైమానిక వాణిజ్య మార్కెట్, వాయుసేన యుద్ధ సన్నద్ధత, ఆధునికీకరణలో కీలక పాత్ర పోషించడాన్ని బోయింగ్ గర్వకారణంగా భావిస్తోంది. భారత్‌లో 5వేల మంది నిపుణులతో బోయింగ్ బృందం సృజనాత్మకంగా పనిచేస్తూ, ప్రధాని మోడీ చేపట్టిన మేకిన్ ఇండియాకు మద్దతు ఇస్తోంది' అని సోమవారం బోయింగ్ వెల్లడించింది. భారత్‌లో బోయింగ్ పెట్టుబడులపై కల్హౌన్ స్పందించారు. అవి తమన కంపెనీకి భారత్‌తో ఉన్న భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు అమెరికా-ఇండియా ద్వైపాక్షిక సంబంధాలను సానుకూల దిశలో తీసుకెళుతున్నాయన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాలో పర్యటించిన సమయంలో బోయింగ్ సిఇఒ కల్హౌన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారత్‌తో 80యేళ్లుగా ఉన్న బంధం ప్రాధాన్యతపై చర్చించారు. గత వారం పారిస్ ఎయిర్ షో సందర్భంగా భారత్‌తో కొత్త సర్వీస్ కాంట్రాక్టులను బోయింగ్ ప్రకటించింది. దీంతోపాటు ఎయిర్‌ఇండియా నుంచి 290విమానాలను ఆర్డర్‌పొందినట్లు తెలిపింది.

## 30% పెరిగిన క్రెడిట్ కార్డు చెల్లింపులు

**న్యూఢిల్లీ, జూన్ 26:** ఒకప్పుడు సంపన్న వర్గాలకే పరిమితమైన క్రెడిట్ కార్డులు, ఇప్పుడు అన్ని ఆదాయ వర్గాల వారికీ చేరాయి. ఒకప్పటితో పోలిస్తే వీటి వినియోగం గణనీయంగా పెరిగింది. దీంతో బకాయిలు కూడా అదేస్థాయిలో పెరుగుతున్నాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో ఈ మొత్తం కొత్త రికార్డును నెలకొల్పింది. బ్యాంకులకు వినియోగదారులు చేయాల్సిన చెల్లింపుల మొత్తం తొలిసారి రూ.2 లక్షల కోట్లు దాటింది. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఏకంగా 30 శాతం మేర వృద్ధి చెందింది. ఓ వైపు అన్ సెక్యూర్డ్ లోన్స్ (ఎలాంటి హామీ లేకుండా ఇచ్చే రుణాలు) పెరుగుతుండడంపై ఆర్‌బిఐ ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డు బకాయిలు ఈ స్థాయిలో పెరగడం విశేషం. అయితే బ్యాంకులు మాత్రం అదేమంత పెద్ద విషయం కాదని చెబుతున్నాయి. క్రెడిట్ కార్డు జారీ చేసేటప్పుడు వినియోగదారుడి క్రెడిట్ హిస్టరీతో పాటు, ఆ వ్యక్తి ఫైనాన్షియల్ హెల్త్‌ను చూసే



కార్డును జారీచేస్తామని బ్యాంకులు చెబుతున్నాయి. దేశంలో క్రెడిట్ కార్డు వినియోగం పెరిగిన మాట వాస్తవమే అయినప్పటికీ, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఈ సంఖ్య తక్కువేనని నిపుణులు చెబుతున్నారు. దేశంలో కేవలం 5శాతం మంది దగ్గరే క్రెడిట్ కార్డులు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇక బ్యాంకులు ఇచ్చిన మొత్తం రుణాల్లో క్రెడిట్‌కార్డు రుణాల వాటా కేవలం 1.4శాతం మాత్రమేనని ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి. సింహభాగం హౌసింగ్ రుణాలు 14.1శాతం ఆక్రమించగా, 3.7 శాతం వాటాతో తర్వాతి స్థానంలో వాహన రుణాలు ఉన్నాయి. ఇక ఈ యేడాది ఏప్రిల్‌లో క్రెడిట్ కార్డులను ఉపయోగించి 1.3 లక్షల కోట్ల రూపాయల విలువైన చెల్లింపులు జరిగినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది.

## రూ.10వేల కోట్లతో లులు గ్రూప్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 26:** యుఎఇకి చెందిన రిటైల్ సంస్థ లులు గ్రూప్ భారత్‌లో భారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఇటీవలే తమిళనాడులో తన షాపింగ్ మాల్ ప్రారంభించిన సంస్థ వచ్చే మూడేళ్లలో దేశంలో వివిధ ప్రాజెక్టుల నిమిత్తం రూ.10వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే లులు గ్రూప్ భారత్‌లో షాపింగ్ మాల్స్, హోటళ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు సహా వివిధ విభాగాల్లో రూ.20వేల కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టింది. అదనంగా మరిన్ని పెట్టుబడులుపెట్టి దేశంలో 5వేల మందికి ఉపాధి కల్పించడం తమ లక్ష్యమని, ఇప్పటి వరకు వివిధ విభాగాల్లో 22 వేల ఉద్యోగాలు కల్పించినట్లు లులుగ్రూప్ చైర్మన్ ఎంఎయూసఫ్ అలీ సోమవారం ప్రకటనలో తెలిపారు. రాబోయే ఐదేళ్లకు తెలంగాణలో రూ.3,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు కట్టుబడి ఉంది. రానున్న రోజుల్లో నోయిడాలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్, తెలంగాణలో మరొకటి ఏర్పాటు చేసేందుకు మూడేళ్లలో రూ.10వేల కోట్లు పెట్టనున్నామని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా హైదరాబాద్‌లో ఐదు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన కొత్త లులు మాల్‌ను ఈ ఆగస్టులో ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.

## సెన్సెక్స్ నష్టాలు, నిఫ్టీ లాభాలు

**ముంబై, జూన్ 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిసాయి. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో వరుస నష్టాలను చవిచూసిన సూచీలు సోమవారం ట్రేడింగ్‌లో ఒడుదుడుకులకు లోనై ఫ్లాట్‌గా ముగిసాయి. బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ వడ్డీరేట్లు పెంచడం, మున్ముందు వడ్డీ రేట్లు పెంచుతామంటూ అమెరికా ఫెడరల్ రిజర్వ్ సంకేతాలు ఇవ్వడానికి తోడు రష్యాలో చోటు చేసుకుంటున్న పరిణామాలపట్ల ఇన్వెస్టర్లు ఒకింత ఆచితూచి వ్యవహరిస్తున్నారు. దీంతో సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 9.37 పాయింట్ల నష్టంతో 62,970 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 25.70 పాయింట్లు లాభపడి 18,691.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం రూపాయి విలువ రూ.82.04గా ఉంది. మారుతి సుజుకి, టాటా మోటార్స్, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## వొడాఫోన్ ఐడియా 5జి సేవలు!

**న్యూఢిల్లీ, జూన్ 26:** ఆర్థిక కష్టాల్లో ఉన్న టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా త్వరలో తన 5జి నెట్‌వర్క్ సేవలను ప్రారంభించేందుకు సన్నద్ధం అవుతోంది. ఇప్పటికే ప్రత్యర్థి కంపెనీలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ దేశవ్యాప్తంగా 5జి సేవలను వేగంగా విస్తరించే పనిలో ఉన్నాయి. ఈ క్రమంలో వొడాఫోన్ ఐడియా 5జి సేవలు ప్రారంభించేందుకు ఒఇఎంతో కలిసి కొన్ని డివైజ్‌లలో పరీక్షలు పూర్తి చేసినట్లు తన వార్షిక నివేదికలో పేర్కొంది. ఈ సందర్భంగా మాట్లాడిన వొడాఫోన్ ఐడియా చైర్మన్ రవీందర్ టక్కర్, 4జి కవరేజీ పెరగడంతో పాటు 5జి సేవలను తీసుకొస్తామన్నారు. అందుకు అవసరమైన పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నామని, ముఖ్యంగా కంపెనీకి చెందిన 17 ప్రధాన సర్కిళ్లలో నిధులు అందుబాటులోకి వచ్చిన వెంటనే 5జి సేవలు అందించనున్నట్లు వెల్లడించారు.




యుకే ఆధారిత వొడాఫోన్, భారత్‌కు చెందిన ఆదిత్య బిర్లా గ్రూప్ జాయింట్ వెంచర్ అయిన వొడాఫోన్ ఐడియా నిధులు సేకరించేందుకు పెట్టుబడిదారులతో చర్చిస్తోంది. కాగా జియో, ఎయిర్‌టెల్ ఇప్పటికే 5జి సేవలను అందిస్తున్నాయి. డిసెంబర్ నాటికి దేశవ్యాప్తంగా అందుబాటులో ఉండేలా కంపెనీలు లక్ష్యాన్ని నిర్దేశించాయి. వొడాఫోన్ మాత్రం నిధుల సేకరణ ఆలస్యం కారణంగా 5జిని లాంచ్‌చేయలేదు. ప్రస్తుతం కంపెనీ రూ.20వేల కోట్ల వరకు సమీకరించాలని భావిస్తోంది. ఈ యేడాది మార్చి నాటికి కంపెనీ మొత్తం అప్పులు రూ.2.09లక్షలు ఉండగా, కంపెనీ వద్ద నగదు నిల్వలు రూ.230కోట్లున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.